RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

LGTV

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,256 | పేజీలు -12 | శనివారం -18 - జూలై - 2026 | వెల రూ.2/-

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

## అమెరికా ఓటర్ల డేటాను చైనా దొంగిలించింది.. ఆ కుట్రను బయటపెడతా

- చైనాకు 22 కోట్ల అమెరికన్ ఓటర్ల డేటా
- కీలక ఇంటెలిజెన్స్ సమాచారాన్ని బయటపెడతానన్న ట్రంప్
- ఓటుకు పౌరసత్వ రుజువు తప్పనిసరి చేసే చట్టం కోసం డిమాండ్
- ఆరోపణలను ఖండించిన చైనా



అమెరికా ఎన్నికల వ్యవస్థలో చైనా భారీగా జోక్యం చేసుకుందని, ఏకంగా 22 కోట్ల మంది ఓటర్ల డేటాను తస్కరించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా చరిత్రలోనే ఇది అతిపెద్ద ఎన్నికల డేటా చౌర్యం అని ఆయన అభివర్ణించారు. మిగతా 2లో

## అమెరికా యుద్ధ విమానాల్ని కూల్చేశాం, భారీ నష్టం

- మధ్యప్రాచ్యంలో యుద్ధం మళ్లీ ఉద్రిక్త స్థాయికి చేరింది.
- ఇరాన్‌పై అమెరికా రాత్రికి రాత్రే జరిపిన వైమానిక దాడులతో ఇరాన్ వార్ మరింత ముదిరింది. ఎనిమిది మంది ప్రాణాలు తీసిన అమెరికా దాడులకు ప్రతీకారంగా జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక విమానాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది.



మధ్యప్రాచ్యంలో యుద్ధం మళ్లీ ఉద్రిక్త స్థాయికి చేరింది. ఇరాన్‌పై అమెరికా రాత్రికి రాత్రే జరిపిన వైమానిక దాడులతో ఇరాన్ వార్ మరింత ముదిరింది. మిగతా 2లో

## 15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లిస్తే ఊరుకునేది లేదు

**హిందూ విద్యార్థులకు తిలక ధారణ తప్పనిసరి చేస్తాం!**
**'కుట్ర'గా అభివర్ణించిన వీహెచ్‌పీ**
**ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాలవల్లే..**
**కల్మా చదవాలని ఆదేశించిన సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి: బండి సంజయ్**
**కాంగ్రెస్ మార్క్ 'ఎడ్యుకేషన్ జిహాద్'పై సీఎం సమాధానం చెప్పాలి: రాంచందర్‌రావు**
**15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లిస్తే ఊరుకునేది లేదు:బండి సంజయ్**





కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, గ్రామాల అభివృద్ధి పనుల కోసం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలకు మళ్లించడం దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని, గ్రామాల అభివృద్ధి పనుల కోసం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ బిల్లులు, సిబ్బంది మిగతా 2లో

## క్యాష్ లెస్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి


- ★ ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్.. నగదు రహిత వైద్య సేవల ప్రారంభం
- ★ కొత్త హెల్త్ కార్డులతో వైద్య సేవలు
- ★ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది.
- ★ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది.
- ★ దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు.
- ★ NEHS పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, జునజు ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు.





తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నగదు రహిత వైద్య సేవల పథకాన్ని ప్రారంభించింది. దీనిని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా NEHS పోర్టల్, డిజిటల్ హెల్త్ కార్డులు, జునజు ట్రస్ట్ డీడ్‌ను మంత్రులు ఆవిష్కరించారు. ఈ పథకం ద్వారా మొత్తం 17.88 లక్షల మందికి ఆరోగ్య భద్రత లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా 886 ప్రైవేట్, 114 ప్రభుత్వ ఆస్పత్రుల్లో లబ్ధిదారులకి నగదు రహిత చికిత్స పొందే అవకాశం కల్పించారు. అపోలో, యశోద, కిమ్స్, మెడికవర్, కేర్, కామినేని, కాంటినెంటల్, స్టార్, బసవతారకం వంటి కార్పొరేట్ ఆస్పత్రుల్లోనూ సేవలు పొందొచ్చు. మొత్తం 1,816 వైద్య, శస్త్రచికిత్స ప్యాకేజీలను ఈ పథకం ద్వారా అమలు చేయనున్నారు. ప్రీ-ఆథరైజేషన్ నుంచి క్లెయిమ్ సెటిల్‌మెంట్ వరకు ప్రక్రియ మొత్తం పూర్తిగా డిజిటల్ విధానంలో కొనసాగనుంది. ఉద్యోగులు, పెన్షనర్ల భాగస్వామ్యంతో జునజు ట్రస్ట్ ద్వారా దీన్ని అమలు చేయనున్నారు. ఉద్యోగుల కంట్రిబ్యూషన్‌కు సమానంగా ప్రభుత్వం కూడా వాటా ఇవ్వనుంది.దీని అమలు కోసం రాష్ట్రంలో ప్రస్తుతం 12 వెల్‌నెస్ సెంటర్లు ఉండగా.. త్వరలో మరో 24 వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఇకపై ప్రతి వెల్‌నెస్ సెంటర్‌ను ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో అనుసంధానం చేయనున్నారు. దీని ద్వారా నాణ్యమైన, పారదర్శక, సుస్థిర వైద్య సేవలను ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు అందించే దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసినట్లైంది. మిగతా 2లో

## భట్టి సమైక్య వాది.. ఎప్పుడూ తెలంగాణపై మాట్లాడలేదు





- రేవంత్‌రెడ్డి పాలమూరుకు చేసింది శూన్యమని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు.
- ఈ సీఎం తెలంగాణ తడి లేని పొడి మనిషి అని విమర్శించారు.
- భట్టి సమైక్య వాది అని.. ఎప్పుడూ తెలంగాణ గురించి మాట్లాడలేదని అన్నారు. ఇంకా సిగ్గు, ఎగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.

రేవంత్‌రెడ్డి పాలమూరుకు చేసింది శూన్యమని మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్‌లో మిగతా 2లో

## 2014కు ముందు ఈ పరిస్థితి వస్తే రైల్వే కుప్పకూలేది..

**పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!**

- భారత్‌లో సరికొత్త శకం.. తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ
- హర్యానాలో తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలుకు పచ్చజెండా ఊపిన ప్రధాని
- జింద్-సోనిపట్ మధ్య పరుగులు పెట్టనున్న హైడ్రోజన్ రైలు
- హర్యానాలో రూ.12,470 కోట్లకు పైగా విలువైన జాతీయ రహదారుల ప్రాజెక్టులకు శ్రీకారం



పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య భీకర యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భగ్గుమంటున్న తరుణంలో భారత్ ఇంధన స్వాలంబన దిశగా ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. మిగతా 2లో

## ధరణి లావాదేవీలపై విచారణకు 'సిట్'.. తెలంగాణ క్యాబినెట్ నిర్ణయం



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశం ముగిసింది. క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన ధరణి లావాదేవీలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వివిధ శాఖల అధికారులు, నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీల సొంత ఆదాయం పంచాయతీ ఖాతాలోనే జమ చేయాలనే నిర్ణయానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

## చీకట్లలో తెలంగాణ.. కమీషన్లలో కాంగ్రెస్

**రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ వైఫల్యమే కారణం**

**బొగ్గు, నీటి నిర్వహణలో నిర్లక్ష్యంతో అప్రకటిత కరెంట్ కోతలు**

- రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోతే బీఆర్ఎస్ ఉద్యమం
- ముందుచూపు లేకే విద్యుత్తు కోతలు
- అన్ని రంగాల్లో కాంగ్రెస్ సర్కార్ విఫలం: హరీశ్
- బొగ్గు, నీటి నిర్వహణలో దూరదృష్టి లేని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు పెరిగాయని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు.
- రాష్ట్రంలోని 11 జిల్లాల్లో రైతులు సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నాలు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.
- రాష్ట్రంలో మొత్తం 23 వేల మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యం, థర్మల్ సామర్థ్యం 7,180 మెగావాట్లు ఉన్నప్పటికీ కేవలం 3,190 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే జరిగిందన్నారు.



బొగ్గు, నీటి నిర్వహణలో దూరదృష్టి లేని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతో రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు పెరిగాయని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపి ంచారు. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో రైతులు సబ్‌స్టేషన్ల ఎదుట ధర్నాలు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రైతులు, విద్యా ర్థులు, చిన్న వ్యాపారులు విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు మిగతా 2లో



## అమెరికా ఓటర్ల డేటాను చైనా దొంగిలించింది.. ఆ కుట్రను బయటపెడతా

ఈ కుట్రకు సంబంధించిన కీలకమైన ఇంటెలిజెన్స్ నివేదికను దీక్షాసిస్తా (వర్గీకరణ నుంచి తొలగించి) చేసి ప్రజల ముందు ఉంచుతానని వైట్‌హౌస్ నుంచి ప్రైమ్-టైమ్‌లో చేసిన ప్రసంగంలో ప్రకటించారు. 2020 ఎన్నికల సమయంలో మొదలైన ఈ ప్రక్రియ ద్వారా చైనా అక్రమంగా అమెరికన్ ఓటర్ల ప్రైవసు సంపాదించిందని ట్రంప్ ఆరోపించారు. "ఈ డేటా నష్టం మన ఎన్నికల భద్రతకు ఒక పీడకల లాంటిది. కొందరు డీప్ స్టేట్ సభ్యులు చైనా చేసిన ఈ డేటా మోసాన్ని కప్పిపుచ్చడానికి ప్రయత్నించారు" అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న అమెరికా ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా, కచ్చితంగా లేదని, అది దారుణంగా విఫలమైందని విమర్శించారు. మోసం, జోక్యానికి ఆస్కారం లేని పటిష్టమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. 2020 అధ్యక్ష ఎన్నికల్లో జో బైడెన్ చేతిలో ఓటమి పాలైన నాటి నుంచి ట్రంప్ ఎన్నికల్లో మోసం జరిగిందని ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. అయితే, 2020 ఎన్నికల ఫలితాలను మార్చగల స్థాయిలో మోసం జరిగిందని నిరూపించడంలో ట్రంప్, ఆయన మిత్రపక్షాలు వేసిన 60కి పైగా వ్యాజ్యాలు విఫలమయ్యాయి. ఆయన సొంత న్యాయ విభాగం కూడా అటువంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. కాగా, బీజింగ్ అమెరికా ఓటర్ల డేటాను చేజిక్కించుకున్న ఆరోపణలు గతంలోనూ వచ్చాయి. ఈ నేపథ్యంలో తన 24 నిమిషాల ప్రసంగంలో ట్రంప్ 'సేఫ్గార్డ్ అమెరికన్ ఓటర్ ఎలిజిబిలిటీ యాక్ట్ (సేవ్ ఆమెరికా చట్టం)'ను ఆమోదించాలని కాంగ్రెస్‌ను కోరారు. ఈ చట్టం ప్రకారం ఓటు వేయడానికి నమోదు చేసుకునే ప్రతి ఒక్కరూ తమ అమెరికా పౌరసత్వాన్ని ధ్రువీకరించే పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధన వల్ల లక్షలాది మంది అమెరికన్లు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అమెరికాలో పౌరులు కానివారు ఓటు వేయడం ఇప్పటికే చట్టవిరుద్ధం. తన ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడానికి నిరాకరించిన ఏబీసీ, ఎన్బీసీ వంటి మీడియా సంస్థల లైసెన్సులను రద్దు చేయాలని ట్రంప్ పిలుపునిచ్చారు. ఎన్నికలను రిగ్గింగ్ చేసే కుట్రలో ఆ మీడియా సంస్థలకు కూడా భాగం ఉందని ఆయన ఆరోపించారు. మరోవైపు ట్రంప్ ఆరోపణలను అమెరికాలోని చైనా రాయబార కార్యాలయం ఖండించింది. ఇతరుల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం తమ విధానమని చైనా ఎంబసీ ప్రతినిధి లియు పెంగ్యు స్పష్టం చేశారు. "అమెరికా ఎన్నికలు వారి అంతర్గత విషయం. ఆ ఫలితాన్ని అమెరికా ప్రజలే తమ ఓట్ల ద్వారా నిర్ణయిస్తారు. చైనా ఎప్పుడూ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకోలేదు, చేసుకోబోదు" అని ఆయన తెలిపారు.

## అమెరికా యుద్ధ విమానాల్ని కూల్చేశాం, భారీ నష్టం

ఎనిమిది మంది ప్రాణాలు తీసిన అమెరికా దాడులకు ప్రతీకారంగా జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక విమానాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. దీంతో ఇరుపక్షాల మధ్య ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. జోర్డాన్‌లో మోహరించిన అమెరికాకు చెందిన పలు యుద్ధ విమానాలు, ఇంధనం నింపే విమానాలను పూర్తిగా ధ్వంసం చేశామని ఇరాన్ ప్రకటించడం కలకలం రేపింది. మధ్యప్రాచ్య ప్రాంతీయ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ మొదటిసారిగా తూర్పు సిరియాపై క్షిపణి దాడులు చేసింది. ఇరాన్‌కు చెందిన ఇరాన్‌షహర్‌లో తన సైనికుల మరణానికి ప్రతీకారంగానే ఈ దాడులు చేసినట్లు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. తాము అనేక అమెరికా ఇంధన సరఫరా విమానాలు, యుద్ధ విమానాలను ధ్వంసం చేశామని, మరికొన్నింటికి తీవ్ర నష్టం కలిగించినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. అంతేకాదు అమెరికా ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకోవాలని జోర్డాన్ ప్రజలకు పిలుపునిచ్చింది. అయితే, ఇరాన్‌కు చెందిన 3 క్షిపణులను తాము కూల్చివేసామని, తమకు ఎలాంటి నష్టం జరగలేదని జోర్డాన్ సైన్యం పేర్కొన్న తరువాత ఈ ప్రకటన రావడం గమనార్హం. ఇరానియాలోని ఇరాన్ సైనికుల హత్యకు ప్రతీకారంగా, సిరియా, జోర్డాన్, ఇరాక్ సరిహద్దుల్లోని 'అల్-తాన్ఫ్' లో ఉన్న అమెరికా స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ సెంటర్‌పై కూడా దాడి చేసినట్లు ఐఆర్‌జీసీ తెలిపింది. అయితే, తాము ఫిబ్రవరిలోనే ఆ బేస్ నుండి వైదొలిగామని అమెరికా గతంలో ప్రకటించిందిఅమెరికాకు మిత్రదేశాలుగా ఉన్న ఇతర గల్ఫ్ దేశాలపై కూడా ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. ఖతార్‌పై క్షిపణి దాడులు చేయడంతో పాటు, కువైట్‌లోని అత్యంత కీలకమైన విద్యుత్, నీటి శుద్ధి కర్మాగారాన్ని ఇరాన్ దెబ్బతీసింది. ఉత్తర ఇరాక్‌లోని ఇర్బిల్, సులేమానియా ప్రాంతాలపై కూడా దాడులు జరిగాయి. ఇరాన్ అనుకూల గ్రూప్ 'కోమలా'ను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ దాడుల్లో కనీసం 9 మంది మరణించారు.

## భట్టి సమైక్య వాది.. ఎప్పుడూ తెలంగాణపై మాట్లాడలేదు

ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సీఎం తెలంగాణ తడి లేని పాడి మనిషి అని విమర్శించారు. భట్టి సమైక్య వాది అని.. ఎప్పుడూ తెలంగాణ గురించి మాట్లాడలేదని అన్నారు. ఇంకా సిగ్గు, ఎగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. జలయజ్ఞంలో సైతం పాలమూరు ప్రాజెక్టుల పెండింగ్‌లోనే ఉన్నాయని.. భీమా, కోయిల్‌సాగర్ బీఆర్ఎస్ హయాంలోనే పూర్తయ్యాయని చెప్పారు. సమైక్య రాష్ట్రంలో పాలమూరు రెండు తరాల జీవితాలను కోల్పోయిందని.. మళ్లీ వలసలు పోవడమే రేవంత్‌రెడ్డి పాలమూరుకు ఇచ్చే బహుమానం అని ఎద్దేవా చేశారు. బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం రావాల్సిన నీళ్లు పాలమూరుకు రాలేదని.. 10 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు ఇవ్వాలని నిర్ణయించారని తెలిపారు. శ్రీశైలం దగ్గర సోర్స్ పెట్టి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ శ్రీకారం చుట్టారని.. 27 వేల ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని తెలిపారు. రెండున్నరేళ్ల పాలమూరు-రంగారెడ్డిపై సీఎం సమీక్ష చేయలేదని ఆరోపించారు. కన్నెపల్లి పంప్ హౌస్ ద్వారా నీళ్లను లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నదని.. అయినా చేయడం లేదని అన్నారు. రేపటి తరాన్ని దృష్టిలో పెట్టుకుని రేవంత్ ప్రసంగాలు ఉండాలని.. ఇకనైనా తన భాష మార్చుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు కె.కిషోర్‌గౌడ్, ఆల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి, గౌతమ్ ప్రసాద్ పాల్గొన్నారు.

## పూరీ రథయాత్రలో తొక్కిసలాట జరగలేదు

ఒడిశా ముఖ్యమంత్రి కార్యాలయం కీలక స్పష్టతనిచ్చింది. రథయాత్ర సందర్భంగా పూరీలో ఎలాంటి తొక్కిసలాట జరగలేదని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. రథయాత్రలో క్రౌడ్ మేనేజ్‌మెంట్ వైఫల్యాలు లేవని పేర్కొంది. పండుగ సందర్భంగా మరణించిన ఇద్దరు భక్తులు పూర్తిగా అనారోగ్య కారణాల వల్లే ప్రాణాలు కోల్పోయారని సీఎంఓ విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేసింది. రథయాత్రలో భారీ జనసమూహం, ఉక్కపోత మధ్య 60 ఏళ్ల పైబడిన ఓ వృద్ధ భక్తుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో తీవ్రమైన అస్వస్థతకు గురయ్యారు. ఆయన్ను వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ మరణించారు. ఇక 35 ఏళ్ల అనిల్ అనే మరో భక్తుడు గుండెపోటు కారణంగా మరణించాడని తెలిపింది. వైద్యులు తక్షణమే స్పందించి అత్యవసర చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ రెండు మరణాలు వేర్వేరు సందర్భాల్లో జరిగాయని, వీటికి తొక్కిసలాటతో ఎలాంటి సంబంధం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. జూలై 16న పూరీలో భారీ వర్షం కురవడం, సుమారు 8 నుండి 9 లక్షల మంది భక్తులు ఒకేసారి తరలిరావడంతో వాతావరణం తేమగా మారింది. ఈ ప్రతికూల పరిస్థితుల వల్ల కొందరు భక్తులు డీహైడ్రేషన్, ఉక్కపోతకు గురి స్పృహతప్పారు. వెంటనే రంగంలోకి దిగిన ప్రత్యేక రెస్క్యూ టీమ్‌లు, ఫైర్ సర్వీసెస్ సిబ్బంది వారికి ప్రథమ చికిత్స అందించి, పూరీ జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చాలా మంది భక్తులు కోలుకుని ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ అయ్యారని అధికారులు తెలిపారు. గత ఏడాది (2025) గుండిచా ఆలయం వద్ద జరిగిన అవాంఛనీయ సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఏడాది ఒడిశా ప్రభుత్వం ముందస్తుగానే భారీ రక్షణ చర్యలు చేపట్టింది. ఒడిశా డిజాస్టర్ రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఒడ్రాఫ్), ఎన్డీఆర్ఎఫ్ (బీఎఆర్‌ఫ్), పోలీసులు, ఆరోగ్య శాఖల సమన్వయంతో నిరంతర నిఘా ఉంచారు. రథాలు లాగడం, అనుబంధ పూజా కార్యక్రమాలతో కూడిన గుండిచా యాత్ర మొత్తం ప్రశాంతంగా ముగిసిందని ప్రభుత్వం తెలిపింది. రథయాత్రను విజయవంతం కావడానికి సహకరించిన సేవాయత్తు, భక్తులకు ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీఆర్ఎస్‌కు షాక్.. సర్కార్‌పై గులాబీ నేతలు ఫైర్

బీఆర్ఎస్ సభకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని బీఆర్ఎస్ నేతలు సుధీర్ రెడ్డి, శంభీపూర్ రాజు చెప్పుకొచ్చారు. దీంతో, సభ అనుమతి కోసం హైకోర్టును ఆశ్రయిస్తామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. కావాలనే అనుమతి ఇవ్వలేదని కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ..'యువ సంగ్రామ సదస్సు'పై కాంగ్రెస్ కుట్ర చేస్తోంది. రేపటి సరూర్ నగర్ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాక అనుమతులు నిరాకరించారు. సీపీఎస్ మేరకే పోలీసులు ఇలా వ్యవహరిస్తున్నారు. సభను అడ్డుకోవాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వెనుక సీఎంవో కార్యాలయం ప్రత్యక్ష ప్రమేయం ఉంది. యువ గొంతుకు అణిచివేసేందుకు పోలీస్ యంత్రాంగాన్ని వాడుకోవడం దుర్మార్గకరం. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని కుట్రలు చేసినా యువత కోసం వెనకడుగు వేసేది లేదు. భారీగా తరలివచ్చే యువతను అడ్డుకునేందుకే ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. తెలంగాణ సభకే అనుమతి నిరాకరించడం ఎందుకు?. యువత సమస్యలపై చర్చకు ప్రభుత్వం భయపడుతోందా?. అనుమతుల నిరాకరణపై కోర్టును ఆశ్రయిస్తాం. పోలీసుల తీరుపై న్యాయపోరాటానికి సిద్ధం' అని చెప్పుకొచ్చారు.

## డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదు

దేశంలో అభివృద్ధి, సంస్కరణల ఎజెండాపై సభలో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా ప్రతినిధిగా 25 ఏళ్ళ పూర్తయ్యాయని గుర్తు చేశారు. ఇది అభివృద్ధి పాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా నుండి ఆత్మనిర్భర్ భారత్ వరకు దార్శనిక నిర్ణయాలు తీసుకున్నారని వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో వారి సాధికారతకు ఊతం అవుతుందని బీజేపీ ఎంపీ చెప్పారు. మహిళా బిల్లుతోపాటు డీలిమిటేషన్‌ను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని విమర్శించారు. డీలిమిటేషన్‌తో ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని స్పష్టం చేశారు. ప్రతి రాష్ట్రానికి తగ్గకుండా 50 శాతం వరకు పెంపునకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. ఒకే దేశం – ఒకే ఎన్నిక దేశ ప్రయోజనాల కోసమేనని తెలిపారు. అవినీతి నిరోధక చట్టాలకు మద్దతు ఇవ్వాలని ప్రతిపక్షాలకు ఆయన సూచించారు. జేపీసీ నివేదిక తర్వాత కీలక బిల్లులపై ముందడుగు పడుతుందని ఎంపీ లక్ష్మణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు, మహిళలు, యువత అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణలోని పెండింగ్ ప్రాజెక్టులపై పార్లమెంట్‌లో స్వరం వినిపిస్తామని అన్నారు.

# క్యాష్ లెస్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి

ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు నగదు రహిత ఆరోగ్య సేవలు అందుబాటులోకి వచ్చాయని శ్రీకారం చుట్టిందని రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు వంగ రవీందర్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా హెల్త్ కార్డుల ఆయన హెల్త్ పోర్టల్ ని ప్రారంభించిన సందర్భంగా కార్డులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వంగ మాట్లాడుతూ.. ఈ నెల 15వ తేదీ నుంచే కొత్త హెల్త్ కార్డులతో క్యాష్ లెస్ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. హెల్త్ పోర్టల్ ద్వారా కొత్త కార్డులను వినియోగించుకోవచ్చునన్నారు. దశల వారీగా మొత్తం 886 అనుబంధ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందొచ్చునన్నారు. అలాగే అదనంగా 24 వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేస్తారన్నారు. కార్యక్రమంలో ట్రెసా తరఫున రాష్ట్ర అధ్యక్షులు, ఈహెచ్ఎస్ బోర్డు సభ్యులు వంగ రవీందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.రాజ్ కుమార్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు రమణ్ రెడ్డి, కో-ఆర్డినేటర్ ఎం. నారాయణ రెడ్డి, జాయింట్ సెక్రటరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ హయాంలో నీటిపారుదల రంగంపై చేసిన ఆత్మహానితో లక్షలాది ఎకరాలకు నీళ్లు తెచ్చామనుకుంటే... ఆ రంగాన్ని సర్వనాశనం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు పెట్టినా సీతారామ, సీతమ్మ సాగర్, దేవాదుల వంటి ఏ ప్రాజెక్టును పూర్తి చేయలేదని ధ్వజమెత్తారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిని వారు పరిశీలించారు. అశ్వాపురం మండలం సీతమ్మసాగర్ బరాజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులతోపాటు సత్తుపల్లి మండలం యాతాలకుంట టన్నెల్ పనులను పరిశీలించి సమీక్షించారు. అనంతరం భట్టి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టుల అంచనాలను రీడిజైన్ పేరుతో భారీగా పెంచడమే కాక ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ దోపిడీకి పాల్పడిందని మంత్రి ఉత్తమ్ చెప్పారన్నారు. దివంగత వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఖమ్మం జిల్లాలో ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ దుమ్ముగూడెం ప్రాజెక్టులను కేవలం రూ.3,505 కోట్లతో నిర్మించి 4 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందించేందుకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు చేపట్టారన్నారు. మరో రూ.1,505 కోట్లతో మిగిలిన పనులు చేపట్టాల్సి ఉండగా.. బీఆర్ఎస్ ప్రభుత్వం పక్కన పెట్టి, సీతారామ ప్రాజెక్టుగా మార్చి రూ. 24వేల కోట్లకుపైగా వ్యయాన్ని పెంచిందని దుయ్యబట్టారు. ఆ పార్టీ గద్దె దిగే నాటికి రూ.8 వేల కోట్లు ఖర్చు చేసినా జిల్లాలో కొత్తగా ఎకరం కూడా ఆయకట్టు తేలేకపోయారని విమర్శించారు. 2004లో మొదలైన దేవాదుల ప్రాజెక్టును కూడా తమ హయాంలోనే పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం వారం రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మహారాష్ట్ర వెళ్లి అక్కడి సీఎంతో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై చర్చలు జరుపుతామన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ ప్రారంభించిన ప్రాణహిత--చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కాళేశ్వరం మరమ్మతులపై టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీని జూన్ 30న కేంద్రం ఏర్పాటు చేయగా.. ఇందులో సభ్యులైన ఐఐటీ ముంబై, ఆర్వో ఇండియా నిపుణులతో పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నెలాఖరుకల్లా నివేదిక వచ్చాక తదుపరి చర్యలు పక్కా ప్రణాళికతో ఉంటాయని చెప్పారు. బీఆర్ఎస్ దెబ్బ రూపంలో కాళేశ్వరం కాంట్రాక్టర్ నుంచి రూ.1,400 కోట్లు తీసుకుందని వారి కుటుంబ సభ్యులే అంటున్నారని కల్వకుంట్ల కవితను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష పాత్ర పోషించకుండా ఒంట్లో ఉన్న విషం చిమ్ముతుందే బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని మంత్రి పొంగులేటి అన్నారు. కాంగ్రెస్ హయాంలో మొదలైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తయితే తమకు పేరు రాదని, బేషజాలకు పోయి రీడిజైనింగులు చేశారని విమర్శించారు. ఫామ్‌హౌజ్‌కు గోదావరి జలాలను తరలించుకుపోవడం మీదున్న శ్రద్ధ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన రైతాంగానికి నీరు అందించే విషయంలో బీఆర్ఎస్ నేతలు చూపలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, మట్టా రాగమయి, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, ఎన్ఎస్ఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గవర్నర్ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ పర్యటనలో భాగంగా గవర్నర్ జస్టిస్ నజీర్, పవన్ కళ్యాణ్ నివాసంలో ఉన్న గ్రంథాలయాన్ని ప్రత్యేకంగా సందర్శించడం విశేషం. ఆ లైబ్రరీలో ఉన్న పలు పుస్తకాలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. ప్రపంచ ప్రఖ్యాత రచయితలు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు, ప్రజా విధాన రూపకర్తలు రాసిన అనేక గ్రంథాలను చూసి, వాటిపై పవన్ కళ్యాణ్‌తో ఉత్సాహంగా చర్చించారు. ఇద్దరి మధ్య పుస్తకాలపై ఆసక్తికరమైన సంభాషణ జరిగింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చేసిన ఆధ్యాత్మ మేరకు, జస్టిస్ అబ్దుల్ నజీర్ ఓ పుస్తకంపై తన సంతకం చేశారు. తన ఆరోగ్యం గురించి వాకబు చేసేందుకు స్వయంగా సమయం తీసుకుని ఇంటికి వచ్చిన గవర్నర్‌కు పవన్ కళ్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటన పూర్తిగా మర్యాదపూర్వకంగా, ఆత్మీయ వాతావరణంలో సాగింది. పవిత్రమైన పూరీ జగన్నాథుని రథయాత్రను పురస్కరించు కుని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ భక్తులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జగన్నాథుని ఆశీస్సులతో దేశమంతా సుభిక్షంగా, శాంతిసంతోషాల తో విలసిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ ఒక భక్తిపూర్వక సందేశాన్ని పంచుకున్నారు. పవిత్రమైన ఈ రథయాత్ర అనేది కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాదని.. అది అచంచలమైన విశ్వాసానికి, భక్తికి, అలాగే భగవంతునికి, భక్తునికి మధ్య ఉండే శాశ్వతమైన ఆధ్యాత్మిక అనుబంధానికి ప్రతీక అని పవన్ కళ్యాణ్ అభివర్ణించారు. పవిత్ర రథాలపై స్వామివారు, అమ్మవారు ముందుకు సాగుతుండగా... ఆ జగన్నాథస్వామి, బలభద్రస్వామి, సుభద్రాదేవిల దివ్య ఆశీస్సులు ప్రతి ఒక్కరి హృదయానికి శాంతిని, ప్రతి కుటుంబానికి మానసిక బలాన్ని, ప్రతి జీవితానికి సరికొత్త ఆశను ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆ కలియుగ దైవం మనందరినీ ఎల్లప్పుడూ ధర్మమార్గంలో నడిపించి, మన ఇళ్లను సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో నింపాలని పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. దీనితో పాటు, సమాజానికి వినమ్రతతో, నిష్కల్మషమైన భక్తితో సేవ చేసేలా.. మనందరికీ అవసరమైన జ్ఞానాన్ని, ధైర్యాన్ని ఆ స్వామి ప్రసాదించాలని కోరారు.

# చీకట్లలో తెలంగాణ.. కమీషన్లలో కాంగ్రెస్

పడుతున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం 23 వేల మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యం, థర్మల్ సామర్థ్యం 7,180 మెగావాట్లు ఉన్నప్పటికీ కేవలం 3,190 మెగావాట్ల ఉత్పత్తి మాత్రమే జరిగిందన్నారు. థర్మల్ విద్యుత్ సామర్థ్యంలో కేవలం 44 శాతం సామర్థ్యాన్నే వినియోగిస్తున్నారని చెప్పారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కొత్తగూడెం, కాకతీయ, భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కేంద్రాల్లో 6--7 రోజులకు మించి బొగ్గు నిల్వలు లేవని, యాదాద్రి ప్లాంట్‌లో రెండు యూనిట్లు, భద్రాద్రి ప్లాంట్‌లో నిర్వహణ లోపాలతో ఉత్పత్తి నిలిచిపోయిందన్నారు. రాష్ట్రంలోని రిజర్వాయర్ల మొత్తం నిల్వ సామర్థ్యం 1,059 టీఎంసీలు కాగా ప్రస్తుతం కేవలం 351 టీఎంసీల నీరు ఉందని, హైడల్ విద్యుత్‌కు నీళ్లు, థర్మల్ విద్యుత్‌కు బొగ్గు లేదన్నారు. సింగరేణి వెబ్‌సైట్‌ను మూసివేసి బొగ్గు ఉత్పత్తి, సరఫరా వివరాలను దాచిపెడుతోందన్నారు. బొగ్గు, ఇసుక, విద్యుత్, భూముల్లో కుంభకోణాలకు పాల్పడుతూ కాంగ్రెస్ పాలన స్కాముల మయంగా మారిందని హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి తెలంగాణ వ్యవసాయాన్ని దేశానికే ఆదర్శంగా నిలబెట్టామన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మళ్లీ చీకట్లలోకి నెడుతోందని, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఎరువుల సరఫరా, పంట బోనస్, విద్యుత్ సరఫరా అన్నింటిలోనూ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఇది 'కోతలు.. వాతల సర్కారు'గా ఆయన అభివర్ణించారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ కింద 3 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటం వెనుక కమీషన్ల కక్కుర్తే కారణమన్నారు. థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని పెంచి, ప్లాంట్లకు తగిన బొగ్గు సరఫరా చేసి, రైతులకు 24 గంటల విద్యుత్ అందించకుంటే రైతాంగం తరఫున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, తలసాని, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, ఉద్యోగ సంఘాల నేత దేవీ ప్రసాద్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపులేకపోవడం వల్లే రాష్ట్రం అంధకారంలో ఉందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అప్రకటిత విద్యుత్ కోతల వల్ల అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో కరెంటు పోతే వార్త అని.. ఇప్పుడు కరెంటు ఉంటే వార్త అన్నట్లుగా పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాల్లో బొగ్గు అందుబాటులో లేకపోవడం వల్లే కరెంటు కోతలు విధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కొత్తగూడెం, కాకతీయ, భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్లలో వారం రోజులకు మించి బొగ్గు నిల్వలు లేవని చెప్పారు. నీటి నిల్వ, బొగ్గు సరఫరా, విద్యుత్తు కేంద్రాల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమీషన్ల కక్కుర్తితోనే గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలు చేయకుండా పారిశ్రామిక వేత్తలను ఇబ్బందిపెడుతున్నారని దుయ్యబట్టారు. సింగరేణి వెబ్‌సైట్ మూసివేసి బొగ్గు సరఫరా, నాణ్యత వివరాలు బయటకు రాకుండా చేశారని మండిపడ్డారు. నాణ్యమైన సింగరేణి బొగ్గును తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పంపుతున్నారని విమర్శించారు. తెలంగాణ రైతులను మరో సారి రీకట్లోకి నెట్టే కుట్ర జరుగుతోందని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ పాలన అంటే సమైక్య రాష్ట్రంలో ఉన్న విద్యుత్తు కష్టాలను మళ్లీ తీసుకురావడమేనా అని ప్రశ్నించారు. నేరుగా కార్యకర్తలతో టచ్‌లో ఉండేలా ఈ యాప్‌ను రూపొందించారు. సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ నుంచి ఇవాళ అధికారిక 'జగన్ 2.0 సూపర్ యాప్'ను ఆవిష్కరిస్తున్నామన్నారు. "ఈ రోజు ఏం జరుగుతోంది అంటే.. సోషల్ మీడియాలో మన వాళ్లు పోస్ట్ చేసిన కంటెంట్‌ను ఇష్టం వచ్చినట్లుగా డిలీట్ చేయడం, అందుకోసం ఇష్టానుసారం కుట్రలు పన్నడం.. ఇవన్నీ జరుగుతున్న నేపథ్యంలో మనమే ఒక యాప్ తీసుకొచ్చి ఒక ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేస్తున్నాం. అదే జగన్ 2.0 సూపర్ యాప్. దీంట్లో ప్రతి కార్యకర్త నిర్భయంగా తన అభిప్రాయం చెప్పొచ్చు. అంతే కాకుండా దీని ద్వారా ప్రతి కార్యకర్త పార్టీతో అనుసంధానమై ఉంటారు. ఇది మన యాప్ కాబట్టి, మన వాళ్లే ఇందులోకి వస్తారు కాబట్టి, ఎవరు పడితే వారు డిలీట్ చేసే హక్కు కూడా వారికి ఉండదు. ఇది ఒక మంచి పరిణామం. ఇష్టం వచ్చినట్లు చేసే కుట్రలు కూడా దీనివల్ల తిప్పి కొట్టొచ్చు."ఇంకా పార్టీలో ఉన్న చిన్న కార్యకర్త మొదలు, పార్టీ కేంద్ర కార్యాలయం వరకు.. నియోజకవర్గస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి నాయకుడితో, ప్రతి కార్యకర్త అనుసంధానమై ఉంటారు.

# 18న సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సు

రేవంత్ సర్కార్ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందంటూ ధ్వజమెత్తారు. అన్ని వర్గాల ప్రజలను సీఎం రేవంత్ మోసం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం యువతకు ఇచ్చిన ఏ ఒక్క హామీని రేవంత్ సర్కార్ నెరవేర్చలేదన్నారు కేటీఆర్. దీనిలో భాగంగా ఈనెల 18వ తేదీన సరూర్‌నగర్‌లో యువ సంగ్రామ సదస్సు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అప్రకటిత కరెంట్ కోతలతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. 11 జిల్లాల్లో రైతులు సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు చేశారని, బొగ్గు కొరతతో విద్యుత్‌కి అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రతిపక్షంగా తాము ప్రభుత్వాన్ని నిద్ర లేపినా.. ఉలుకు లేదు.. పలుకు లేదని మండిపడ్డారు. థర్మల్ పవర్ స్టేషన్లలో బొగ్గు లేదని, విద్యుత్ ఉత్పత్తి లేక కోత విధిస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో సరిపడా విద్యుత్ సామర్థ్యం కలిగి ఉందని, 7180 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే అవకాశం ఉందన్నారు హరీష్. ఇది చేతకాని ప్రభుత్వమని, ప్రభుత్వం 3190 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విద్యుత్ కోతలని మండిపడ్డారు. ప్రభుత్వం నడిపే వారికి కనీస అవగాహన, సోయి లేదన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు కనీసం సోయి లేదన్నారు. ఎనిమిది గంటల విద్యుత్ అనేది రైతులకు అందించడం లేదని హరీష్‌రావు ఆరోపించారు. 10లక్షల మంది భక్తులు హాజరయ్యారు. అయితే, గర్భగుడి నుంచి రథం వద్దకు దేవతా మూర్తులను తీసుకొస్తున్న సమయంలో భక్తులు ఒక్కసారిగా దూసుకొచ్చారు. ఆ సమయంలో విపరీతమైన భక్తుల రద్దీతో పరిస్థితి అదుపుతప్పింది. దీంతో భక్తులకు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయ్యారు. రథాలవైపు భక్తులు తోసుకుంటూ వచ్చారు. పలువురు గాయపడ్డారు. పరిస్థితి మరింత అదుపు తప్పకుండా పోలీసులు రంగంలోకి దిగారు. రంగంలోకి అత్యవసర ప్రత్యేక సహాయ బృందాలు రంగంలోకి దిగారు. అస్వస్థతకు గురైన భక్తుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పూరీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా గ్రాండ్ రోడ్డులో రద్దీని తట్టుకోలేక కొందరు భక్తులు అస్వస్థతకు లోనయ్యారు. రద్దీ విపరీతంగా పెరిగి తొక్కిసలాట తరహా పరిస్థితి నెలకొనడంతో అనేక మంది ఊపిరాడక అవస్థ పడ్డారు. వెంటనే అప్రమత్తమైన ఎమర్జెన్సీ సిబ్బంది బాధితులను పూరీ మెడికల్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఊపిరాడక ఒక వ్యక్తి స్పృహ తప్పిపోయినట్లు తెలిసింది. వెంటనే ఆ వ్యక్తిని పూరీ జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించినట్లు సమాచారం.

# 2014కు ముందు ఈ పరిస్థితి వస్తే రైల్వే కుప్పకూలేది..

హరియాణాలోని జింద్ రైల్వే స్టేషన్‌లో దేశంలోనే మొట్టమొదటిసారిగా పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన హైడ్రోజన్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. రైలు ప్రారంభోత్సవం అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత రైల్వే సాంకేతిక పరిణామాన్ని వివరించారు. "మనం రైల్వేల చరిత్రను పరిశీలిస్తే.. 19వ శతాబ్దంలో రైళ్లు ఆవిరియంత్రం ఆధారంగా నడిచేవి. 20వ శతాబ్దంలో డీజిల్, విద్యుత్ శక్తి ఇంధనంగా మారాయి. ఇప్పుడు 21వ శతాబ్దపు భారత రైల్వే సరికొత్త మైలురాయిని అందుకుంటూ పర్యావరణ హితమైన హైడ్రోజన్ శక్తితో నడుస్తోంది" అని మోదీ గర్వంగా ప్రకటించారు. ప్రస్తుత మధ్యప్రాచ్యంలో అమెరికా-ఇరాన్ దాడుల వల్ల హర్మూజ్ జలసంధిలో చమురు నౌకల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. చమురు దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడే భారత్‌పై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఉద్రిక్తతలను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ.. గత ప్రభుత్వాల తీరుపై విమర్శలు గుప్పించారు. "ప్రస్తుత గల్ఫ్ సంక్షోభాన్ని మన ప్రభుత్వం అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. ఒకవేళ 2014కు ముందే ఇటువంటి అంతర్జాతీయ సంక్షోభం వచ్చి ఉంటే, దేశ రైల్వే వ్యవస్థ పూర్తిగా కుప్పకూలి ఉండేది. ఎందుకంటే అప్పట్లో చాలా వరకు రైళ్లు డీజిల్‌పైనే ఆధారపడి నడిచేవి. కానీ ఇప్పుడు మన రైల్వే రంగాన్ని ఆధునీకరించి విద్యుదీకరణ, గ్రీన్ ఎనర్జీ వైపు విజయవంతంగా మళ్లించాం" అని స్పష్టం చేశారు. ఇదే వేదికపై నుంచి దేశ క్రీడా రంగం గురించి ప్రధాని మోదీ ఒక భారీ ప్రకటన చేశారు. భారతదేశంలో ఒలింపిక్ క్రీడలను నిర్వహించేందుకు తమ ప్రభుత్వం సర్వసన్నద్ధంగా ఉందని వెల్లడించారు. వచ్చే 2036లో ఒలింపిక్ క్రీడలను భారత్‌లో నిర్వహించాలనే బలమైన ఆకాంక్షను ఆయన వ్యక్తంచేశారు. ఒలింపిక్స్‌కు ముందే, 2030లో కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు దేశం సిద్ధమవుతోందని చెప్పారు. ఈ మెగా క్రీడల నిర్వహణ కోసం దేశంలోని ఆటస్థలాలు, క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఇంధన రవాణా రంగంలో భారతీయ రైల్వే చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలును ప్రధాని నరేంద్ర మోదీ ఈరోజు హర్యానాలో జెండా ఊపి ప్రారంభించారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ రైలు, తన ప్రయాణానికి అవసరమైన విద్యుత్‌ను హైడ్రోజన్‌ను ఉపయోగించి స్వయంగా ఉత్పత్తి చేసుకుంటుంది. కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేస్తూ పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తుంది.

# 15వ ఆర్థిక సంఘం నిధులు మళ్లిస్తే ఊరుకునేది లేదు

జీతభత్యాలకు మళ్లించడం దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన సిరిసిల్లలో పర్యటించారు. సిరిసిల్ల పట్టణంలో జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతే, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, స్థానిక బీజేపీ నేతలతో కలిసి అమృత్ 2 స్కీమ్ కింద రూ.1.32 కోట్ల నిధులతో చేపట్టిన కార్గిల్ చెరువు పునరుద్ధరణ, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. పక్కనే ఉన్న కార్గిల్ యుద్ధ శకలాన్ని సందర్శించి, కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. కార్గిల్ చెరువు పునరుద్ధరణ చేసి మురుగునీరు రాకుండా సుందరీకరణగా తీర్చిదిద్ది జిల్లా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ చెరువును సందర్శించేలా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంట్రాక్టర్లు రాష్ట్రమంతా కాంట్రాక్ట్‌ను పట్టుకుని, ఎక్కడ పూర్తి స్థాయిలో పనులు చేయడం లేదని, ఇతర కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వకుండా సిండికేట్ లా మారి ఇబ్బందులు పెడుతున్నారని, ఇకపై అలా జరగకుండా చూస్తామని తెలిపారు. అమృత్ స్కీమ్‌ను గొప్ప ఆశయంతో ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారన్నారు. అమృత్ 1 మిషన్ కింద రూ.77 వేల 640 కోట్ల వ్యయం అంచనా వేస్తే కేంద్రం 35 వేల 990 కోట్లు కేటాయించింది. 2021 నాటికి అమృత్ 1 స్కీం పూర్తయ్యిందని, 2021 అక్టోబర్ లో అమృత్ 2 స్కీం పేరుతో 2 లక్షల 99 వేల కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తే, అందులో కేంద్రం తన వాటాగా 76 వేల 760 కోట్లు కేటాయించిందన్నారు. అమృత్ 1 కింద తెలంగాణకు 1660 కోట్లు, అమృత్ 2 కింద 3వేల 429 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించిందని, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు సిరిసిల్ల, వేములవాడ, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపాలిటీలు అమృత్ పథకం కింద దాదాపు 400 కోట్ల రూపాయలను కేటాయించిందన్నారు. తెలంగాణకు 12 ఏళ్లలో 13 లక్షల కోట్ల రూపాయలను కేంద్రం ఖర్చు చేసిందని, అయినా తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్ధాలాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా నయాపైసా కూడా మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ఇవ్వడం లేదని, సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా నయాపైసా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. అమృత్ స్కీం కింద కేంద్రం గ్రామాల అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులిస్తే...వాటిని అభివృద్ధి పనులకు కాకుండా కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతాల కోసం ఖర్చు చేస్తూ నిధులు డైవర్ట్ చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను ఆ లక్ష్యానికే ఉపయోగించాలని, ఆ నిధులను దారి మళ్లిస్తే ఊరుకునేది లేదని, ప్రభుత్వం తీరు మారకుంటే కేంద్రానికి తాను లేఖ రాస్తే నిధులు ఆగిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. అదే సమయంలో కేంద్ర నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది జీతభత్యాలు, కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉండడం బాధాకరమన్నారు. ఇకనైనా తీరు మార్చుకో వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## భేటీ బచావో బేటి పడావో పై అవగాహన కార్యక్రమం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. నల్గొండ జిల్లా జడ్.పి.హెచ్.ఎస్ కేతపల్లి , జడ్పీహెచ్ఎస్ నకిరేకల్ మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో ( బి బి బి పి) అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది సిహెచ్ .శ్రీదేవి విద్యార్థి,విద్యార్థినీ లకు క్రింది అంశాలపై అవగాహన కల్పించారు ఆన్‌లైన్ భద్రతబాలల రక్షణ,పోక్సో చట్టం గుడ్ టచ్ బాడ్ టచ్,బాల్య వివాహాల నిషేధ చట్టం విద్య యొక్క ప్రాముఖ్యత,అత్యవసర సహాయ హెల్ప్‌లైన్ నంబర్లు (1098, 100, 181 మొదలైనవి) తెలియజేసారు .ఈ కార్యక్రమంలో భరోసా కోఆర్డినేటర్ నళిని ,కళాశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థి విద్యార్థునీలు పాల్గొన్నారు.

## ఫలించినటియుడబ్ల్యూజే( ఐజేయు) పోరాటం.

జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ సర్కులర్ జారీ చేసిన అధికారులు.

ఉద్యమంలోభాగస్వాములైన జర్నలిస్టు మిత్రులందరికీ పేరుపేరునాటియూడబ్ల్యూజే కృతజ్ఞతలు.

ఇదే ఉద్యమ స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని విజ్ఞప్తి .

ఇది మన అందరి విజయం.. ఈ పోరాటంలో, విజయం లో మనం భాగస్వాములు కావడం మన అదృష్టం .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్. నల్లగొండ జిల్లాలో జర్నలిస్టు కుటుంబ సభ్యుల ఫీజు రాయితీ కోసం టి యుడబ్ల్యూజే(ఐజేయు ) చేసిన పోరాటానికి ఫలితం దక్కింది. జూన్ 5వ తేదీన టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. అయితే సర్కులర్ జారీలో జాప్యం జరగటంతో సరిగ్గా నెల రోజుల తర్వాత జూలై 6వ తేదీన ఆందోళన కార్యక్రమాలకు,నిరసనలకు ధర్నాలకు, టి యుడబ్ల్యుజే నల్లగొండ జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు కనీవిని ఎరగని రీతిలో ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, డివిజన్ కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలలో, జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున జర్నలిస్టు పాల్గొని సర్కులర్ జారీకోసం చేసిన పోరాటం గురువారంనాడు( జూలై 16న ) ఫలించింది. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నల్లగొండ జిల్లా టియుడబ్ల్యూజే కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తుంది. ఇదే ఉద్యమ స్ఫూర్తితో రాబోయే రోజుల్లో యూనియన్ రాష్ట్ర కమిటీతోపాటు, జిల్లా కమిటీ ఇచ్చే పిలుపుకు స్పందించాలని హృదయపూర్వకంగా కోరుతున్నాం. ఫీజు రాయితీ సర్కులర్ జారీ మన అందరి పోరాట ఫలితమే. ఈ విజయంలో మనమంతా భాగస్వామ్యం కావడం ఎంతో సంతోషించదగిన పరిణామం.

## వానమ్మ వానమ్మా వానమ్మా ఒక్క సారన్న వచ్చి పోవా వానమ్మా..

తీవ్ర వర్షా భావం మరియు ఎండ తీవ్రత వల్ల వేల ఎకరాలలో ఎండుతున్న పంటలు ..

ఏపుగా ఎదిగే దశలో ఎండిపోతున్న మొక్క జ్యోన్న పలుక ప్రాణం లేని స్థితిలో పత్తి పంటలు..

పత్తా జాడ లేని వాన కాలం ప్రతి రోజు ఆకాశం వైపు చేస్తూ దిగులు పడుతూ దీన స్థితిలో రైతన్న..

,.లోకల్ గైడ్.డిజిటల్ 17 కొందుర్గ్..పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన కొందుర్గ్ మండలంలోని రైతుల కష్టం వృథా కాబోతుంది.. చాలా గ్రామాలలో అనగా. ఎంకిర్యాల. తంగెలపల్లి పర్వతపూర్ బైరంపల్లి టేకులపల్లి మహాదేవపూర్ ఇంకా చాలా గ్రామాలలో గత ఎవరై రోజులుగా తీవ్ర వర్షాభావం పరిస్థితుల వల్ల రైతులు వేసిన పంటలు కొన్ని వేల ఎకరాలలో సాగుచేస్తున్న మొక్క జ్యోన్న. పత్తి పంటలు ఎండ ధాటికి తట్టుకోలేక ఎండిపోతున్నాయి మరి ఆలాగే అతిగా వీస్తున్న గాలికి ప్రత్తి పంటల వేర్లు కదిలి ఎండిపోతూ రైతును కన్నీటి బాధకు గురు చేస్తున్నాయి రైతన్న కొండంత. ఆశతో వ్యవసాయం చేసి బ్రతుకు దెరువు సాగిధమని బ్యాంకులలో రుణాలు తీసుకొని మరియు బంగారం తాకట్టు పెట్టీ ఇతరత్ర చేతికి అందినంత.అప్పు చేసి వ్యవసాయానికి పెట్టుబడి పడతాడు కానీ వర్షం కురవక పోవటంతో తీవ్ర నిరాశ చెందుతున్నాడు కోటి ఆశల కలల సౌధం కూలి కుంపటి కాబోతుందని కన్నీరు మున్నీరు అవుతున్నాడుతీవ్రంగా ఏర్పండ వర్షాభావ పరిస్థితుల వల్ల రైతన్న దీనంగా దిగులుగా గుండెలు అదిరేలా దేవుడా మా పంటలను రక్షించు వర్షంగా వచ్చి మా పంటలను కాపాడు అంటూ వారికి వారే తల్చుకుంటు కన్నీటి పర్యంత మవుతున్నారు .రైతే రాజు రైతు పండించే బుక్కెడు బువ్వ ప్రాణానికి జీవానికి నిత్య కృత్యాలకు ఆదరణ ఆధారం గా భావించే ప్రభుత్వం రైతన్నలకు అండగా నిలవాలని రైతుల పంటలను స్క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలని రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు కోరుతున్నారు..

## బూత్ లెవెల్ అధికారులకు ఓటర్లు సహకరించి నిర్దేశిత గడువు లోపు ఫారాలు సమర్పించాలి

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 17: బూత్ లెవెల్ అధికారులకు ఓటర్లు సహకరించి సమయానికి ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ కోరారు. శుక్ర వారం వనపర్తి పట్టణంలోని పలు వార్డుల్లో ఎస్ ఐ ఆర్ ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. వనపర్తి పట్టణ పరిధిలోని 20వ వార్డు, పీర్లగుట్ట ఆయన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డుల్లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఫారాల సేకరణ , ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ స్వయంగా కొన్ని ఇళ్లకు వెళ్లి ఫారాల అందజేత, సేకరణ తీరును ఓటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియ సమర్థవంతంగా పూర్తయ్యేందుకు ప్రజలంతా బీ ఎల్ ఓ లకు పూర్తి స్థాయిలో సహకరించాలని, ఫారాలను సకాలంలో పూర్తి చేసి అందజేయాలని విజ్ఞప్తి చేశారు. బి ఎల్ ఓలు సర్ ఫారాల సేకరణలో ఎలాంటి అలసత్వం వహించకుండా ప్రతి ఇల్లు కవర్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రతిరోజూ సేకరించిన ఫారాల వివరాలను అదే రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం పూర్తి చేయాలన్నారు. ఫారాలు నింపే విధానంలో ఓటర్లకు సందేహాలు ఉంటే బీ ఎల్ ఓలు పూర్తి అవగాహన కల్పిస్తూ సహాయం అందించాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా ప్రక్రియ అంతా పూర్తయ్యేలా జి.పి.ఓలు ,బీ ఎల్ ఓ లు , సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్‌తో పాటు తహసిల్దార్, మున్సిపల్, రెవేన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దుబాయి ఉద్యోగాలకై జూలై 21న ఇంటర్వ్యూ నిర్వహణ ..... జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ టామ్ కామ్ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహణ

ఆసక్తి, అర్హ్వత గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు నేరుగా సర్టిఫికెట్ లతో హాజరు కావాలి

ఖమ్మం, జూలై -17:లోకల్ గైడ్ :యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) దుబాయిలో ఉన్న ఒక ప్రముఖ కంపెనీలో అత్యవసర విదేశీ ఉద్యోగాల అవకాశాల కోసం టామ్ కామ్ ఆధ్వర్యంలో ఈ నెల 21న ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.క్లీనర్స్, టైల్ మేసన్, ఆల్రౌండ్ మేసన్, బ్లాక్/ప్లాస్టర్ మెసన్ , స్టీల్ ఫిక్సర్, షట్టరింగ్ కార్పెంటర్, ప్లంబర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్, ఫినిషింగ్ కార్పెంటర్, ఎం.ఐ.జి. వెల్డర్, జనరల్ హెల్పర్ ట్రేడులలో 500 మంది అభ్యర్థులు అవసరం ఉన్నదని తెలిపారు.ఎంపికైన అభ్యర్థులకు పని గంటలు రోజుకు 9 గంటలు ఓవర్ టైమ్ తో ఉంటాయని, నైపుణ్య గ్రేడ్ ప్రకారం ఓవర్ టైమ్ తో పాటు జీతం అందించబడుతుందని, ఈ నియామకం ఆఫ్ లైన్ ఇంటర్వ్యూ ప్రక్రియ ద్వారా జరుగుతుందని, హైదరాబాద్ లోని మాసబ్ ట్యాంక్ సమీపంలో ఉన్న కొత్త టామ్ కామ్ కార్యాలయంలో ఈ నెల 21న నిర్వహించు ఇంటర్వ్యూకు ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు రెజ్యూమ్, పాస్పోర్టు, విద్యార్హత, అనుభవ ధృవపత్రాలతో నేరుగా హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ శాఖకు అరుదైన ఘనత..

లోకల్ గైడ్ : ఖమ్మం: రాజేంద్రనగర్ ఎఫ్‌సీఓ ల్యాబ్‌కు అంతర్జాతీయ గుర్తింపు వ్యవసాయ శాఖకు పెద్ద మైలురాయి మిగిలిన ల్యాబ్‌లకూ గుర్తింపు తెస్తాం: మంత్రి తుమ్మలరాష్ట్ర వ్యవసాయ శాఖ మరో ప్రతిష్టాత్మక విజయాన్ని సొంతం చేసుకుంది. రాజేంద్రనగర్‌లోని ఎరువుల నియంత్రణ ఉత్తర్వులు (ఎఫ్సీవో) ప్రయోగశాలకు నేషనల్ అక్రెడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ (ఎన్ఏబీఎల్) గుర్తింపు లభించింది.ఈ గుర్తింపుతో ఈ ప్రయోగశాల అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనిచేస్తోందని అధికారికంగా ధృవీకరించారు. ఫలితంగా రైతులకు అందే ఎరువుల నాణ్యత పరీక్షలు ఇకపై మరింత ఖచ్చితత్వంతో సాగనున్నాయి. రాజేంద్రనగర్ ఎఫ్‌సీఓ ప్రయోగశాల ప్రమాణాలను విజయవంతంగా అమలు చేసి, ఎరువుల రసాయన విశ్లేషణలో అంతర్జాతీయ సాంకేతిక సామర్థ్యాన్ని నిరూపించుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ పరిధిలో పనిచేస్తున్న మొత్తం 9 నాణ్యత నియంత్రణ ప్రయోగశాలల్లో (ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు) ఎన్ఏబీఎల్ గుర్తింపు సాధించిన మొదటి ప్రయోగశాల ఇదే కావడం విశేషం. ప్రస్తుతం ఈ కేంద్రంలో మ్యూరియేట్ ఆఫ్ పొటాష్, సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్ ఫీ- పౌడర్, గ్రాన్యులర్) ఎరువుల నాణ్యత పరీక్షలకు ఈ గుర్తింపు లభించింది.



### వ్యవసాయ శాఖకు పెద్ద మైలురాయి

ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు పత్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, డైరెక్టర్ డాక్టర్ బి. గోపి, ఇతర ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ అంతర్జాతీయ గుర్తింపు తెలంగాణ ప్రభుత్వానికి, వ్యవసాయ శాఖకు పెద్ద మైలురాయిగా నిలిచింది. ఇది రాష్ట్రంలో నాణ్యత నియంత్రణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే కాకుండా, మార్కెట్లో లభించే ఎరువుల నాణ్యతపై రైతుల్లో నమ్మకాన్ని రెట్టింపు చేయనుంది. రాబోయే రోజుల్లో అన్ని ల్యాబ్‌లను అంతర్జాతీయ స్థాయికి చేర్చి రైతు సంక్షేమానికి కట్టుబడి ఉంటామని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది.

### మిగిలిన ల్యాబ్‌లకూ గుర్తింపు తెస్తాం: మంత్రి


'రాజేంద్రనగర్ ఎఫ్‌సీఓ ల్యాబ్‌కు అంతర్జాతీయ గుర్తింపు రావడం రాష్ట్ర వ్యవసాయ శాఖకు గర్వకారణం. రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఇదే తరహాలో రాష్ట్రంలోని మిగిలిన అన్ని వ్యవసాయ నాణ్యత నియంత్రణ ప్రయోగశాలలకు కూడా దశలవారీగా గుర్తింపు వచ్చేలా చర్యలు వేగవంతం చేయాలి.' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ఏసీపీ టాస్క్ ఫోర్స్ కార్యాలయం ఖమ్మం...



లోకల్ గైడ్: ఖమ్మంగంజాయి స్మగ్లింగ్ ను అరికట్టడానికి "నార్కోటిక్ డిటెక్షన్ డాగ్స్" తో తనిఖీలుఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి ఖమ్మం జిల్లా మీదుగా జరుగుతున్న గంజాయి స్మగ్లింగ్ ను అరికట్టడానికి ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు శుక్రవారం రాత్రి ఖమ్మం పాత బస్టాండ్ సమీపంలో ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వస్తున్న ప్రవేటు, ఆర్టీసీ బస్సులలో బ్యాగులు, పార్శిల్స్ ను టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ ఆధ్వర్యంలో సిఐ ఉదయ్ కుమార్, ఎస్సై కిరణ్, సిబ్బంది "నార్కోటిక్ డిటెక్షన్ డాగ్స్" తో తనిఖీలు నిర్వహించారు.గంజాయి రవాణాను అరికట్టేందుకు బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ఇతర ప్రదేశాలలో ప్రత్యేక డ్రైవ్లో భాగంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను పసిగట్టడానికి ప్రత్యేక శిక్షణ పొందిన జగిలాం (స్నిఫర్ డాగ్స్) పోలీసులు వినియోగిస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.ఈ నార్కోటిక్ జాగిలం సహాయంతో పాన్ షాపులు, కిరాణా దుకాణాలు, బస్టాండ్‌లు,విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, క్రయవిక్రయాలను పూర్తిగా అరికట్టేందుకు ఈ తనిఖీలు కొనసాగుతున్నాయని తెలిపారు.డ్రగ్స్, గంజాయి యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని పేర్కొంటూ విద్యార్థులు, యువతలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. డ్రగ్స్, గంజాయి విక్రయం, రవాణా, వినియోగానికి సంబంధించిన సమాచారం ఉంటే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా తెలంగాణ ఈగల్ ఫోర్స్ కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రజల బకాయి చెల్లించాలి నందు నామాజీ డిమాండ్



నారాయణపేట జూలై 17: ఎన్నికల్లో ఎన్నికల గ్యారెంటీ తో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు నెలకు 2వేల5 వందలు,వృద్ధులకు,బీడీ కార్మికుల కు నెలకు 4 వేల పింఛన్లు, దివ్యాంగులకు6వేల పింఛన్లు,కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం,విద్యార్థినులకు స్కూటీలు,ఫీజు రీయింబ ర్స్మెంట్,రైతు కూలీలు,ఉపాధిహామీ కింద సంవత్సరానికి 12వేలు,ఆటో కార్మికులకు సంవత్సరానికి12 వేలు,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి,విద్యా భరోసా,2లక్షల ఉద్యోగాలు ఇలా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మూడేళ్లుగా వేల కోట్ల బకాయి పది ఉందన్నారు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు పడిన బకాయి చెల్లించి తీరాలని డిమాండ్ చేశారు.లేకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# 'పాలమూరు'కు కాంగ్రెస్ విద్రోహం సర్కారు తీరుతో జలహక్కులకు విఘాతం

ట్రిబ్యునల్‌లో వాదనలన్నీ నిర్వీర్యం ఇకనైనా ఒప్పందాలను మానుకోవాలి

ఏపీ సీఎం బాబు కుట్రలను తిప్పికొట్టాలి లేదంటే ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం

సామజిక కార్యకర్త, టీఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ హెచ్చరిక



నారాయణపేట జూలై 17:ఉమ్మడి పాలమూరు జిల్లాకు కాంగ్రెస్ పార్టీ తీరని విద్రోహానికి తలపెడుతు న్నదనీ సామాజిక కార్యకర్త టి ఆర్ ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలు పోరాడి ట్రిబ్యునల్‌ను సాధించుకుని, కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కే తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు వాటిని ఎత్తి కొట్టే చర్యలకు పూనుకుంటున్నారనీ మండిపడ్డారు. ఏపీ సీఎం చంద్రబాబుతో కుమ్మక్కై యావత్ పాలమూరు జిల్లా భవిష్యత్ ప్రయోజనాలను ఫణం పెడుతున్నారన్నారు. నీటివాటాలపై, ట్రిబ్యునల్ కేటాయింపులపై కనీస అవ గాహన లేకుండా రాజకీయ ప్రయోజనాల కోసం చారిత్ర క ద్రోహాన్నీ తలపెడుతు న్నారనీ అన్నారు. గత ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి 90టీఎంసీలను కేటాయించిందనీ. ప్రాజెక్టు అనుమతుల కోసం డీపీఆర్‌ను సైతం కేంద్రానికి సమర్పించింది. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పనులను పడావు పెట్టిందనీ అన్నారు . డీపీఆర్ వెనక్కి వచ్చినా రెండున్నరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం కిక్కురుమనకుండా ఉందని అన్నారు. ఇప్పుడు బన కచర్లకు అనుమతిస్తే పాల మూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు ఎన్వోసీ ఇస్తామంటూ కేంద్రం, పొరుగున సి ఎం. చంద్ర బాబు ప్రకటించగానే ఇక్కడ రేవంత్‌రెడ్డి సర్కారు సైతం కనీస అవగాహన లేకుండా సై అంటున్నదనీ విమర్శించారు. కేంద్రం, ఏపీ చేస్తున్న ప్రతిపాదనలు కుట్ర పూరితమైవనీ వాటికి అంగీకరిస్తే తెలంగాణ కు,ప్రధానంగా యావత్ పాలమూరు జిల్లా జల హక్కులకు శాశ్వత సమాధి కట్టినట్లే అవుతుందని అన్నారు.పాలమూరు జిల్లాలో కృష్ణా పరివాహక ప్రాంతం ఎక్కువగా ఉంది. కరువు, దుర్భిక్ష ప్రాంతం ఎక్కువగానే ఉన్నది. సాగుకు యోగ్యమై, నీరందక దశాబ్దాలుగా బీడుభూములున్నాయన్నారు. పూర్తిగా బేసిన్‌లోనే ఉన్నదన్నారు. ఏ ప్రమాణా లను ఆధారంగా తీసుకు న్నా కృష్ణా జలాల్లో తెలం గాణకు 70శాతానికిపై జలాలు దక్కాలన్నారు. అయినా దశాబ్దాలు ఉమ్మ డి పాలకులు పాలమూరు కు కృష్ణా జలాలు దక్కకుం డా చేశారనీ విమర్శించారు. ఉమ్మడి పాలనలో జలహ క్కులపై, డిమాండ్లపై ట్రిబ్యునల్ ఎదుట గొంతు వినిపించే అవకాశం లేకుం డా పోయిందన్నారు. కానీ తెలంగాణ ఏర్పాటు తరు వాత, ట్రిబ్యునల్ ఎదుట వాదనలు వినిపించుకునే సువర్ణ అవకాశం దక్కిందనీ. న్యాయమైన వాటాను పొందేందుకు మార్గంసుగమమైందన్నారు. ఇప్పటివకే వాదనలన్నీ తుది దశకు చేరుకున్నా యనీ. రాబోయే కొద్ది రోజు ల్లోనే అవార్డును ప్రకటించే అవకాశమున్నదన్నారు. కృష్ణాలో 775టీఎంసీలకుపై దక్కుతాయని ప్రభుత్వమే అనేక మార్లు వెల్లడించిం దన్నారు.ఆ జలాల్లో పాల మూరుకు 90టీఎంసీలు, దిండికి 30పోగా, పాలమూ రు జిల్లాలోని మిగతా వరద ఆధారిత అన్ని ప్రాజెక్టులకు నికర జలాలను కేటాయిం చుకోవచ్చునన్నారు. ఎవరి దయాదక్షిణ్యాలపై ఆధారప డాల్సిన అవసరమే ఉండదన్నారు. కేంద్రం, ఏపీ ముందు మోకరిల్లాల్సిన పనే లేదన్నారు.కానీ రేవంత్‌రెడ్డిన్యాయబద్ధంగా, సాధికారిత గల ట్రిబ్యున ల్‌లో వాటా సాధించేందుకు యత్నాలు మాని ఇప్పుడు పొరుగు ఏపీతో ప్రత్యేకంగా ఒప్పందాలు చేసుకునేం దుకు సిద్ధమవడం దుర్మార్గమని అన్నారు. ఇది చారిత్రక ద్రోహం అని మండిపడ్డారు. జలహక్కు లకు తీరని విఘాతమని పేర్కొన్నారు. రాష్ట్రంతో ఒప్పందం చేసుకుంటే ట్రిబ్యునల్‌లో వాదనలన్నీ వీగిపోతాయనీ ఆందోళన వ్యక్తంచేశారు.జలహక్కులన్నీ మళ్లీ కొల్లగొట్టుకు పోతాయనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈమాత్రం కనీస అవగాహన లేకుండా సర్కా రు వ్యవహరించడం దుర్మార్గ చర్య అవుతుం దన్నారు.కేంద్ర ప్రభుత్వం సైతం పాలమూరుపై వివక్ష చూపుతున్నదనీ . ఏపీ ప్రభుత్వం పోలవరం,బన కచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలు పంపగానే అనుమతుల కోసం హడావుడి చేస్తున్న దనీ అన్నారు. పొరుగు రాష్ట్రాలతో సంప్రదింపు లకు ఏకంగా మధ్యవర్తిత్వం నెరుపుతున్నదన్నారు. కానీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు అనుమతులి వ్వకుండా డీపీఆర్‌ను వెన క్కి పంపించడం విచార కరమన్నారు.ఇప్పుడు ఎన్వోసీ ఇవ్వాలంటే బనకచర్లకు ఒప్పుకో వాలంటూ షరతులు పెట్టడం దారుణనన్నారు. తుంగభద్రపై కర్నాటక ప్రాజె క్టులకు నజరానాలను ప్రక టించి ఆ విధంగానూ అన్యాయం తలపెడు తున్నదనీ అన్నారు. ఇకనైనా కేంద్రం, ఏపీ కుట్రలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గుర్తెరగాలనీ హితవు పలికారు .వాటిని తిప్పికొట్టాలనీ. అవార్డు వచ్చేవరకూ చర్చలకు, ఒప్పందాలకు తావులేద...

## పసి మెదడులపై జిహాదీ దాడులు సహించం

## ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి



నారాయణపేట జూలై 17:హిందూ చిన్నారులకు ఇస్లాం మతపరమైన హోంవర్క్ ఇవ్వడం తీవ్ర నేరమని విశ్వహిందూ పరిషత్ ధర్మాచార్య సంపర్క ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్మ చదవ డం,ఖురాన్ పటించడం కోసం ప్రత్యేకంగా హోంవర్క్ ఇచ్చే విష సంస్కృతిని ప్రోత్సహిస్తున్న జిహాదీ మత చాందసవాదుల పై కఠిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. బాల్యంలోనే పసి మెదడు కు విషం నింపే విష సంస్కృ తి నేడు విద్యాలయాలలో విజృంభించడం తీవ్ర ఆవే దన కలిగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువుల పిల్లలకు ఉర్దూ నేర్పించడం, హిజాబ్ ధరించడం, ఇస్లాం బోధించడం, రకరకాలుగా కొత్త కొత్త పద్ధతుల ద్వారా చిల్డ్రన్ జిహాద్ కు పాల్ప డుతున్న ఇస్లామిక్ టెర్రరిస్టు భావాల మనుషులకు చట్టపరమైన విధంగా శిక్షించాలని పేర్కొన్నారు. అభం శుభం తెలియని పసిపిల్లలను బాల్యంలోనే టార్గెట్ చేసి మతమార్పిడి ప్రక్రియను ప్రారంభించడం తీవ్రఆందోళనకరమన్నారు. ఇది భారత రాజ్యాంగానికే ప్రమాదం అని వివరించా రు. కులాలు, మతాలు, పేద ధనిక భేదాలు తెలి యకుండా తరగతి గదిలో విద్యను అభ్యసించే వ్యవస్థ ను సమాధి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తరగతి గదిలో స్నేహపూ ర్వకంగా మసులుకునే వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసే జిహాదీ శక్తులు మత మార్పిడికి కుట్రలు పాల్ప డుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హిందువుల పిల్లలను టార్గెట్ చేస్తూ మతం బోధించడం, మతా చారాలు బలవంతంగా రుద్దడం అనేది తీవ్రమైన ఘటన అన్నారు.ఇంత జరుగుతున్నప్పటికీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పందిం చకపోవడం ఒక విద్యా మంత్రిగా, ముఖ్యమంత్రిగా ఆయన నైతిక బాధ్యత వహించాలన్నారు. వెంబడే ఈ ఘటనలకు బాధ్యులు అయినటువంటి వారిని కఠినంగా శిక్షించాలని బాలస్వామి డిమాండ్ చేశారు.

## అమరుల యాదిలో

## గీతన్నల చైతన్య యాత్రను జయప్రదం చేయండి.



నల్లగొండ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం కల్లు గీత వృత్తిలో ప్రమాదాల నివారణ వన రక్షణ, ఉపాధి, సంక్షేమం, ఆధునీకరణకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యల గురించి 2026 ఆగస్టు రెండు నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండ వెంకన్న, చౌగాని సీతారాములు అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని వృత్తిదారుల కార్యాలయంలో గీతన్నల చైతన్య యాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆగస్టు రెండు నుండి బయలుదేరిన బస్సు యాత్ర ఆరవ తారీఖున నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ జిల్లాలో కార్మికులు దాదాపు 20,25 వేల కల్లుగీత కార్మికులు కల్లు గీతా వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిలో మార్పులు తీసుకవచ్చి మాదాలను నివారించాలని వృత్తిలో జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలు మనకు ఇచ్చిన హామీలు పెన్షన్ 4000 రూపాయలు, ఎక్స్గ్రేషియా 10 లక్షలు చెట్ల పెంపకానికి భూమి తదితర డిమాండ్లను పరిష్కారం చేయుటకై ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన అన్నారు. మనకోసం పోరాడి అమరులైన కామ్రేడ్ ధర్మ బి క్షం, తోట్ల మల్సూరు, బైరు మల్లయ్య, వర్ధల్లి బుచ్చి రాములు, వేముల నాగయ్య, బాధిని చెన్నయ్య,జినుకుంట్ల లింగయ్య, బొమ్మగాని జానయ్య, కొండ నాగులు, కొండ రాములమ్ లాంటి ఎందరో త్యాగమూర్తులను యాది చేసుకుంటూ ఈ యాత్ర కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పామన గుండ్ల అచ్చాలు, జిల్లా సహాయ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, ఉప్పల గోపాల్, జెర్రిపోతుల ధనంజయ, గంజి మురళీధర్, కంఠ మహేశ్వర్, సూరి గల యాదయ్య,బూరుగు కృష్ణవేణి, చాపల మారయ్య, మల్ల మహేష్, రామకృష్ణ, ఈరటి వెంకన్న, యాదగిరి, బల్లెం స్వామి, నరసింహ, భూపాల్, లక్ష్మయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు

## కాలరాసేందుకే కేంద్రం లేబర్ కోడ్ లను తీసుకొచ్చింది.



రాజేంద్ర నగర్, లోకల్ గైడ్ : కార్మికుల హక్కులు కాలరాసేందుకే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని సి ఐ టి యూ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బి. వెంకటయ్య అన్నారు. శుక్రవారం మైలార్ దేవుపల్లి భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కర పత్రములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోడులను అమలు చేసి భవన కార్మికుల పై ఉక్కు పాదము మోపుతుందని ఆరోపించాడు. సంక్షేమ బోర్డు లోని పథకాలను ప్రైవేటీకరణ చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించాడు. సి ఎస్ సి హెల్త్ టెస్ట్ చేసి 750 కోట్లు ప్రైవేటు సంస్థకు దోచు పెట్టిందని ఆరోపించారు. హెల్త్ టెస్టులు చేసుకుని వాళ్లకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డును రద్దు చేస్తామని అనడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో భవన కార్మికులు బిక్షపతి దుర్గ ప్రసాద్ చంద్రయ్య యూత్ ప్రెసిడెంట్ దీపక్ యూత్ కార్యదర్శి సాయిలు పలువురు నాయకులు పాల్గొన్నారు. .

## బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కి


## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంకనోళ్ళ వెంకటేష్.



షాద్ నగర్, లోకల్ గైడ్ : బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎంకనోళ్ళ వెంకటేష్, కొందుర్గు మండల బీజేపీ నాయకులు గోపి నర్సింలు తదితరులు శాలువ, పుష్ప గుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో రాజకీయం గా మరిన్ని పదవులు ఆదిరోహించాలని కోరారు.

## మహిళపై అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు

## రూ.37 వేల జరిమానా విధించిన న్యాయస్థానం




లోకల్ గైడ్ సిద్దిపేట జులై 17: సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో నమోదైన మహిళపై అత్యాచారం కేసులో నిందితుడు జంగపల్లి సంతోష్ (33)కు న్యాయస్థానం జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.37,000 జరిమానా విధించింది. అప్పటి సిద్దిపేట రూరల్ సీఐ వి. జానకిరామ్ రెడ్డి సమగ్ర దర్యాప్తు చేసి పటిష్టమైన ఛార్జిషీట్ దాఖలు చేయగా, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మరాములు సమర్థవంతంగా వాదనలు వినిపించారు. సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి వై. జయప్రసాద్ నిందితుడిని దోషిగా నిర్ధారించి జీవిత ఖైదు విధించారు. కేసులో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు. మహిళల భద్రత విషయంలో రాజీ ఉండదని, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు కొనసాగిస్తామని సీపీ పేర్కొన్నారు.

## ఈ నెల 20 వ తేదిన జరిగే కార్మికుల ధర్నాను

## జయప్రదం చేయండి -భవన నిర్మాణ కార్మిక సంఘం

## రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి

రాజేంద్ర నగర్, లోకల్ గైడ్ : జూలై 20న జరిగే కార్మికుల ధర్నా జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ బుద్వేల్ ప్రాంతంలో కరపత్రాలను విడుదల చేశారు. మాట్లాడుతూ నిర్మాణరంగంలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలి, 55 సంవత్సరాలు దాటిన కార్మికునికి 6000 రూపాయల పింఛన్ ఇవ్వాలి, నివాస గృహాలు మంజూరు చేయాలి, పెళ్లి కానుక లక్ష రూపాయలకు పెంచాలి, సహజ మరణం అయిదు లక్షలకు పెంచాలి, వెల్ఫేర్ బోర్డు లో ఉన్న 13వేల కోట్ల రూపాయలను కార్మికుల కోసమే ఖర్చు పెట్టాలి. అలాగే సంక్షేమ బోర్డులో యూనియన్ నాయకులను కలుపుకొని అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలి, సంక్షేమ పథకాలు ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలి, ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పరాదు. అలాగే సిఎస్సి హెల్త్ సెంటర్ ను వెంటనే రద్దు చేయాలి, హెల్త్ టెస్టుల పేరుతో 750 కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగింది, కనుక ఇప్పటికైనా ఆపకపోతే సిఎస్సి హెల్త్ సెంటర్ వాళ్లు కార్మికుల ఆగ్రహ జ్వాలకు గురికాక తప్పదు అని అన్నారు. పెండింగ్ లో ఉన్న 13 లక్షల మంది కార్మికుల ఇన్సూరెన్స్ కార్డులను యుద్ధ ప్రతిపాదికన రెన్యువల్ చేయాలి అని మాట్లాడుతూ జూలై 20వ తేదీన జరిగే కలెక్టర్ ఆఫీస్ ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు చంద్రశేఖర్ కోశాధికారి కవిత ఈ స్వామి ఈశ్వర్ నాగరాజు మల్లేష్ వెంకటయ్య సురేష్ సుబ్రహ్మణ్యం గోపాల్ మొదలవు కార్మికులు పాల్గొన్నారు.

## టీబీ నిర్మూలనకు ప్రజల్లో విస్తృత

## అవగాహన సదస్సులు నిర్వహించాలి డీఎంహెచ్ఓ

**మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే వ్యాధి పూర్తిగా నయం:డా.సి.హెచ్.ధనరాజ్**



లోకల్ గైడ్ సిద్దిపేట జూలై 17: శు క్రవారం సిద్దిపేట కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాధి (టీబీ) నిర్మూలనకు ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన చికిత్స, పోషకాహారం అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా. సి.హెచ్. ధనరాజ్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశాల మేరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొండపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ బాధితులకు ఫుడ్ బాస్కెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీబీ వ్యాధిగ్రస్తులు వైద్యులు సూచించిన విధంగా ఒక్కరోజు కూడా మందులు మానకుండా క్రమం తప్పకుండా తీసుకుంటే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. పోషక విలువలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి, శరీర బరువు మెరుగుపడి త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. వైద్య సిబ్బంది సూచనలు, సలహాలను తప్పనిసరిగా పాటించాలని రోగులకు సూచించారు.అనంతరం వైద్య సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆసుపత్రికి వచ్చే ప్రతి అనుమానిత రోగిలో టీబీ లక్షణాలను ముందస్తుగా గుర్తించి అవసరమైన పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే చికిత్స ప్రారంభించి, కుటుంబ సభ్యులకు వ్యాధి వ్యాప్తి చెందకుండా తగిన సూచనలు ఇవ్వడంతో పాటు రోగులపై క్రమం తప్పకుండా ఫాలోఅప్ నిర్వహించాలని సూచించారు. అలాగే ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీబీపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించిన డీఎంహెచ్ఓ ఫార్మసీలో మందుల నిల్వలు, నాణ్యతను తనిఖీ చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. జ్వరంతో వచ్చే ప్రతి రోగికి అవసరమైన రక్తపరీక్షలు నిర్వహించి సకాలంలో చికిత్స అందించాలని ఆదేశించారు. ఆరోగ్య సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నిర్మలారెడ్డి (టీబీ), డా. వినోద్ (ఎన్సీడీ), వైద్యాధికారి డా. శ్రీధర్, హెచ్ఈ సత్యనారాయణ, ఎస్టీఎస్ రాజు, పీహెచ్ఎన్ లక్ష్మి, హెచ్ఎస్ శాంతతో పాటు ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్దేశించిన గడువు లక్ష్యాలకు అనుగుణంగా యంగ్

## ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు పూర్తి చేయాలి..

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 17: వచ్చే ఏడాది జూలై నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో తరగతులు ప్రారంభించే లక్ష్యంతో పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల నిర్మాణానికి సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించి, వివిధ భవనాల నిర్మాణ పురోగతి, మౌలిక వసతుల ఏర్పాటుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఏడాది జూలై నాటికి విద్యా బోధన ప్రారంభమయ్యేలా అన్ని పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు. ఇందుకోసం పనుల వారీగా వర్క్ షెడ్యూల్ సిద్ధం చేసి సమర్పించాలని, నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కోసం పరిశీలన....

వనపర్తి నియోజకవర్గం లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు విషయమై పెద్దమందడి మండలం వెల్టూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. అక్కడ తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు కావాల్సిన సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ అధికారులతో టిపిఎస్ ఏర్పాటుకు కావాల్సిన వ్యయం అంచనాలపై వెరిఫై చేశారు. ఎస్టిమేషన్ వివరాలను సమగ్రంగా రూపొందించి తనకు సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న స్థానికులు పాఠశాలకు సంబంధించిన స్థలం మొత్తాన్ని సర్వే చేసి హద్దులు గుర్తించి ఆ తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభించాలని కలెక్టర్ కు విన్నవించారు. హద్దులు గుర్తించి పాఠశాలను స్థలం వృధా కాకుండా నిర్మిస్తే విద్యార్థులు ఆడుకోవడానికి ఇతర కార్యక్రమాలకు పెద్ద మైదానం ఉపయోగపడుతుందని, ఆ విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. జడ్పీ సీఈఓ యాదయ్య, ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## జులై 18,19న పాల్వంచలో జరిగే తెలంగాణ గిరిజన

## సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి.



లోకల్ గైడ్ మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ రవీందర్ నాయక్. బయ్యారం మండలంలోని సంతులాల్ పోడు తండాలో తెలంగాణ గిరిజన సమైక్య రాష్ట్ర మహాసభలో కరపత్రాలను ఆవిష్కరించి జూలై 18,19న కొత్తగూడెం జిల్లా పాల్వంచ లో జరిగే తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి మాలోత్ రవీందర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాలోత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన సమస్యల పరిష్కారానికి గిరిజన సమాఖ్య ఉద్యమిస్తుందన్నారు. రాష్ట్ర మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం 10% రిజర్వేషన్లు అమలు చేయకుంటే ఆందోళనలు తప్పమన్నారు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసింది బిజెపి మోడీ ప్రభుత్వం అని తెలిపారు రాష్ట్రంలో గిరిజన గ్రామ పంచాయతీల అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలన్నారు. గిరిజనులకు మూడెకరాల భూమి ఇవ్వాలన్నారు. తండాల్లో ,గూడాలో నివసించే గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. గిరిజనుల హక్కుల కోసం సమస్యల పరిష్కారం కోసం 18, 19న పాల్వంచలో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నామని వేలాదిమంది గిరిజనులు మహాసభల్లో పాల్గొనీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు. గుగులోతు రవి బోడ పద్మ కాంతి మౌనిక శారద నంద తదితరులు పాల్గొన్నారు

## స్ఐర్ ప్రక్రియలో భాగంగా సుల్తానాబాద్ మండలంలోని

## పలు బూత్‌లను సందర్శించిన బీజేపీ నాయకులు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 17(లోకల్ గైడ్ తెలంగాణ) సుల్తానాబాద్ మండలంలో జరుగుతున్న స్ఐర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) ప్రక్రియలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మండల ఇంచార్జి జిల్లా ఉపాధ్యక్షులు కాసగోని నిర్మల సౌదరి మహేందర్ యాదవ్ లు 231,232,233,234,235,236 నీరుకుల్ల, గట్టెపల్లి, కదంబాపూర్ గ్రామాలు సందర్శించారు. ఈ సందర్భంగా బూత్ స్థాయిలో ఓటరు జాబితా సవరణ పనులు, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల మార్పులు, తొలగింపులు తదితర అంశాలపై పరిశీలన నిర్వహించారు.అలాగే బూత్ లెవల్ ఏజెంట్లు (బిల్ఏ -2)పార్టీ కార్యకర్తలతో సమావేశమై స్ఐర్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొల్లూరి సంతోష్ కుమార్, కోట నాగేశ్వర్, ఆకుల శ్రీనివాస్, పొన్నం శ్రీనివాస్, ఈర్ల సురేష్ నల్లవెల్లి సతీష్, కరెంగుల హరీష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం డ్రై 'డే'

## కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి...

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ..




వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 17:దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నివారించేందుకు ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.శుక్రవారం కొత్తకోట పట్టణంలోని 3వ వార్డులో నిర్వహించిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడడం, దోమల నివారణ చర్యలు, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి ఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, ప్రతి ఇంటిని సందర్శించి దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నీరు నిల్వ ఉండే పాత్రలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జ్వరం లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని, పారిశుధ్యంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్ర మంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పురపాలికలో డ్రైనేజీలను సైతం నిత్యం సక్రమంగా శుభ్రపరచాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎక్కడ డ్రైనేజీలు బ్లాక్ అవ్వకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన భవనాల విషయంలో యజమానులతో మాట్లాడి చుట్టుపక్కల వారికి ఇబ్బందులు లేకుండా చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, కొత్తకోట మున్సిపల్ వైస్ చైర్పర్సన్ సునీత పల్లవి, వైద్య శాఖ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మూడ్ మల్ మెగాలిథిక్ మెన్హిర్ సైట్ అభివృద్ధికి చర్యలు

## జిల్లా కలెక్టర్ తో దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ భేటీ.



నారాయణపేట జూలై 17:నారాయణ పేట జిల్లా కృష్ణా మండలంలోని మూడ్ మల్ బృహత్ శిలా ఫలకాల (మెగాలిథిక్ మెన్హిర్) ప్రదేశానికి సంబంధించిన సర్వే నంబర్ల పరిధిలో ఉన్న మొత్తం ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తహసీల్దార్‌ను ఆదేశించా రు. శు క్రవారం జిల్లా కలెక్ట రేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్, హెరిటేజ్ తెలంగా ణ కార్యాలయ విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మీ బృందం కలెక్టర్ ప్రియాంక తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దక్కన్ హెరి టేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనెస్కో శాశ్వత గుర్తింపు కోసం ప్రభుత్వం కృషి చేస్తోందనీ, నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ కు వివరించారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని తెలిపారు. నిలువు రాళ్ళ ప్రదేశం గుండా వెళు న్న విద్యుత్ గ్రిడ్ లైన్‌ను తరలించే అంశంపై వారు కలెక్టర్ తో చర్చించారు.ఈ విషయమై సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపట్టి సమస్యను పరిష్క రించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.ఈ కార్యక్ర మంలో జిల్లా రెవెన్యూ అద నపు కలెక్టర్ శ్రీను, డిప్యూ టీ కలెక్టర్ ఫణి కుమార్, విద్యుత్ శాఖ ఎస్ ఈ నవీన్, డీ ఈ ఓ గోవింద రాజులు, ఆర్ అండ్ బీ ఈ ఈ వెంకట రమణ, సర్వే ల్యాండ్ ఏ డీ వేణు గోపాల్, పీ ఆర్ ఈ ఈ అశోక్, డీ పీ ఆర్ వో రషీద్, హెరిటేజ్ విభాగ ఏ ఈ నరేష్, మూడ్ మల్ సర్పంచి బాల్ రాజ్ పాల్గొన్నారు.

## ముందస్తు నేరాల నియం

## త్రణకు ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు



నారాయణపేట జూలై 17: నారాయణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు నేరాల నియంత్రణలో భాగంగా దొంగతనాల నివారణనే లక్ష్యంగా, అనుమానిత వ్యక్తులను మరియు పాత నేరస్తులను గుర్తించడానికి బ్లూ కోర్ట్స్ పోలీసులు నరసింహ, సుధాకర్ లు జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు శు క్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట బస్టాండ్ ,ప్రధాన చౌరస్తాలలో, బ్యాంకు ల వద్ద నారాయణపేట పోలీసులు అకస్మికంగా ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తగిన రీతిలో పరిశీలించి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ఫింగర్ ప్రింట్ డివైస్ తో వ్యక్తుల వేలిము ద్రలు సేకరించి క్రిమినల్ రికార్డులతో సరి పోల్చారు. పౌరులు ఎటువంటి అను మానాస్పద వ్యక్తులు గమ నించిన వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పై ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రూ. 3 కోట్లతో బందంపల్లి మినీ ట్యాంక్ బండ్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 17 (లోకల్ గైడ్ తెలంగాణ) పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బందంపల్లి వద్ద ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3 కోట్లతో నిర్మించబోయే మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు రూ. 3 కోట్ల నిధులతో బంధంపల్లి చెరువు కట్టను మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాణంచేపడుతున్నామని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ పనులు పరిశీలించిన సమయంలో చెరువు కట్ట వద్ద మరింత సుందరంగా ఉండేందుకు తీగల వంతెన కూడా నిర్మాణం చేపడతామని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించడం జరిగిందని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ పనులను నాణ్యతగా చేపట్టాలని నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని గుత్తేదారునికి సూచించడం జరిగిందని పెద్దపల్లి ప్రజలకు రానున్న రోజుల్లోనే మినీ ట్యాంక్ బండ్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్,నుగుల్లా మల్లయ్య,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు స్థానిక కౌన్సిలర్,పురేళ్ళ శైలజా సుధాకర్,సంబంధిత ఇరిగేషన్ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కుమ్మర సంఘానికి నూతన కార్యవర్గం .

పెబ్బేరులో కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించిన సంఘ సభ్యులు.



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి జులై 17:నూతనంగా ఎన్నికైన వనపర్తి జిల్లా కుమ్మర సంఘం నాయకులకు పెబ్బేరులో శుక్ర వారం ఘనంగా సన్మానించారు . జిల్లా కుమ్మర సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సూర్యవంశం పరుశరాముడు, జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గోవిందు, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు శేఖర్, యూత్ అధ్యక్షుడు సురేష్ లను మాజీ యూత్ గౌరవ అధ్యక్షులు బొడ్డుపల్లి లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన నాయకత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. సంఘం అభివృద్ధికి, కుమ్మర కుల సమస్యల పరిష్కారానికి నూతన నాయకత్వం కృషి చేయాలని ఆకాంక్షించారు.సన్మానానికి స్పందించిన నాయకులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.కుమ్మర సంఘ సభ్యుల సంక్షేమం, హక్కుల సాధన, ఐక్యత కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సంఘం సభ్యులు పవన్, చిన్న, వాసు, శ్రీరాజ్, చింటూ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై ప్రభుత్వానికి శ్రద్ధ లేదు

జిసిసి ద్వారా గిరిజన హాస్టళ్లకు సరఫరా చేస్తున్న నాసిరకం సరుకులను వెంటనే నిలిపివేయాలి

సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 17 : గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం విమర్శించారు. ప్రభుత్వానికి విద్యారంగంపై చిత్తశుద్ధి లేదని, గిరిజన సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.కారేపల్లి మండలంలోని గాంధీనగర్ గిరిజన రెసిడెన్షియల్ స్కూల్‌ను సిపిఎం నాయకుల బృందం సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుంది. అనంతరం పాఠశాల ఆవరణ, వంటశాల, భోజనశాల, హాస్టల్ వసతులను పరిశీలించింది.ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, జిసిసి ద్వారా గిరిజన హాస్టళ్లకు సరఫరా చేస్తున్న కారం పొడి, పసుపు, చింతపండు వంటి నిత్యావసర సరుకులు నాసిరకంగా ఉన్నాయని, వాటిని వెంటనే ఉపసంహరించి నాణ్యమైన సరుకులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని భద్రాచలం జిసిసి జనరల్ మేనేజర్ సమ్మయ్య దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.అదేవిధంగా సివిల్ సప్లైస్ ద్వారా అందిస్తున్న బియ్యం కూడా నాణ్యమైనదిగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యంతో రాజీపడకుండా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.విద్యాలయం చుట్టూ భద్రతా దృష్ట్యా వెంటనే ప్రహరీ గోడ నిర్మించాలని, పాఠశాలలో అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం సిపిఎం నాయకులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు. భోజనంలో మరింత నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్, వార్డెన్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో కారేపల్లి మండల నాయకులు తలారి దేవప్రకాష్ , రేగళ్ల మంగయ్య , కేశగాని ఉపేందర్ , యండీ ఇస్మాయిల్ , యనమనగండ్ల రవి , బానోత్ కిషన్ నాయక్ , కర్నెపల్లి రాయమల్లు , ధారావత్ వినోద్ కుమార్ , ఎజు రత్నం , రాచర్ల రణధీర్ , పచ్చిపాల యాకేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై చేలరేగుతున్న దుమ్ము: వాహనదారుల అవస్థలు,

ఊపిరాడక స్థానికుల విలవిల!



ఖమ్మం జిల్లా ప్రతినిధి :లోకల్ గైడ్ : జూలై -17 వైరా మున్సిపాలిటీలోని ప్రధాన రహదారి రింగ్ రోడ్ నుండి ఇందిరమ్మ కాలనీ వరకు రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులు వణికి పోతున్నారు. వాహనాలు వెళ్తుంటే లేస్తున్న దుమ్ము మేఘాలతో కళ్లు కనిపించక ఓవైపు ప్రమాదాలు జరుగుతుంటే, మరోవైపు ఆ దుమ్మును పీల్చలేక స్థానికులు, వ్యాపారులు తీవ్ర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

## ఊపిరి సలపని దుమ్ము మేఘాలు

రోడ్డు మార్గంలో నిత్యం వైరా రింగ్ రోడ్ నుండి సోమవారం గ్రీన్ ఫీల్డ్ హైవే, బోనకల్, మధిరకు వందలాది భారీ వాహనాలు, ఇతర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అయితే, ఈ రహదారి తీవ్రంగా దెబ్బతినడం, గుంతలమయంగా మారడంతో వాహనాలు వెళ్లేటప్పుడు విపరీతమైన దుమ్ము రేగుతోంది. కాలినడకన వెళ్లేవారు, ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు కనీసం ఊపిరి తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించనంతగా దుమ్ము కమ్మేస్తుండటంతో తరచూ చిన్నపాటి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ కు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక

అవగాహన కార్యక్రమా లపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జూలై 17:జిల్లాలో రోడ్డుప్రమాదాలను తగ్గించడం, ప్రజలకు సురక్షి త ప్రయాణం కల్పించడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక అధ్యక్ష తన, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సమక్షంలో జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రహదారులపై అవసరమైన హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్ బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాల ని సూచించారు. పాఠశాల ల పరిసరాలను స్కూల్ సేఫ్టీ జోన్‌లుగా అభివృద్ధి చేసి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అదేవిధంగా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించి పాదచారులకు సౌకర్యవం తమైన మార్గం కల్పించా లని, ప్రధాన రహదారులపై పార్కింగ్ నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచిం చారు. ప్రతి శాఖ తమ పరిధిలోని రోడ్డు భద్రతా పనులపై నివేదికలను సకాలంలో సమర్పించాలని ఆదేశించారు.ప్రమాదాల సమయంలో అత్యవసర వైద్య సేవలు వేగంగా అందించేందుకు 108 అంబులెన్స్ సేవలను మరింత బలోపేతం చేయాలని, జాతీయ రహదారులపై అవసరమైన చోట అదనపు అంబులె న్సులు, అత్యవసర స్పంద న కేంద్రాలు ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సమావేశంలోనిర్ణయించారు.రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ పథకంపై విస్తృత ప్రచారం నిర్వహిం చాలని, ప్రమాద బాధితు లకు సహాయం చేసే వ్యక్తులనుప్రోత్సహించాలని అధికారులకు సూచించా రు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపా రు. ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, సీట్ బెల్ట్, మైనర్లు వాహనాలు నడపడం, ఫిట్‌నెస్ లేని వాణిజ్య వాహనాలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిం చాలని అధికారులకు సూచించారు. రోడ్డు భద్ర తపై గ్రామాలు, పాఠశాల లు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించా లని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సూచించారు. సమావేశంలో వివిధ శాఖల కు చెందిన అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన చర్యలను వివరిం చి, భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు.ఈ సమావే శంలో రవాణా శాఖ, పోలీసు శాఖ, రోడ్లు, భవనాల శాఖ, జాతీయ రహదారుల అధికారులు, ఆర్టీసీ, 108 అంబులెన్స్ సేవలు, విద్యాశాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధన్వాడ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ వినీత్




నారాయణపేట జూలై 17:నారాయణపేట జిల్లా ధన్వాడ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్‌లోని అన్ని విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన, వేగవంత మైన పోలీసు సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయా లని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు.ముందుగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహి స్తున్న రికార్డులు, పెండింగ్ కేసుల వివరాలు, కోర్టు ట్రయల్‌లో ఉన్న కేసులు, పిటిషన్లు, వారెంట్ల అమ లు, గ్రేవ్ మరియు నాన్-గ్రేవ్ కేసుల దర్యాప్తు పురోగతిని ఒక్కొక్కటిగా పరిశీలించి అధికారులకు పలు సూచ నలు చేశారు.పెండింగ్‌లో ఉన్న ప్రతి కేసును నిర్దిష్ట గడువులో పూర్తి చేసి, శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన దర్యాప్తు నిర్వహించాలని ఆదే శించారు. కేసుల్లో అవసర మైన సాక్ష్యాధారాలను సమగ్రంగా సేకరించి, పటి ష్టమైన ఛార్జిషీట్లు దాఖలు చేయడం ద్వారా నేరస్థుల కు చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో బీట్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొంటూ, ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్లను సమర్థవంతంగాకేటాయించి గ్రామాలను క్రమం తప్పకుండాసందర్శించాలని సూచించారు. గ్రామస్థుల తో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసు కోవడం ద్వారా పోలీసులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని తెలిపారు.అలాగే పాత నేరస్తులు, హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని,అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, నేరాల నియంత్రణలో ఇంటెలిజెన్స్ సమాచారాన్నిసమర్థవంతంగా వినియోగించాలని అధికారులనుఆదేశించారు.ప్రస్తుతం సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని ఎస్పీ సూచించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుని గౌరవంగా, మర్యాదపూర్వకంగా స్వాగ తించి వారి సమస్యలను ఓర్పుతో వినాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా నమోదు చేసి నిర్ణీత గడు వులో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పోలీస్ స్టేషన్‌పై సానుకూల అభిప్రాయం ఏర్పడేలా సిబ్బంది వ్యవహరించాలని చెప్పారు.స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బం ది క్రమశిక్షణ, విధుల నిర్వ హణ, కార్యాలయ నిర్వహ ణ వంటి అంశాలను కూడా ఎస్పీ పరిశీలించి అవసర మైన సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ప్రజలకు అనుకూలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీ సందర్భంగా మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఇంచార్జి ఎస్సై మహేశ్వరి స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమ్మక్క--సారక్క నీటి విడుదలపై బీఆర్ఎస్ ఆగ్రహం.. రైతుల ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని విమర్శ



ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ : దేవాదుల పంపుల పనితీరు, సమ్మక్క--సారక్క బ్యారేజీలో నీటి నిల్వల పరిస్థితిని పరిశీలించేందుకు వెళ్తున్న ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబును పోలీసులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో నిర్మించిన తుపాకులగూడెం సమ్మక్క--సారక్క ప్రాజెక్టు నీటిని మూడు గేట్ల ద్వారా వృథాగా దిగువకు వదిలివేయడం సరైన నిర్ణయం కాదన్నారు. భవిష్యత్తులో ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ప్రభుత్వం చెబుతూనే, మరోవైపు ప్రాజెక్టు నీటిని నిల్వ చేయకుండా విడుదల చేయడం రైతుల ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొన్నారు. సమ్మక్క--సారక్క బ్యారేజీలో నీటిని నిల్వ ఉంచితే దేవాదుల ఎత్తిపోతల పథకానికి మరింత ఉపయోగపడేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే నీటిని కిందికి వదులుతోందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో ఎండాకాలంలో కూడా నీటి నిల్వలు ఉండేలా ప్రాజెక్టును నిర్మించారని గుర్తుచేశారు. దేవాదుల ప్రాజెక్టు కింద మొత్తం పది పంపులు ఉండగా, ఏడు మాత్రమే నడుపుతూ మూడు పంపులను మరమ్మతుల పేరుతో నిలిపివేశారని, దీంతో రైతులకు తగినంత నీరు అందడం లేదని విమర్శించారు. అధికారులు ఏడు పంపులు పనిచేస్తున్నాయని చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియజేయడానికి వెళ్తున్న తమను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ఎన్నికల సమయంలో మంత్రి సీతక్క ములుగు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు దేవాదుల నీటిని అందిస్తామని హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు ఆ హామీ ఎందుకు అమలు కాలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుబ్బుల సమ్మయ్యతో పాటు పూజారి కిషోర్, చిన్నికృష్ణ, తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, కునూరు అశోక్, కొమరం ధనలక్ష్మి, తాడూరు రఘు, కాజా పాషా, యలవర్తి శ్రీనివాసరావు, ఎస్‌కే కుర్బా, పులుసం పురుషోత్తం, పొదెం కృష్ణప్రసాద్, కుమ్మరి చంద్రబాబు, శ్రీనివాసచారి, తిరుమల రాంబాబు, నామని తిరుపతి, వెంకటయ్య, శ్రీనివాస్, మంచాల లక్ష్మీనారాయణ, దుర్గం నారాయణ, సుధాకర్, జనగాం రవీందర్, మంచాల లక్ష్మి, పూజారి లలిత, దుర్గం రాజేష్, దుర్గం రాజ్‌కుమార్, కుమ్మరి రమేష్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డులో మందమర్రి మండల తహసిల్దార్ సతీష్ కుమార్,డిసిసి ప్రతినిధి రఘునాథ్ రెడ్డి లతో కలిసి,మందమర్రి మున్సిపాలిటీలోని 19వ వార్డులో మండల తహసిల్దార్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజ్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ఆగస్టు 3వ వరకు పొడిగించిందని,జిల్లాలో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు.బూత్ స్థాయి అధికారులు ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారాల సేకరణలో బూత్ స్థాయి ఏజెంట్లు అధికారులకు సహకరించాలని తెలిపారు.నింపిన ఫారాలలోని వివరాలను బూత్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు బిఎల్ఓ యాప్ లో స్పష్టంగా నమోదు చేయాలని,అర్హత గల ఓటర్లు స్వయంగా ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చేపట్టాలని తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు,భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు.విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించాలని,భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఇంటర్మీడియట్ కు ఆధునికరించామని,విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# బెల్లంపల్లి లైబ్రరీయన్ గోపికి ఘన సత్కారం



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి కాలేజీ శాఖ గ్రంథాలయ లైబ్రరీన్ ఉప్పు గోపి సేవలు మరువలేనివని పోటీ పరీక్షలు అభ్యర్థులు పేర్కొన్నారు.బదిలీపై చెన్నూరు గ్రంథాలయానికి వెళ్తున్న ఆయనను పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయం ఆవరణలో నిర్వహించిన అభినందన సభలో శాలువాతో ఘనంగా సత్కరించి,మెమొంటోను బహుకరించారు.75లక్షల నూతన గ్రంథాలయ భవనం,నూతన బోరు ఆయన హయాంలోనే పూర్తి అయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు.అభ్యర్థులతో స్నేహపూర్వకంగా ఉంటు ప్రతి ఒక్క పుస్తకాన్ని తమకు అందుబాటులో ఉంచేవారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షల అభ్యర్థులు బండి ప్రవీణ్ కుమార్,ఇప్ప రాజేంద్ర ప్రసాద్,తాటిపాముల నరేష్,దామెర విజయ్,దాసరి అలేఖ్య,అటెండర్ ఇరుగురాల శ్రీనివాస్,స్వీపర్ నీలి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# టోల్‌గేట్ సమీప ఫుడ్ కోర్టులో నకిలీ టాటా చాయిపత్తి స్వాధీనం

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అప్రమత్తత....

బ్లూ కోట్ పోలీసుల చాకచక్యంతో నకిలీ చాయిపత్తి గుట్టురట్టు....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా మందమర్రి టోల్‌గేట్ సమీపంలోని ఓ ఫుడ్ కోర్టులో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో టాటా బ్రాండ్ పేరుతో విక్రయిస్తున్న నకిలీ చాయిపత్తి ప్యాకెట్లను శుక్రవారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో బ్లూ కోట్ సిబ్బంది రాజేందర్,సురేందర్ సంయుక్తంగా చేపట్టిన తనిఖీల్లో ఈ నకిలీ ఉత్పత్తులు వెలుగులోకి వచ్చాయి.అసలైన టాటా చాయిపత్తి పేరుతో వినియోగదారులను మోసం చేసేలా నకిలీ ప్యాకెట్లను విక్రయానికి ఉంచినట్లు అధికారులు గుర్తించారు.అధికారులు వెంటనే నకిలీ చాయిపత్తి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని,ఫుడ్ కోర్టు నిర్వాహకుల నుండి వివరాలు సేకరించారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి,నకిలీ ఉత్పత్తుల విక్రయానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతు వినియోగదారులు బ్రాండెడ్ ఆహార ఉత్పత్తులను కొనుగోలు చేసే సమయంలో ప్యాకింగ్,తయారీ తేదీ,గడువు తేదీ,ఎం ఆర్ పి,నాణ్యత ప్రమాణాల గుర్తులను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.నకిలీ ఉత్పత్తులపై సమాచారం ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఫుడ్ భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్ బృందం,బ్లూ కోట్ పోలీసుల చర్యలను స్థానికులు అభినందించారు.

# హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్ఐగా పదోన్నతి.. అభినందించిన సీపీ రష్మీ పెరుమాళ్



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 17:సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో హెడ్ కానిస్టేబుల్ హోదా నుంచి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)గా పదోన్నతి పొందిన నలుగురు పోలీసు అధికారులను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి, పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు.హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహించిన జి. మొగిలి నాయక్, బి. రాములు, కె. సంజీవ్ రెడ్డి, బి. జనార్ధన్‌లు ఏఎస్ఐలుగా పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా సీపీ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో పదోన్నతి అనేది హోదా పెరగడమే కాకుండా బాధ్యతలు కూడా పెరుగుతాయని అన్నారు. ప్రజాసేవే లక్ష్యంగా రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. క్రమశిక్షణ, బాధ్యత, విధుల పట్ల నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ పోలీస్ శాఖలో తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. పెరిగిన బాధ్యతలకు అనుగుణంగా ప్రజలకు మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందించాలని పదోన్నతి పొందిన అధికారులకు సూచించారు.

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రధాన కూడళ్లను పరిశీలించిన డీసీపీ

రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించడమే ప్రధాన లక్ష్యం...డీసీపీ ఎ భాస్కర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణంలోని ఐబీ,బెల్లంపల్లి చౌరస్తా,లక్ష్మీ థియేటర్ చౌరస్తా తదితర ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు,ట్రాఫిక్ సమస్యల నివారణ,రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు చేపట్టాల్సిన చర్యలపై మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్,మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావు,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ హన్నన్,మేయర్ ధరణి మధు,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య తో పాటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతు కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన మంచిర్యాల నగరంలో ట్రాఫిక్ నియంత్రణ,రహదారి క్రమశిక్షణ నగరాభివృద్ధికి అత్యంత కీలకమని అన్నారు.ప్రధాన రహదారుల ద్వారా వివిధ జిల్లాలు,రాష్ట్రాలకు రాకపోకలు సాగుతుండటంతో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉంటోందని తెలిపారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ ట్రాఫిక్ ఇంజినీరింగ్ నిపుణులతో అధ్యయనం నిర్వహించిన అనంతరం,స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో తొలి విడతలో నాలుగు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సిగ్నల్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు ఫ్రీ లెఫ్ట్‌లు,బొల్లార్డులు,స్టాప్ లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట్ల ప్యాచ్‌వర్క్‌లు,యూ టర్న్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.మంచిర్యాలలో కొన్ని కూడళ్లు ఐదు,ఆరు రహదారులు కలిసే ప్రాంతాలుగా ఉండటంతో ప్రత్యేక ప్రణాళికతో ట్రాఫిక్ నిర్వహణ చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి మేయర్,డిప్యూటీ మేయర్‌తో పాటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.ట్రాఫిక్ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తు అవసరమైన మార్పులు,మెరుగులు చేపడతామని తెలిపారు.ప్రజలుట్రాఫిక్ నియమాలు మీ భద్రత కోసమే అని,సిగ్నల్స్‌ను ఉల్లంఘించడం,నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల మీకే కాకుండా ఇతర రహదారి వినియోగదారుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని సూచించారు.అందరు తప్పనిసరిగా ట్రాఫిక్ సిగ్నల్స్,రహదారి నియమాలను పాటించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కేటీఆర్ వినతితో "సర్ గడువు" పొడిగింపు స్వాగతార్హం. - ప్రతి ఓటర్ గడువులోగా వివరాలను ధ్రువీకరించుకోవాలి.

– బిఆర్ఎస్ తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి పంజుగుల శ్రీశైల రెడ్డి.

– పెద్దేముల్‌లో సర్ ఎన్యుమరేషన్ ప్రక్రియపై సమీక్ష.



లోకల్ గైడ్/తాండూర్: బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వినతితో సర్ గడువు పొడగింపు స్వాగతార్హం అని బిఆర్ఎస్ తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి పంజుగుల శ్రీశైల్ రెడ్డి అన్నారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎన్యుమరేషన్ ప్రక్రియను సమీక్షించారు. బిఎల్ఓలు, బిఎల్ఏలు, అధికారులతో సమావేశమై ఫామ్–6, 7, 8 వినియోగం, బోగస్ ఓట్ల తొలగింపు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు నమోదు అంశాలపై చర్చించారు.అనంతరం తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌ను కలిసి మండలంలో సర్ పురోగతిపై చర్చించారు. పెద్దేముల్ మండలంలో సుమారు 70 శాతం ఎన్యుమరేషన్ పూర్తైందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీశైల్ రెడ్డి మాట్లాడుతూ, బీఆరెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తితో కేంద్ర ఎన్నికల సంఘం సర్ గడువును జూలై 24 నుంచి ఆగస్టు 3 వరకు పొడిగించడం స్వాగతించదగ్గ నిర్ణయమన్నారు. ప్రతి అర్హ ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని, బోగస్ ఓట్లకు తావులేకుండా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రమేష్, మాజీ సర్పంచ్ పి. జనార్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ డివై నరసింహులు, పెద్దేముల్ మండల ఉపసర్పంచ్ల సంఘం అధ్యక్షులు డివై ప్రసాద్, పెద్దేముల మండల ప్రధాన కార్యదర్శి రంగయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి వెంకట్, మండల సీనియర్ నాయకులు యాదయ్య. శిబ్లీ, చందర్ నాయక్, శ్రీనివాస్, పూర్షప్ప రాంచేంద్రీ తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం



లోకల్ గైడ్/తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు కౌన్సిలర్ భర్త నార శ్రీకాంత్ ధ్వజమెత్తారు. శుక్రవారం తాండూర్ పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నారా శ్రీకాంత్ మాట్లాడుతూ...బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేపై గానీ, చైర్ పర్సన్ పైన గాని వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని అన్నారు. మాట్లాడే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీకు ఉందా శ్రీనివాస్ రెడ్డి?" అని వ్యాఖ్యానించారు. అంతే కాకుండా ముందు నీ స్థాయి ఏంటో తెలుసుకోవాలని చురకలంటించారు.గతంలో ఎమ్మెల్సీగా గెలిచింది కాంగ్రెస్ పార్టీ నుంచే అనే విషయం మర్చిపోవద్దని గుర్తు చేశారు. రాజకీయంలో విమర్శలు సహజం కానీ వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకోవడం మంచిది కాదని,హద్దుల్లో ఉండాలని సూచించారు. ఆధారాలు లేకుండా, అదుపు లేకుండా మాట్లాడితే ప్రజలు సహించరని, అలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో కౌన్సిలర్ నారా శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ అబీబ్ లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని పొదుపు చేయండి.. భావితరాల భవిష్యత్తును కాపాడండి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం

భూగర్భ జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్.



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 17 "వర్షపు నీటిని పొదుపు చేద్దాం.. భావితరాల భవిష్యత్తును కాపాడుదాం" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ప్రతి విద్యార్థి తన నిత్య జీవితంలో నీటిని పొదుపుగా వినియోగించాలని, అవసరమైనంత నీటినే ఉపయోగించాలని, వాడకం అనంతరం నల్లాలను తప్పనిసరిగా బిగించి నీటి వృథాను నివారించాలని సూచించారు. వర్షపు నీటిని ఒడిసి పట్టి భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. నీటి సంరక్షణపై విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, సమాజంలో అవగాహన కల్పించి భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.అనంతరం గతంలో ఐసీఐసీఐ బ్యాంకు సహకారంతో ఏర్పాటు చేసిన భూగర్భ జల సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించి, దాని నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి పాండు, మున్సిపాలిటీ మేనేజర్ ఆంజనేయులు, కౌన్సిలర్ భాగ్యమ్మ రఘు, ఎనముల రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సులోచనమ్మ..ప్రజలకు మీరు అందించిన సేవలు మరువలేమమ్మ

ఏఎన్ఎం సులోచన సేవలు అమోఘం

కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్

బదిలీపై వెళ్లిన ఏఎన్ఎం సులోచనకు ఘన సత్కారం



కొత్తూర్ జులై 17 ( లోకల్ గైడ్)విధినిర్వహణలో ఆరోగ్య ఉప కేంద్రంలో వచ్చిన ప్రజలకు, వైద్య పరంగా వచ్చిన రోగులకు మీరు అందించిన సేవలు ఎప్పటికి మరిచిపోలేనివని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్ గౌడ్ పేర్కొన్నారు. కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఏఎన్ఎంగా 16 సంవత్సరాలు విశిష్ట సేవలు అందించిన సులోచన సరూర్ నగర్ ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఆమెను ఘనంగా సత్కారం చేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ.. కొత్తూరు పట్టణవాసుల ఆరోగ్య సంరక్షణకు ఆమె నిరంతరంగా చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు.గర్భిణీలు, బాలింతలు,చిన్నారులకు ఏఎన్ఎం మెరుగైన సేవలు అందించినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఏఎన్ఎం సులోచన సేవలు అమోఘం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,కర్రోళ్ల లక్ష్మయ్య, చిలకమర్తి నరసింహ,అంగన్వాడి టీచర్ ఇందిర,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో పీజీటీ (ఫిజిక్స్) పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 17: సిద్దిపేట జిల్లాలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న పీజీటీ--భౌతిక శాస్త్రం (ఫిజిక్స్) ఔట్‌సోర్సింగ్ బోధనా పోస్టు భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ వెల్లడించింది.అర్హత కలిగిన అభ్యర్థులు తమ తాజా బయోడేటా (రెజ్యూమే), విద్యార్హతలు, అనుభవం, ఇతర సంబంధిత ధ్రువపత్రాల ప్రతులతో కలిసి జూలై 20 నుంచి 23 వరకు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.దరఖాస్తు చేసిన అర్హులైన అభ్యర్థులకు జూలై 24న సిద్దిపేటలోని తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్/జూనియర్ కళాశాల (బాలికల–1)లో డెమో, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ సూచించింది.

## జూలై 31లోగా రేషన్ కార్డుదారులందరూ ఈ-కేవైసీ పూర్తి చేసుకోండి: జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 17: ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నిరంతరాయంగా ఆహార ధాన్యాల పంపిణీ కొనసాగించేందుకు రేషన్ కార్డుదారులందరూ జూలై 31లోగా ఈ–కేవైసీ (వ–ఖ్జ) తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ సూచించారు.జిల్లాలో మొత్తం 10,47,075 మంది లబ్ధిదారులు ఉండగా, ఇప్పటివరకు 8,48,446 మంది ఈ–కేవైసీ పూర్తి చేశారని, దీంతో జిల్లాలో 81.03 శాతం ఈ–కేవైసీ పూర్తయిందని తెలిపారు.కొన్ని రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యులలో ఒకరు లేదా ఇద్దరు మాత్రమే ఈ–కేవైసీ పూర్తి చేయగా, మిగిలిన సభ్యులు ఇంకా పూర్తి చేయలేదని గుర్తించినట్లు వెల్లడించారు. అలాంటి కుటుంబాల వివరాలను క్షేత్రస్థాయి సిబ్బందికి అందజేసి, సంబంధిత అధికారులు, చౌక ధరల దుకాణాల డీలర్లు, సిబ్బంది వారిని సంప్రదించి ఈ–కేవైసీ పూర్తి చేయించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఇంకా ఈ–కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు తమ సమీప చౌక ధరల దుకాణాన్ని సంప్రదించి వెంటనే ప్రక్రియ పూర్తి చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి తనూజ విజ్ఞప్తి చేశారు.

## గంధంపల్లి గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు....

...సర్పంచ్ భూక్యా ప్రవీణ్



లోకల్ గైడ్ మహబూబాబాద్ ఎన్ ఆర్ఈజీఎస్ నిధులతో రూ.10 లక్షల సీసీ రోడ్లకు శ్రీకారం..

బయ్యారం మండలం గంధంపల్లి -కొత్తపేట గ్రామంలో 2వ వార్డులో రూ.10 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ ప్రజాప్రతినిధులు, వార్డు ప్రజలు, కాంగ్రెస్ నాయకులు కలిసి కొబ్బరికాయ కొట్టి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్షాకాలంలో బురద సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అలాగే, గ్రామాభివృద్ధే లక్ష్యంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు యాకయ్య, గ్రంథాలయం చైర్మన్ గట్టు శ్రీనివాస్, గ్రామ సెక్రెటరీ రఘువీర్, బుర్ర శంకర్, రాంబాబు, సీక్యా, రామాచారి, సురేష్, ప్రవీణ్, మహేష్, విజయ్, సర్వయ్య, వీరేష్, తదితరులు పాల్గొన్నారు

## పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్. ఖమ్మంజాబితా ఖరారైన వెంటనే రుణాలు మంజూరు చేసి, లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులు కొనుగోలు చేయాలిఇందిరా మహిళా డెయిరీ పథకంలో పరిపాలనా వ్యయాలను నియంత్రించాలిపాడి పశువుల కొనుగోలుకు ఎస్ఓపీ ఖరారు చేసి ప్రతి మండలంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలిఖమ్మం,ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలులో పరిపాలనా వ్యయాలను నియంత్రిస్తూ, నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా ఖరారైన వెంటనే సంబంధిత కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రుణాలు మంజూరైన వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని సూచించారు.పాడి పశువుల కొనుగోలు ప్రక్రియలో లబ్ధిదారుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని, లబ్ధిదారులు పరిశీలించి ఆమోదించిన పశువులనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు బృందంలో లబ్ధిదారులతో పాటు అనుభవజ్ఞులైన పశువైద్యులు, సంబంధిత అధికారులు మాత్రమే పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి వారం 25 మంది లబ్ధిదారులకు మొత్తం 50 పాడి పశువులను కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, అదే సమయంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.పరిపాలనా వ్యయాలను నియంత్రించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, సాధారణ పశువుల కొనుగోళ్లకు అమలు చేస్తున్న పరిపాలనా వ్యయ విధానాన్నే ఇందిరా మహిళా డెయిరీ పథకం పశువుల కొనుగోలులోనూ అనుసరించాలని, పరిపాలనా వ్యయాలకు ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించి నిర్ణీత పరిమితికి మించి ఖర్చు చేయరాదని స్పష్టం చేశారు.లబ్ధిదారులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లోనే పాడి పశువుల కొనుగోలు తేదీలు, కొనుగోలు విధానం, లబ్ధిదారుల ాధ్యతలు, అనుసరించాల్సిన నిబంధన లపై సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను పూర్తిగా నిబంధనల మేరకు నిర్వహించేందుకు ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ని తక్షణమే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ కొనుగోలు ప్రక్రియలో నాణ్యత, పారదర్శకత, ప్రభుత్వ మార్గదర్శకాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.డి. ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, ఎంపీడీవోలు, ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 10 జైల్ భరోను జయప్రదం చేయండి సీఐటీయూ ఖమ్మం జిల్లా కోశాధికారి చలమాల విటల్



ఖమ్మం జిల్లా, కారేపల్లి(సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 17 :29 కార్మిక చట్టాల రద్దు, నాలుగు లేబర్ కోడ్ ల అమలును నిరసిస్తూ ఆగస్టు 10 న దేశవ్యాప్తంగా జరగనున్న జైల్ భరో ను జయప్రదం చేయాలని సిఐటియు ఖమ్మం జిల్లా కోశాధికారి చలమాల విటల్ పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ ) సింగరేణి మండల జనరల్ బాడీ మండల అధ్యక్షులు ఎస్కె హుస్సేన్ అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ వందల సంవత్సరాలుగా భారతదేశ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేయడం కార్మికులను కార్పొరేట్ పెట్టుబడిదారుల దోపిడీకి వదిలేయడమేనని, కార్మికుల కున్న హక్కులను, చట్టాలను కాలరాయడమేనని ఇది ముమ్మాటికి కార్పొరేట్ శక్తుల సేవకే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉన్నదని ఆ విషయాన్ని ఎర్రకోట మీది నుంచే దేశ ప్రధాని ప్రకటించారని అందుకు అనుగుణంగానే కార్మిక చట్టాలను రద్దు చేసిందని అందులో భాగంగానే రైతు నల్ల చట్టాలను తేవడం రైతుల పోరుకు తల వంచి రద్దు చేయడం రద్దు చేసినట్లు నటిస్తూ దొడ్డిదారిన విద్యుత్ చట్టం తీసుకురావడం మరియు కనీస మద్దతు ధర చట్టం ప్రధాని హామీ ఇచ్చి చేయకపోవడం దుర్మార్గమని, గ్రామీణ పేదలకు ఉపాధి చూపించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చి కీలకమైన నిధుల కేటాయింపులో రాష్ట్రాల వాటాలు పెంచి నిర్వీర్యం చేసూస్తున్నదని ఈ కారణంగా కార్మికులు, రైతులు,వ్యవసాయ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని దీనిని తిప్పికొట్టేందుకు ఆగస్టు పది న జరిగే జైల్ భరో ద్వారా ఐక్యతను చాటాలని కార్మిక కర్షక శక్తిని ప్రభుత్వానికి చూపాలని పేర్కొన్నారు. ఈ ఈ సమావేశంలో సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కే నరేంద్ర, సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల రాములు, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మండల కార్యదర్శి ఎస్ నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు బోళ్ల కొమరయ్య, కోశాధికారి శీను,సుక్య, వట్టం సత్యం, కే లోతు మురళి, బానోతు మోతి, శంకర్,బ్రహ్మం, యాదగిరి, పాలిక తిరపయ్య, పాపియా, రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు విస్తరణలో ప్రజలకు నష్టం ఉండదు


గంగారంలో బాధితులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ చర్చ



శేరిలింగంపల్లి, జూలై 17 (లోకల్ గైడ్): గంగారం గ్రామంలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్ణయం తీసుకుంటామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు.శుక్రవారం ఉదయం గంగారం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయస్వామి దేవాలయం, శ్రీ పోచమ్మతల్లి అమ్మవారి దేవాలయం సమీపంలో రోడ్డు విస్తరణ అంశంపై బాధిత కుటుంబాలు, గ్రామ పెద్దలు, స్థానికులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణ కారణంగా ఎదురయ్యే ఇబ్బందులను బాధితులు వారి దృష్టికి తీసుకెళ్లగా, ప్రతి అంశాన్ని ఓర్పుగా విని చర్చించారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ, జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులతో పాటు ప్రజల హక్కులు, ప్రయోజనాలు కూడా సమానంగా పరిరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. రోడ్డు విస్తరణలో బాధితులకు ఎలాంటి అన్యాయం జరగకుండా, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకునేలా అధికారులతో చర్చించి తగిన చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు.ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొంతి శేఖర్ ముదిరాజ్, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మై భారత్ -- విక్షత్ భారత్ రిజిస్ట్రేషన్ డ్రైవ్' పోస్టర్‌ను విడుదల

వికారాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ దీపక్ తివారీ



లోకల్ గైడ్, వికారాబాద్ :కలెక్టరేట్‌లో బుధవారం 'మై భారత్ -- విక్షత్ భారత్ ఇంటెన్సివ్ యూత్ రిజిస్ట్రేషన్ ఒ అవేర్‌నెస్ డ్రైవ్' పోస్టర్‌ను అధికారికంగా ప్రారంభించారు.అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీ వెంకట చారి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డిఓ) శ్రీ వాసు చంద్ర, ట్రైనీ కలెక్టర్ శ్రీ సచిన్ బసవరాజ్ గట్టు, వికారాబాద్ జిల్లా 'మై భారత్' డిప్యూటీ డైరెక్టర్ శ్రీమతి స్నేహల్ బసుత్కర్, మరియు 'మై భారత్' సిబ్బంది సభ్యుడు శ్రీ శ్రీశైలం యాదవ్ సమక్షంలో ఈ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లా యువత 'మై భారత్' పోర్టల్‌లో నమోదు చేసుకుని, దేశ నిర్మాణం, స్వచ్ఛంద సేవ, నైపుణ్యాభివృద్ధి, మరియు యువత భాగస్వామ్య కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. 'విక్షత్ భారత్' దార్శనికతకు దోహదపడే అర్థవంతమైన అవకాశాలతో యువతను అనుసంధానించడమే ఈ రిజిస్ట్రేషన్ డ్రైవ్ లక్ష్యమని ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా నమోదు మరియు అవగాహన కార్యక్రమాన్ని ఘన విజయం సాధించేందుకు విద్యాసంస్థలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద కార్యకర్తలు తమ మద్దతును అందించాలని అధికారులు ప్రోత్సహించారు.

## ఉద్యోగులకు నగదు రహిత వైద్యం

## తెలంగాణలో నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం ప్రారంభం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 17:రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం (చీవష జుఎజూశ్రీశీఎవవం ఎముశ్రీష్ట్ర ూఎష్ట్రవఎవ)ను శుక్రవారం ప్రారంభించింది. సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పథకాన్ని ప్రారంభించారు.ఈ పథకం ద్వారా సుమారు 8 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లు, వారిపై ఆధారపడిన 29.80 లక్షల మంది కుటుంబ సభ్యులు ప్రయోజనం పొందనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 886 ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో పూర్తిస్థాయి నగదు రహిత వైద్య సేవలు అందించనున్నారు. ప్యాకేజీల ప్రకారం 1,816 రకాల చికిత్సలు, శస్త్రచికిత్సలు ఈ పథకం పరిధిలోకి రానున్నాయి.గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.10 వేల కోట్ల వైద్య బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం నెలకు రూ.2 వేల కోట్ల చొప్పున విడుదల చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పథకం అమలులో పారదర్శకత కోసం ప్రభుత్వ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఉద్యోగుల ఆరోగ్యం, వారి కుటుంబాల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యోగులపై ఆర్థిక భారం పడకుండా మానవీయ దృక్పథంతో ఈ పథకాన్ని రూపొందించామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంలో ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## దాహం తీర్చమంటే కార్యదర్శి బెదిరింపులు
## కొల్పూర్ లో తాగు నీటి కష్టాలు..
## పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి.




నారాయణపేట జూలై 17:మాగనూరు మండలం లోని కొల్పూర్ గ్రామ పంచాయ తీ లో గత మూడు రోజులుగా త్రాగు నీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే దాహం తీర్చాలని కోరిన గ్రామస్థుడిని కార్యదర్శి బెదిరింపులకు గురిచేశాడు.మూడు రోజుల పాటు మంచినీరు రాక పోవడం తో శుక్రవారం ఉదయం గ్రామస్థుడు కెవి నరసింహ పంచాయతీ కార్యదర్శి భాస్కర్ కు ఫోన్ చేసి గత మూడు రోజుల నుండి త్రాగు నీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రజల దాహం తీర్చాలని కోరగా కార్యదర్శి బదులిస్తూ నీటి సమస్య ఉందని నాకు కాదు చెప్పేది సర్పంచ్ కు చెప్పాల కదా అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చాడనికెవి నరసింహ తెలిపారు. మీరు కార్యదర్శి కదా మీకు సమస్య లు చెప్పరాద అని గట్టిగా అనడంతో కార్యదర్శి తిరకాసు మాటలు ఆడోద్దు అని ఆగ్రహం వ్యక్తం చేశాడు, ఈ సందర్భంగా కెవి నర్సింహా మాట్లాడుతు పంచాయతీ కార్యదర్శి కి గత మూడు రోజులు గా నీటి సమస్య ఉంటే అది కార్యదర్శికి అనవసరం అయినా సమస్య లాగా కనబడుతుందనీ భాస్కర్ కాకుండ వారి బంధువు వేరే జీపీ కార్యదర్శి నుండి అనేక దుష్ప్రచారాలు మాట్లాడించి బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపాడు. అంటే నేటి నుండి తెలంగాణ రాష్ట్రములో ఉండే ఏ గ్రామ పంచాయతీ ప్రజలు అయినా సరే సమస్య ఉంటే గ్రామ పంచాయతీ కార్యదర్శ లను అడగరాదు అని కొల్పూర్ గ్రామ పంచాయతీ ప్రజలు అంటున్నారు. అయితే దీని పై ఉన్నత అధికారులకు రెండు మార్లు ఫోన్ చేసిన ఎత్తక పోవడం మరో విడ్డురం అని వాపోయారు.అధికారులు స్పందించి వెంటనే నీటి సమస్య తీర్చాలి అని కొల్పూర్ గ్రామస్తులు కోరుతున్నారు.

## పేట జిల్లా కోర్టులో
## మూడో రోజు కొనసాగిన విధుల బహిష్కరణ



నారాయణపేట జూలై 17:న్యాయవాది ఉండేకొడ్ నీరజ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ నారాయణపేట జిల్లా కోర్టులో బార్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వరుసగా మూడో రోజు న్యాయవాదులు కోర్టు విధులనుబహిష్కరించారు.సంబంధించిన నిదితులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్సై,సి ఐ లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశా రు.ఈ విషయంలో జిల్లా ఎస్పీని కలిసి విన్నవించినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవని అన్నా రు.చర్యలు తీసుకోక పోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్,న్యాయవాదులు పాల్గొన్నారు.లల

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో
## సౌకర్యాలు మెరుగుపరచాలి ఐద్వా వ్యకాస బృందం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 17 : వైరా నియోజకవర్గ సింగరేణి మండలంలోని మాణిక్యారం , కోమట్లగూడెం గాంధీనగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో సర్వే నిర్వహించి విద్యార్థులతో మాట్లాడుతూ, సమస్యలు తెలుసుకుంటున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) తెలంగాణ వ్యవసాయ కార్మిక బృందం. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ , తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు , ప్రజాసంఘంల నాయకులు ,కేశగాని ఉపేందర్ , యనమనగండ్ల రవి ,కొండబోయిన ఉమావతి ,కరపటి సీతమ్మ , నీలిమ ,సరూప ,జ్యోతి ,కలమ్, మల్లమ్మ ,అరుణ ,విజయ ,శాంతమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో సౌకర్యాలు మెరుగుపరచాలి

ఐద్వా వ్యకాస బృందం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 17 : వైరా నియోజకవర్గ సింగరేణి మండలంలోని మాణిక్యారం , కోమట్లగూడెం గాంధీనగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ లో సర్వే నిర్వహించి విద్యార్థులతో మాట్లాడుతూ, సమస్యలు తెలుసుకుంటున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) తెలంగాణ వ్యవసాయ కార్మిక బృందం. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ , తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు , ప్రజాసంఘంల నాయకులు ,కేశగాని ఉపేందర్ , యనమనగండ్ల రవి ,కొండబోయిన ఉమావతి ,కరపటి సీతమ్మ , నీలిమ ,సరూప ,జ్యోతి ,కలమ్, మల్లమ్మ ,అరుణ ,విజయ ,శాంతమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి డాక్టర్ వివేక్ వెంకట స్వామి తో
## సమావేశం నిర్వహించిన వడ్డెర సంఘం నాయకులు



కుత్బుల్లాపూర్ జులై 17 (లోకల్ గైడ్ ప్రతినిధి)మంత్రి డాక్టర్ వివేక్ వెంకట స్వామి తో సమావేశం నిర్వహించిన వడ్డెర సంఘం నాయకులు వారికి మంత్రి ఉద్యోగ పరంగా విద్యాపరంగా జర్మన్ లో ఉద్యోగ కల్పించుట కొరకు జర్మన్ లాంగ్వేజ్ నేర్పించి వారు అక్కడికి వెళ్ళటానికి 50% సబ్సిడీ వీసాకు కానివ్వండి ఫ్లైట్ టికెట్ కానివ్వండి అక్కడ అకామిడేషన్లో కాల్ ఇవ్వండి ప్రభుత్వం కల్పిస్తుంది అని సంఘం నాయకులు మంత్రికివివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం తెలంగాణ (గన్ను దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ట్రస్ట్ వైస్ చైర్మన్ ఎత్తరి అంతయ్య వడ్డెర సంఘం ముఖ్య సలహాదారుడు ట్రస్ట్ డైరెక్టర్ ఓర్సు కృష్ణయ్య సంఘం నాయకులు ట్రస్టు డైరెక్టర్లు రంగస్వామి నారాయణ చంద్రయ్య తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు

## దండు మైలారం లో 4 ఎకరాల గ్రామ కంట భూమి ఆక్రమణ

**అధికారులను అడ్డం పెట్టుకొని 20 కోట్ల విలువ చేసే భూమి రికార్డుల మార్పు**

**పేదలకు పంచాలంటూ గ్రామ సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్ రోడ్డుపై నిరసన**



ఇబ్రహీంపట్నం జూలై 17( లోకల్ గైడ్ )ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దండుమైలారం గ్రామంలో సుమారు 4 ఎకరాల గ్రామకంఠ భూమి ఆక్రమణకు గురైందని ఆరోపిస్తూ.. ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని భూమిలేని పేదలకు ఇండ్ల స్థలాలుగా పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ సర్పంచ్ ఇదులకంటి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రధాన రహదారిపై బైటయించి రాస్తారోకో నిర్వహించారు. సుమారు రూ.20 కోట్ల విలువైన ఈ భూమి అక్రమంగా ఆక్రమించబడిందని ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరేష్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తాండూరి జనార్దన్ రెడ్డి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న గ్రామకంఠ భూమిని అక్రమంగా తన పేరుపై మార్చుకున్నారని ఆరోపించారు. గ్రామకంఠ భూములు పేదలకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించాల్సి ఉండగా, ఒకే వ్యక్తి పేరుపై 9,874 గజాలు ఎలా నమోదైందని ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రభుత్వ రికార్డుల ప్రకారం సంబంధిత వ్యక్తి పేరుపై 194 గజాలు మాత్రమే ఉండాల్సి ఉండగా, అప్పటి పంచాయతీ కార్యదర్శితో కుమ్మక్కై రికార్డులను ట్యాంపరింగ్ చేసి 9,874 గజాలుగా నమోదు చేయించుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలో వందలాది నిరుపేద కుటుంబాలకు ఇప్పటికీ సొంత ఇంటి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ, గ్రామకంఠ భూములను వారికి కేటాయించడంలో అధికారుల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు తహసీల్దార్, రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో నిరసనకు దిగాల్సి వచ్చిందన్నారు. గ్రామకంఠ భూములపై జరిగిన అక్రమాలను వెంటనే విచారించి, ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఈ వ్యవహారంలో అధికారులు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామకంఠ భూములను పేదలకు కేటాయించాలని గ్రామస్తులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రాస్తారోకో కారణంగా ఇబ్రహీంపట్నం విజయవాడ ప్రధాన రహదారిపై కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నిరసనకారులతో చర్చించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ లో మొక్కలు నాటిన చిట్టి చేతులు



లోకల్ గైడ్ : ఖమ్మంనేడు చెట్టు నాటుదాం ..రేపటి కోసం పచ్చని భవిష్యత్తుని నిర్మిద్దాం..!!అంటూ నినదించిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు.ఆనంద ఉత్సవాలతో వన మహోత్సవ సంబురం ఆకట్టుకున్న చిన్నారుల వనమహోత్సవ చైతన్య ర్యాలీహాజరైన కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారి రాధిక- ఖమ్మం స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆవరణం శుక్రవారం చిట్టి చేతుల వన మహోత్సవ సంబరంలో మురిసిపోయింది. చిన్నారులు వనమహోత్సవ వేడుకను ఆనందోత్సవాలతో నిర్వహించారు. పాఠశాల చిన్నారులు పాఠశాల మైదానంలో, రహదారులకు ఇరువైపులా పలు రకాల మొక్కలను నాటారు. నీడనిచ్చే మొక్కలు, పండ్ల మొక్కలు, అందంగా పూలతో ఉండే మొక్కలు, తదితర వివిధ రకాల మొక్కలను నగరంలోని వేరువేరు ప్రాంతాలలో నాటారు. మొక్కలతో నగరంలో పాఠశాల విద్యార్థులు వనమహోత్సవ చైతన్య ర్యాలీ నిర్వహించారు. పాఠశాల నుంచి ప్రారంభమైన విద్యార్థులు ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారుల గుండా నిర్వహించి ప్రజలను వనమహోత్సవం గురించి చైతన్యపరిచారు. పాఠశాలలో మొక్కల ప్రయోజనాలను వివరిస్తూ ఇద్దరు విద్యార్థులు ప్రదర్శించిన లఘు నాటిక అందరిని ఆలోచింపజేసింది. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య వనమహోత్సవ ర్యాలీని ప్రారంభించగా ఖమ్మం కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ హార్టికల్చర్ అధికారిని రాధిక మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సంకల్పంతో నిర్వహించాలని కోరారు. మొక్కలు పెంచడం ద్వారా మనకు దీర్ఘకాలంగా ప్రాణవాయువు లభిస్తుందని పేర్కొన్నారు. స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు వనమహోత్సవాన్ని వేడుకోగా నిర్వహించడం ద్వారా ఇతర పాఠశాలల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం సామాజిక బాధ్యతతో నిర్వహిస్తున్నామని, ఈ ప్రాంతంలోని పెరిగిన చెట్లు తమ పాఠశాల విద్యార్థులు గతంలో నాటిన మొక్కల వల్లనే ప్రయోజనం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తమ ఇంటి ముందు తమ పుట్టినరోజున తప్పనిసరిగా మొక్కలు నాటి పెంచాలని కోరారు. అనంతరం విద్యార్థులందరికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

సాయి కీర్తన్ రెడ్డి లెగసి ట్రస్ట్ నిర్వహణలో మందుల పంపిణీ




ఇబ్రహీంపట్నం జూలై 17( లోకల్ గైడ్) సాయి కీర్తన్ రెడ్డి లెగసి ట్రస్ట్ నిర్వహణలో బి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయి కీర్తన్ రెడ్డి 25వ జన్మదిన స్మారక సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరగూడ గ్రామపంచాయతీ వద్ద నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో భాగంగా సాధారణ వైద్య పరీక్షలు, న్యూరాలజీ, ఆర్థోపెటిక్ వైద్య సేవలు, ఉచిత కంటి పరీక్షలు, స్త్రీల వైద్య ఆరోగ్య సేవలు, పిల్లల వైద్య సేవలు, ఆర్థోపెటిక్ సేవలు అందించారు. అన్ని వైద్య సేవలతో పాటు ఉచితంగా అందరికీ మందులు పంపిణీ చేశారు. వచ్చిన రోగులకు భోజన సదుపాయంతో పాటు వృద్ధులకు చిన్నారులకు న్యూట్రిషన్ పౌడర్ ను అందజేశారు. పయనీర్ ఆసుపత్రి, రష్ కేర్ ఆసుపత్రి, సాధురం కంటి ఆసుపత్రి వైద్యులు తమ సేవలను ఈ వైద్య శిబిరంలో అందించారు. ఈ కార్యక్రమంలో బూడిద నందా రెడ్డి, బూడిద రామ్ రెడ్డి, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, డి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు మడుపు గోపాల్, వెంకటేష్, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉప్పరిగూడ గ్రామ ప్రజలతో పాటు పోచారం, కర్లగూడ, ఎలిమినేడు ఇతర గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## పులుసు మామిడి గ్రామంలో రూ.5 లక్షల రూపాయల
## నిర్మాణ వ్యయంతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం..



లోకల్ గైడ్ న్యూస్ 17 కొందుర్గ్. కొందుర్గ్ మండలంలోని నూతన. గ్రామ పంచాయతీ ఐన పులుసు మామిడి గ్రామంలో నేడు ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నియోజక వర్గం ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ సహాయ సహకారంతో 5 లక్ష్యల రూపాయ ల నిర్మాణ అంచనా వ్యయం తో సి సి రోడ్ నిర్మాణ పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోగురి పురుషోత్తంరెడ్డి మొదలు పెట్టారుఅనంతరం ఆయన మాట్లాడుతూ నియోజక వర్గం లోని ప్రతి గ్రామానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక. శ్రద్ధ తీసుకోనీ పట్టణాలకు దీటుగా గ్రామంలోని అభివృద్ధి చేయడానికి నేడు కట్టుబడి ఉందని ఆయన తెలిపారు పది సంవత్సరాలు అబివృద్ధి కి ఆమెడ దూరంలో ఉన్న మండలంలోని ప్రతి గ్రామానికి నిధుల వరద తెచ్చి ప్రత్యేక అబివృద్ధి చేస్తామని ఆయన స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అంజి రెడ్డి, మాజీ సర్పంచ్ జంగీర్, బోరేగ నరేందర్, రాఘవేంద్ర, బబ్లూ గౌడ్, చంద్రయ్య, ఏఈ మధు, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు..

## జన హృదయ నేతకు జన్మ దిన శుభాకాంక్షలు
## బోయ అశోక్ ...పర్వతపూర్ గ్రామ సర్పంచ్ కొందుర్గ్ మండలం...



లోకల్ గైడ్ న్యూస్ 17 కొందుర్గ్..షాద్ నగర్ నియోజక వర్గం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ప్రజా సంక్షేమ రథ సారధి వలసల పాలమూరు జిల్లా ముద్దుబిడ్డ ప్రముఖ పారిశ్రామిక వేత యువత మార్గ నిర్దేశకులు మన అందరి ఆప్త మిత్రుకు మన పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి అన్న గారు ...నేడు ఆయన జన్మదినం సందర్భంగా అశేష జనం హృదయ. నిలయ సారధి కి మనసారాజన్మదిన శుభాకాంక్షలు! మీ ఈ ప్రత్యేక రోజు ఆనందం మరియు ఆయు ఆరోగ్యాలతో చెరగని చిరునవ్వులతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.కోటి కాంతుల చిరునవ్వులతో, భగవంతుడు మీకు నిండు నూరేళ్ళు జీవితం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ..!మీరు ఆశించిన కలలన్నీ నెరవేరాలని, మీ జీవితం ఎల్లప్పుడూ సంతోషంగా సాగిపోవాలని కోరుకుంటూ.. మీ పుట్టినరోజు మీకు అపారమైన ఆనందాన్ని, అద్భుతమైన జ్ఞాపకాలను తీసుకురావాలని ఆశిస్తున్నాను. రాబోయే సంవత్సరం మీకు అద్భుతమైన అవకాశాలను మరియు విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నాము... మరి మీ నిస్వార్థ. ప్రజా సేవకు మంచి గుర్తింపు ఆ భగవంతుడు కలిగించాలని కోరుకుంటూ మా అందరి మనసారా మరెన్నో జన్మదిన శుభాకాంక్షలు..

## మన తెలంగాణకు
## 8వ ఖేలో ఇండియా గేమ్స్ రావడం ఎంతో గర్వకారణం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 17 (లోకల్ గైడ్ తెలంగాణ )మన రాష్ట్రానికి 8వ ఖేలో ఇండియా గేమ్స్ రావడం ఎంతో ఆనందదాయకమైన విషయం. ఈ సందర్భంగా స్ జిఫ్ జిల్లా సెక్రటరీ కనుకుంట్ల లక్ష్మణ్‌సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్ ఖేలో ఇండియా ఖో-ఖో కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, సుల్తానాబాద్ మండల సజిఫ్ సెక్రటరీ ప్రణయ్, పీడీ వెంకటేష్, సీనియర్ క్రీడాకారుడు ముస్తఫా, ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్జిఫ్ జిల్లా సెక్రటరీ లక్ష్మణ్ మాట్లాడుతూ, మన తెలంగాణకు 8వ ఖేలో ఇండియా గేమ్స్ రావడం ఎంతో గర్వకారణమని, రాష్ట్ర యువతకు ఇది గొప్ప అవకాశమని తెలిపారు. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి మరిన్ని పథకాలు తీసుకురావాలని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడాకారులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ తెలంగాణలో క్రీడల అభివృద్ధికి కలిసి పనిచేస్తామని, మరిన్ని జాతీయ స్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## భూ రీ-సర్వేను సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

సంబంధిత రైతుల సమక్షంలోనే సరిహద్దుల నిర్ధారణ చేయాలి

ప్రజల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేసి పూర్తి అవగాహన కల్పించాలి

తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ-సర్వే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా జిల్లా కలెక్టర్



ఖమ్మం/ తిరుమలాయపాలెం, జూలై- 17:లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న భూ రీ-సర్వే కార్యక్రమాన్ని అధికారులు సమగ్రంగా, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.శనివారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరును పరిశీలిస్తూ రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలు, సమస్యలను ఓర్పుతో విని వాటిపై స్పష్టమైన వివరణ ఇచ్చి నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ప్రతి పట్టాదారు భూమిని సంబంధిత భూ యజమానులు, రైతుల సమక్షంలోనే సర్వే చేసి, సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి భూ వివాదాలు తలెత్తకుండా ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.భూ రీ-సర్వే ప్రక్రియ పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం అధికారుల బాధ్యత అని కలెక్టర్ అన్నారు. గ్రామస్తులు అడిగే ప్రతి సందేహానికి వెంటనే సమాధానం ఇచ్చి వారికి విశ్వాసం కల్పించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ భూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, ఆధునాతన సాంకేతిక ప్రమాణాలతో నాణ్యమైన సర్వే నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రెవెన్యూ, సర్వే శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి భూ రీ-సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రైతులకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి రైతు తన భూమికి సంబంధించి ఖచ్చితమైన రికార్డులు పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం తిరుమలాయపాలెం మండలంలో సీతారామ ప్రాజెక్ట్ లో భాగంగా నిర్మిస్తున్న టన్నెల్ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఇర్రిగేషన్ డిఈ రమేష్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సుధీర్, సర్వే అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు అంకిత భావం, క్రమశిక్షణతో చదవాలి జిల్లా కలెక్టర్ ప్రియాంక.

నారాయణపేట జూలై 17:ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకుసిద్ధమవుతున్నప్పుడు అభ్యర్థులు పూర్తి అంకిత భావం,క్రమశిక్షణతో చదవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని అశోక్ నగర్ కు వెళ్లే మార్గంలో గల లయన్స్ క్లబ్ భవనంలో ఆ క్లబ్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని, వారియర్స్ డిఫెన్స్ అకాడమీ లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఇస్తున్న శిక్షణా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా అక్కడ శిక్షణ పొందుతున్న యువతీ యువకులను ఉద్దేశించి ఆమె మాట్లాడు తూ సుమారు 15 సంవ త్సరాల క్రితం తాను కూడా ఇలాగే ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమయ్యానని తెలిపారు. ఇప్పటికీ ఎంతో మంది ఆసక్తితో చదువుకో వడం చూస్తే చాలా సంతోషంగాఉంటుందన్నారు.శిక్షణ పొందుతున్న వారు గుర్తుంచుకోవాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, రాయబోయేది కేవలం ఒక పరీక్ష మాత్రమే. మనం 10వ తరగతి, ఇంట ర్మీడియట్, డిగ్రీ పరీక్షలు ఎలా రాశామో, ఇదీ అలాం టి మరో పరీక్షగానే భావిం చాలని అన్నారు. అనవ సరంగా ఒత్తిడికి గురికావ ద్దన్నారు.ప్రతి ఒక్కరికి అవసరమైంది ఒక్క సీటు మాత్రమే అని “ఎన్ని పోస్టులకు నోటిఫికేషన్ వచ్చింది?”, “ఎంత మంది పరీక్ష రాస్తున్నారు?”, “పరీక్ష వాయిదా పడుతుంది”, “పరీక్ష జరగదు” వంటి పుకార్లను అస్సలు నమ్మ రాదని తెలిపారు. ప్రభుత్వ పరీక్షలకుసిద్ధమవుతున్నప్పుడు పూర్తి అంకితభా వంతో, క్రమశిక్షణతో చద వాలని ఆమె పునరుద్ఘా టించారు. ఒక్క వారం చదవకుండా వదిలేస్తే, అదే సమయంలో చదవాల్సిన ప్రశ్న పరీక్షలో వచ్చి మార్కు లు కోల్పోయే అవకాశం ఉంటుందనే అనే భావనతో ప్రతిరోజూ చదవాలన్నారు. తాను కూడా అదే విధంగా సిద్ధమయ్యానని, అదే తనకు మంచి ఫలితాన్ని ఇచ్చిందనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ బట్టాడ్,ఆత్మారామ్ ఎడ్కే, లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు రవికుమార్ గౌడ్, శ్రీనివాస్ లాహోటీ, బాలాజీ, జనార్దన్, సచిన్ మంగగ్లీ, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల కొనుగోలు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిబంధనల మేరకు నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

జాబితా ఖరారైన వెంటనే రుణాలు మంజూరు చేసి, లబ్ధిదారుల ఆమోదంతో పాడి పశువులు కొనుగోలు చేయాలిఇందిరా మహిళా డెయిరీ పథకంలో పరిపాలనా వ్యయాలను నియంత్రించాలి

పాడి పశువుల కొనుగోలుకు ఎస్ఓపీ ఖరారు చేసి ప్రతి మండలంలో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి




ఖమ్మం, జూలై - 17:లోకల్ గైడ్ :ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలులో పరిపాలనా వ్యయాలను నియంత్రిస్తూ, నాణ్యత, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా డెయిరీ పథకం అమలుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ లబ్ధిదారుల జాబితా ఖరారైన వెంటనే సంబంధిత కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. రుణాలు మంజూరైన వెంటనే ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను చేపట్టాలని సూచించారు.పాడి పశువుల కొనుగోలు ప్రక్రియలో లబ్ధిదారుల భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని, లబ్ధిదారులు పరిశీలించి ఆమోదించిన పశువులనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు బృందంలో లబ్ధిదారులతో పాటు అనుభవజ్ఞులైన పశువైద్యులు, సంబంధిత అధికారులు మాత్రమే పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి వారం 25 మంది లబ్ధిదారులకు మొత్తం 50 పాడి పశువులను కొనుగోలు చేసే విధంగా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని, అదే సమయంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు.పరిపాలనా వ్యయాలను నియంత్రించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్న కలెక్టర్, సాధారణ పశువుల కొనుగోళ్లకు అమలు చేస్తున్న పరిపాలనా వ్యయ విధానాన్నే ఇందిరా మహిళా డెయిరీ పథకం పశువుల కొనుగోలులోనూ అనుసరించాలని, పరిపాలనా వ్యయాలకు ఒక ప్రామాణిక విధానాన్ని రూపొందించి నిర్ణీత పరిమితికి మించి ఖర్చు చేయరాదని స్పష్టం చేశారు.లబ్ధిదారులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాల్లోనే పాడి పశువుల కొనుగోలు తేదీలు, కొనుగోలు విధానం, లబ్ధిదారుల బాధ్యతలు, అనుసరించాల్సిన నిబంధన లపై సమగ్ర అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను పూర్తిగా నిబంధనల మేరకు నిర్వహించేందుకు ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ)ని తక్షణమే ఖరారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో పాడి పశువుల కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కమిటీ కొనుగోలు ప్రక్రియలో నాణ్యత, పారదర్శకత, ప్రభుత్వ మార్గదర్శకాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎం.డి. ముజాహిద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి.పురంధర్, ఎంపీడీవోలు, ఏపీఎంలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ గుడిలో భోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొన్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

తన జన్మదినం సందర్భంగా సేవాలాల్ మహారాజ్ మరియు జగదంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు మరియు అన్నప్రసాద వితరణ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని మరోసారి చాటిచెప్పిన బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఈరోజు తన జన్మదిన వేడుకలను ఆర్భాటాలకు, ఆడంబరాలకు దూరంగా కొత్తూరు మండలం పుల్చెర్లకుంట తండాలోని శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో గిరిజన బిడ్డల సమక్షంలో అత్యంత నిరాడంబరంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా జగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ వారికి భోగ్ భండార్ నిర్వహించి, సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ముప్పు నుంచి చుట్టుపక్కల ఉన్న పదిహేను గిరిజన గ్రామాలను కాపాడాలని ప్రత్యేక



ప్రార్థనలు చేశారు. ప్రజల ఆరోగ్యం, గిరిజనుల జీవన హక్కు, పర్యావరణ పరిరక్షణ, భావితరాల భవిష్యత్తు కోసం సాగుతున్న ఈ ప్రజా ఉద్యమానికి విజయాన్ని ప్రసాదించాలని దేవతలను వేడుకున్నారు.అనంతరం గిరిజన బిడ్డలతో కలిసి అన్నప్రసాద వితరణ నిర్వహించి, వారితో ఆత్మీయంగా మమేకమయ్యారు.ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. “పుట్టినరోజులు ప్రతి సంవత్సరం వస్తాయి. కానీ ప్రజల ప్రాణాలను, వారి భవిష్యత్తును కాపాడే అవకాశం ప్రతిసారి రాదు. అందుకే నా జన్మదినాన్ని వ్యక్తిగత వేడుకగా కాకుండా గిరిజన సమాజానికి అంకితం చేస్తున్నాను. సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పేరుతో అమాయక ప్రజల ఆరోగ్యం, జీవన హక్కు, భావితరాల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే ఏ నిర్ణయాన్నైనా మేము తీవ్రంగా వ్యతిరేకిస్తాం. ప్రజల పక్షాన చివరి వరకు నిలబడి రాజీలేని పోరాటం కొనసాగిస్తాం.” అని స్పష్టం చేశారు.షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరూ రాజకీయాలకు అతీతంగా ఏకమై గిరిజన బిడ్డలకు అండగా నిలవాలి. ఇది ఒక్క సిద్ధాపూర్ గ్రామ సమస్య కాదు. మొత్తం షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, భావితరాల భవిష్యత్తుకు సంబంధించిన సమస్య. ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి ఏ ప్రభుత్వం లేదా అధికారులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నా ప్రజాస్వామ్యబద్ధంగా, చట్టబద్ధంగా తీవ్రంగా ప్రతిఘటిస్తాం. గిరిజన గ్రామాల మనుగడ కోసం అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రజల హక్కుల కోసం చివరి వరకు పోరాడుతాం.” అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు మాట్లాడుతూ, సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటం కేవలం ఒక గ్రామానికి పరిమితం కాదని, ఇది పదిహేను గిరిజన గ్రామాల ప్రజల మనుగడ కోసం జరుగుతున్న ఉద్యమమని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, ప్రతి కుటుంబం, ప్రతి యువకుడు ఐక్యంగా నిలిచి ప్రజల హక్కులను కాపాడాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ ప్రజా ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, గిరిజన పెద్దలు, యువ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పెద్ద సంఖ్యలో గిరిజన మహిళలు పాల్గొని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.చివరిగా జగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో గిరిజన సమాజానికి ఐకమత్యం, ధైర్యం, శక్తి ప్రసాదించి, సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ ముప్పు నుంచి ప్రజలను కాపాడాలని ప్రార్థిస్తూ కార్యక్రమం ముగిసింది.

## రేషన్ కార్డుదారులు జులై 31 లోగా ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలి.... డిసిఎస్ఓ మల్లికార్జున బాబు

ఖమ్మం, జూలై -17:లోకల్ గైడ్ :జిల్లాలోని రేషన్ కార్డుదారులు రేషన్ కార్డులో నమోదైన ప్రతి కుటుంబ సభ్యులు తమకు కేటాయించిన చౌక ధరల దుకాణానికి వెళ్లి జూలై 31 లోగా బయోమెట్రిక్ ఈ-కేవైసీ పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కొన్ని రేషన్ కార్డులలో ఒకరు లేదా ఇద్దరు సభ్యులు మాత్రమే ఈ-కేవైసీ పూర్తి చేయగా, మిగిలిన వారు ఇంకా ఈ-కేవైసీ చేయించుకోలేదని గుర్తించినట్లు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందేందుకు ప్రతి కుటుంబ సభ్యుడి ఈ-కేవైసీ తప్పనిసరి అని, సందేహాలు ఉంటే సంబంధిత చౌక ధరల దుకాణం లేదా మండల పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని జిల్లా పౌర సరఫరాల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు..

## భూక్య జామ్లా నాయక్ పరామర్శించిన వైరా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ): లోకల్ గైడ్, జులై 17 : గాదెపాడు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య జామ్లా నాయక్ గారిని ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న భూక్య జామ్లు నాయక్ గారిని పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు , కారేపల్లి మండల నాయకులు తలారి దేవ ప్రకాష్ , రేగళ్ల మంగయ్య, కేశగాని ఉపేందర్, ఎండి ఇస్మాయిల్, యనమనగండ్ల రవి , బానోత్ కిషన్ నాయక్, ధరావత్ వినోద్ కుమార్ ,రాచర్ల రణధీర్, పచ్చిపాల యాకేశ్వరరావు ,యేసు రత్నం ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పోలీస్ నిఘా వ్యవస్థ మరింత పటిష్టం ..

నైట్ బీట్ పోలీస్ సిబ్బందికి రిఫ్లెక్టివ్ జాకెట్లు, ఎల్ఈడీ బ్యాటన్స్, ఫైబర్ లాఠీలు అందజేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలో రాత్రి వేళల్లో నేరాల నియంత్రణ, శాం తిభద్రతల పరిరక్షణ, ప్రజలకు సత్వర సహాయం అందించే నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా జిల్లా పోలీసు శాఖ మరో కీలక చర్య చేపట్టింది.నైట్ బీట్ విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి అవసరమైన రిఫ్లెక్టివ్ జాకెట్లు, ఎల్ఈడీ బ్యాటన్స్, ఫైబర్ లాఠీలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రాత్రి వేళల్లో ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో నైట్ బీట్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నేరాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు, చీకటి వీధులు, నిర్మానుష ప్రాంతాలు, కాలనీలు, ప్రధాన కూడళ్లు, జాతీయ మరియు రాష్ట్ర రహదారులపై నిరంతరం అప్రమత్తంగా గస్తీ నిర్వహించాలని ఆదేశించారు.విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది భద్రత కూడా అత్యంత ముఖ్యమని పేర్కొన్న ఎస్పీ, రాత్రి సమయంలో వాహనదారులకు పోలీసులు స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ జాకెట్లు ఉపయోగపడతాయని, దీంతో రోడ్డు ప్రమాదాల అవకాశాలు తగ్గడంతో పాటు విధుల నిర్వహణ మరింత సురక్షితంగా ఉంటుందని తెలిపారు. ఎల్ఈడీ బ్యాటన్స్ ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీలు, అత్యవసర పరిస్థితుల్లో హెచ్చరిక సంకేతాలు ఇవ్వడంలో ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఫైబర్ లాఠీలు శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అవసరమైన సందర్భాల్లో ఆత్మరక్షణకు, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.ప్రతి నైట్ బీట్ అధికారి తన పరిధిలోని కాలనీలు, గ్రామాలు, వ్యాపార సముదాయాలు, ఏటీఎంలు, బ్యాంకులు, బంగారు ఆభరణాల దుకాణాలు, ఒంటరి ఇళ్లు వంటి సున్నిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించిన వెంటనే తనిఖీలు చేపట్టి, అవసరమైతే ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.దొంగతనాలు, చైన్ స్నాచింగ్, వాహనాల చోరీలు, ఇతర ఆస్తి సంబంధిత నేరాలను ముందుగానే అరికట్టేలా గస్తీని మరింత పటిష్టం చేయాలని, ప్రజల్లో భద్రతాభావం పెంపొందేలా పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే మహిళలు, వృద్ధులు, అత్యవసర సహాయం అవసరమైన వారికి వెంటనే స్పందించి పోలీసులపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని తెలిపారు.పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి భద్రత, విధి నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించడం జిల్లా పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న జిల్లా ఎస్పీ, ఆధునిక సాంకేతిక పరికరాలు, భద్రతా సామగ్రిని అందుబాటులోకి తీసుకువచ్చి పోలీసింగ్‌ను మరింత ఆధునికీకరిస్తామని తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించడంలో నైట్ బీట్ వ్యవస్థ అత్యంత కీలకమని, ప్రతి పోలీసు అధికారి బాధ్యతాయుతంగా, అప్రమత్తంగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా విధులు నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐ లు సంతోష్, శ్రీను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన” లోకల్ గైడ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా మేనేజర్ జర్నలిస్ట్ పట్నం ప్రతాప్ శ్రీనివాస్



లోకల్ గైడ్ తెలంగాణ/రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండలం షాద్ నగర్ నియోజకవర్గ బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి మరియు ఫరూక్నగర్ మండల బీజేపీ సీనియర్ నాయకులు ఆలకుంట హనుమంతు “ఈ సందర్బంగా మాట్లాడుతూలి బీజేపీ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో రాజకీయం గా మరిన్ని పదవులు అవరోదించాలి అని, ప్రజా సేవలో మరింత ముందుకెళ్లాలని భగవంతుడిని కోరుకుంటూనట్లు తెలిపారు.

## నీట్‌లో బీసీ గురుకుల విద్యార్థుల ప్రతిభ.. 176 మంది అర్హత







మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 17:- మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ విద్యార్థులు ఈ ఏడాది నీట్-2026 పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించారు. పరీక్షకు హాజరైన 193 మంది విద్యార్థుల్లో 176 మంది అర్హత సాధించారు. గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణుల సంఖ్య పెరగగా, 25 మందికి పైగా విద్యార్థులకు ఎంబీబీఎస్, 70 మందికి పైగా విద్యార్థులకు బీడీఎస్, వెటర్నరీ, హోమియో, ఆయుర్వేద, యునానీ కోర్సుల్లో ప్రవేశాలు లభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.పరీక్షకు హాజరైన 165 మంది బాలికల్లో 154 మంది, 28 మంది బాలురలో 22 మంది అర్హత సాధించారు. బి. హిమణి (490), జి. సుప్రియ (485), ఎం. శివాత్మిక (473), బి. కల్పిత (466), జి. హర్షిణి (450) తదితరులు అత్యధిక మార్కులు సాధించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, పేద బీసీ విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం దిశగా గురుకులాలు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు. నాణ్యమైన విద్య అందిస్తున్న అధ్యాపకులు, సిబ్బందిని అభినందించారు.బీసీ సంక్షేమ శాఖ సలహాదారు వి. హనుమంతరావు మాట్లాడుతూ, పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి రావడంలో బీసీ గురుకులాల పాత్ర ప్రశంసనీయమని అన్నారు. బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి (ఎఫ్ఏసీ), కమిషనర్ బాలమాయదేవి, బీసీ గురుకుల కార్యదర్శి బడుగు సైదులు కూడా విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు.

## రైతుల దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికి భూముల రీ సర్వే.

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. రైతుల దీర్ఘకాలిక భూ సమస్యల పరిష్కారానికే “భూముల రీ సర్వే” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా, శాలిగౌరారం మండలం, వద్దిపాముల గ్రామంలో భూ రీ సర్వే పై ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరయ్యారు.గ్రామంలో కొంతమంది రైతులు బాటలు , దారుల సమస్య ,పట్టాలు లేకపోవడం భూమి ఉన్న కబ్జాలో లేకపోవడం వంటి సమస్యలను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు భూములకు సంబంధించిన రికార్డులను అప్డేట్ చేస్తూ వస్తున్నప్పటికీ నక్ష,టీపన్ వంటి వాటిలో మార్పులు లేకపోవడం, అలాగే కాగితాలపై ఉన్నవారు క్షేత్రస్థాయిలో వారి భూములు తెలియకపోవడం, మోకాపై ఉన్నప్పటికీ సమస్యల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయాలను ప్రభుత్వం గుర్తించి అలాంటి సమస్యలను పరిష్కరించేందుకు భూముల రీ సర్వ్ చేయిస్తున్నట్లు తెలిపారు. భూ రీ సర్వేలో భాగంగా రైతులకు సంబంధించిన ప్రతి కమతాన్ని సర్వే చేయడం జరుగుతుందని, ముందుగా సర్వే ద్వారా గ్రామానికి సంబంధించిన హద్దులను నిర్ణయించడం అనంతరం గ్రామ ఆస్తులను సర్వే చేస్తారని ,అలాగే వ్యవసాయేతర భూములను సర్వే చేస్తారని తెలిపారు.రైతులు, గ్రామస్థుల సమక్షంలో సర్వేయర్ ద్వారా వ్యవసాయ భూములను సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు. పహానిలో ఎవరున్నారో పరిశీలిస్తూ సర్వే చేయడం జరుగుతుందని, అనంతరం ఆ రైతుకు ల్యాండ్ పార్సెల్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, ఒక రైతుకు ఒకే పార్సల్ ఉండాల్సిన అవసరం లేదని, ఒక రైతుకు 3 లేదా 4 ల్యాండ్ పార్సిల్స్ ఉండొచ్చని, వీటన్నిటిని కలిపి భూదార్ నంబర్ కేటాయించడం జరుగుతుందన్నారు.భూదార్ ఆధారంగానే భూముల వివరాలు తెలుసుకోవచ్చని, ఈ నెంబర్ కేటాయింపు అనంతరం గ్రామంలో ముసాయిదా జాబితాను ప్రచురించడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను స్వీకరించి అనంతరం తుది జాబితాను తయారుచేసి ప్రకటించడం జరుగుతుందన్నారు. భూముల రీ సర్వే సందర్భంగా కోర్టు కేసులు, ఎఫ్ఐఆర్ కేసులు ,ఇవన్నీ కూడా ప్రదర్శించి ఎలాంటి సమస్యలు లేవని నిర్ధారించుకున్న తర్వాతే భూముల హద్దులు నిర్ణయించి మ్యాపు నక్ష ఇవ్వడం జరుగుతుందన్నారు .భూముల రీ సర్వే ద్వారా దీర్ఘకాలిక భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, అయితే గ్రామంలోని రైతులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులందరూ సమన్వయంతో ఆలోచించి రిసర్వే త్వరితగతిన పూర్తి చేసుకునేందుకు సహకరించాలని కోరారు. ఈ సర్వే ద్వారా కొత్త సమస్యలు రాకూడదని ఎలాంటి తగాదాలు గ్రామాలలో తలెత్త కూడదని కలెక్టర్ కోరారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ మాధవరావు, సర్పంచు సురేందర్ రెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి .శంకర్ రెడ్డి, ఎంపీడీవో రజిత, తదితరులు ఉన్నారు.

## బేయర్ కంపెనీ వారి నూతన ఆవిష్కరణ "ట్రాన్స్ " మార్కెట్లోకి విడుదల



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : వ్యవసాయ రంగంలో రైతులకి నాణ్యమైన సేవలు అందిస్తున్న ప్రముఖ బహుళజాతి కంపెనీ అయినటువంటి బాయెర్ క్రాప్ సైన్సెస్ ఈరోజు తమ నూతన ప్రోడక్ట్ " ట్రాన్స్ "ని ఖమ్మంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ లోకి విడుదల చేయడం జరిగింది . ట్రాన్స్ ప్రోడక్ట్ గురించి ఆ కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ట్రాన్స్ అనే మందు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ప్రత్తి , మిరప మరియు ఇతర కూరగాయ పంటల్లో వచ్చే రసం పీల్చు పురుగులు అయినటువంటి పచ్చదోమ , పేనుబంక , తెల్లదోమ , పిండినల్లి ని ఎక్కువకాలం సమర్థవంతంగా నియంత్రించి పంట ఏపుగా , ఆరోగ్యవంతంగా పెరగడానికి దోహదపడుతుంది అని తెలియజేసారు . రైతు సోదరులు ఈ ట్రాన్స్ అనే మందుని ఒక ఎకరాకు 220మీ మోతాదులో వాడితే మంచి ఫలితాలు పొందవచ్చని అన్నారు . ఈ కార్యక్రమంలో కంపనీ ప్రతినిధులు మార్కెటింగ్ మేనేజర్ అయినటువంటి విక్రమ్ రెడ్డి , సీసీయం – సందీప్ ఓ భార్గవి మరియు ఉభయ ఖమ్మం జిల్లాల డిస్ట్రిబ్యూటర్ అయినటువంటి పూనుకొల్లు రామబ్రహ్మం మరియు డీలర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ ను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు



ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు గారు, శాసన మండలి సభ్యులు ఏ.వి.ఎన్ రెడ్డి గారు, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ గారు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ ను అత్యాధునిక , మెరుగైన సౌకర్యాలతో పునరాభివృద్ధి చేసి మోడల్ రైల్వే స్టేషన్ గా ప్రారంభించడం పై హర్షం వ్యక్తం చేసిన....బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో అమృత్ భారత్ స్టేషన్ యోజన స్కీమ్ తో 261 రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి చేయగా ఈరోజు 75 అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభిస్తున్న సందర్భంగా 26 కోట్లతో మెరుగైన వసతులు, సరికొత్తగా ఆధునీకరించిన హైటెక్ సిటీ రైల్వే స్టేషన్ ను జాతికి అంకితం ఇస్తూ వర్చువల్ గా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, శాసన మండలి సభ్యులు ఏ.వి.ఎన్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులతో కలిసి పాల్గొన్న ..బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ గారు వికసిత్ భారత్ లక్ష్యం గా దేశాభివృదే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నారని, దేశాభివృద్ధిలో కనెక్టివిటీ అనేది ఒక ముఖ్యమని, గ్రామలలో కనెక్టివిటీ పెంచేందుకు దాదాపు 4 లక్షల కిలోమీటర్లు గ్రామీణ రహదారుల నిర్మించారని, 2014లో 91 వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా ఇప్పుడు 1.46 లక్షల కిలోమీటర్లకు పెరిగాయని, రోజుకు దాదాపు 34 కిలోమీటర్ల రహదారుల నిర్మాణలు జరుగుతున్నాయన్నారు, మెట్రో రైల్ నెట్వర్క్ 248 కిలోమీటర్ల నుంచి 1,095 కిలోమీటర్లకు పెరిగిందని తెలియజేశారు, 164 కి పైగా వందే భారత్ రైళ్లను తీసుకొచ్చారన్నారు, అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ ద్వారా 261 రైల్వే స్టేషన్లు అభివృధి చేసి, ఈరోజు 75 రైల్వే స్టేషన్ల ను మోడీగా వర్చువల్ గా ప్రారంభిస్తుండడం ఈరోజు ప్రారంభించే 75 రైల్వే స్టేషన్ల లో మన హైటెక్ సిటీ స్టేషన్ ప్రారంభించడం మనకు శేరిలింగంపల్లి ప్రజలకు ఎంతో శుభపరిణామని అన్నారు, అలాగే మొన్న పలు రైళు ప్రయాణికుల కోరిక మేరకు ఆపాలని మరియు లింగంపల్లి రైల్వే స్టేషన్ కూడా అభివృధి చేయాలని కోరడం జరిగింది, త్వరలోనే మోడీ గారి నాయకత్వంలో జారుతుందని ఆశిస్తున్నానని ఆశాభావం వ్యక్తం చేస్తూ, మోదీ గారు నాయకత్వంలో దేశం వేగంగా అభివృధి చెందుతుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, పదాధికారులు, వివిధ మోర్చల నాయకులు, పదాధికారులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ పరిజ్ఞానం నేటి విద్యార్థులకు ఎంతో అవసరం

– తాండూర్ పట్టణ ఎస్సై నుమాన్ అలీ.

– ఏఎస్ కంప్యూటర్స్లో శిక్షణ పొందిన135 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ



లోకల్ గైడ్/తాండూర్: కంప్యూటర్ పరిజ్ఞానం నేటి విద్యార్థులకు ఎంతో అవసరం అని తాండూర్ పట్టణ ఎస్సై నుమాన్ అలీ పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కంప్యూటర్స్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏఎస్ కంప్యూటర్స్ సాఫ్ట్ స్కిల్స్ సెంటర్లో వేసవి శిక్షణ పూర్తి చేసిన 135 మంది విద్యార్థులకు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి తాండూర్ పట్టణ ఎస్సై నుమాన్ అలీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు తన చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై నుమాన్ అలీ మాట్లాడుతూ, వేసవి సెలవులను వృథా చేయకుండా ప్రతి విద్యార్థి ఏదో ఒక నైపుణ్య శిక్షణను అభ్యసించాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి విద్యార్థికి అత్యవసరమని పేర్కొన్నారు. ఇంగ్లీష్పై ఉన్న భయాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో మాట్లాడే అలవాటు పెంచుకోవాలని, విజయం సాధించాలంటే క్రమశిక్షణ, నిరంతర సాధన, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని అన్నారు.అనంతరం ల్యాబ్ ఇన్చార్జ్ మహేశ్వర్ రెడ్డి, జ్యోతి, సెంటర్ డైరెక్టర్ అన్నపూర్ణ, పద్మనాభ రెడ్డి మాట్లాడుతూ.. టెక్నాలజీ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మొబైల్, ఇంటర్నెట్ను సురక్షితంగా ఉపయోగించడంతో పాటు తెలియని లింకులు, యాప్లకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని అన్నారు.ఏఎస్ కంప్యూటర్స్ సాఫ్ట్ స్కిల్స్ సెంటర్ ద్వారా చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ కంప్యూటర్, డిజిటల్ నైపుణ్యాలపై శిక్షణ అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 17 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటిన స్థానిక ఇండియన్ పబ్లిక్ స్కూల్ (ఐపీఎస్) విద్యార్థి ఎం. సంప్రీత్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 12న సుల్తానాబాద్లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జరిగిన 1000 మీటర్ల పరుగు పందెంలో సంప్రీత్ గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటాడు. ఈ విజయంతో ఈ నెల 18న మెదక్లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనే అర్హతను దక్కించుకున్నాడు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించి పాఠశాలకు,సుల్తానాబాద్కు మంచిపేరుతీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి విజయం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సత్యం, సతీష్ జ్యోతి తదితరులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## ఫ్లోరోసెన్స్ గైడెడ్ మరియు రోబోటిక్ టెక్నాలజీతో క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు




ఖమ్మం, జూలై 17: జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ):- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సర్జికల్ ఆంకాలజీ, ఆంకాలజీ రోబోటిక్ సైన్సెస్ డాక్టర్ చిన బాబు మాట్లాడారు .క్యాన్సర్ నిర్ధారణ చికిత్స రంగంలో సరికొత్త సాంకేతికతను అందుబాటులోకి తెచ్చిందని , క్యాన్సర్ను నయం చేయడమే కాదు రోగి జీవితాన్ని మరింత మెరుగ్గా మార్చడం కూడా ఆధునిక శస్త్రచికిత్సల లక్ష్యం అని,ట్యూమర్ బయాలజీపై మెరుగైన అవగాహన పెరగడంతో నేటి క్యాన్సర్ శస్త్రచికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తిగా నయం చేస్తుందని అన్నారు . అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో రోబోటిక్ శస్త్రచికిత్స మరియు ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ ఒకటి . ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం , తక్కువ టిష్యూ డ్యామేజ్, తక్కువ రక్తనష్టం మరియు వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయి .హై-డెఫినిషన్ 3ఙ విజన్ , ట్రెమర్ - ఫ్రీ ఇన్స్ట్రుమెంట్స్, మరియు మనిషి చేతి కదలికలను అనుకరించే రైస్టెద్ ఇన్స్టుమెంట్స్ ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతో నిర్వహించవచ్చు . సాధారణంగా చెప్పాలంటే పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎమ్ ఎమ్ చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స నిపుణుడు తన చేతులు శరీరం లోపల పనిచేస్తున్నట్లుగా ఆపరేషన్ చేయగలుగుతారు.దీని వలన రోగికి తక్కువ నొప్పి,చిన్న మచ్చలు,తక్కువ రక్తనష్టం కలుగుతుంది .ఇంకా స్మార్ట్ టెక్నాలజీ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) కలయికతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా మారుతున్నాయి.మహిళల క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ ముఖ్యంగా గర్భాశయ మరియు అండాశయ క్యాన్సర్లలో రోబోటిక్ శస్త్రచికిత్స గొప్ప ఫలితాలను ఇస్తోంది .రడీకల్ హైస్టేరెక్టమీ మరియు లింఫ్ నోడ్ డిస్సెక్షన్ వంటి క్లిష్టమైన ఆపరేషన్లు సురక్షితంగా చేయవచ్చు . గతంలో 4--5 రోజుల ఆసుపత్రి ఉండాల్సి వచ్చేది . ఇప్పుడు చాలామంది రోగులను 24 గంటల్లోనే డిశ్చార్జ్ చేయవచ్చు . రొమ్ము క్యాన్సర్లో ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కూడా ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీ కొత్త దిశను చూపుతోంది. ప్రత్యేకమైన డై ఇంజెక్షన్ ఇచ్చిన తర్వాత , క్యాన్సర్ నుండి మొదట ప్రభావితమయ్యే సెంటినెల్ లింఫ్ నోడ్స్ (సెంటినల్ లింఫ్ నోడ్స్ ) ప్రత్యేక కెమెరా ద్వారా స్పష్టంగా కనిపిస్తాయి . దీని వలన అవసరమైన లింఫ్ నోడ్స్ను మాత్రమే ఖచ్చితంగా తొలగించవచ్చు . గతంలో లాగే అన్ని లింఫ్ నోడ్స్ తొలగించాల్సిన అవసరం తగ్గి, చేతి వాపు (లైఎంపీహెడేమా ),నొప్పి మరియు ఇతర సమస్యలు గణనీయంగా తగ్గుతాయి . ఇది రోగి జీవన నాణ్యతను మరింత మెరుగుపరుస్తుంది.యూరాలజీ క్యాన్సర్లలో సరికొత్త మార్పులు ప్రోస్టేట్,బ్లాడర్,కిడ్నీ మరియు అడ్రినల్ ట్యూమర్ల చికిత్సలో రోబోటిక్ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చింది . ప్రోస్టేట్ మరియు బ్లాడర్ క్యాన్సర్లలో పెళవిక్ ప్రాంతం చాలా ఇరుకుగా ఉండటం వల్ల ఓపెన్ సర్జరీ క్లిష్టంగా ఉండేది . ఇప్పుడు రోబోటిక్ సర్జరీ ద్వారా మెరుగైన నేర్వ్ ప్రెజర్వేషన్ సాధ్యమై,ఉరినరీ కంటినయన్స్ మరియు సెక్సువల్ ఫంక్షన్ మెరుగ్గా కాపాడవచ్చు.కిడ్నీ క్యాన్సర్లలో రోబోటిక్ సర్జరీ వలన పార్టియల్ నీఫరెక్టమీ ఎక్కువగా చేయగలుగుతున్నాం . అంటే కేవలం ట్యూమర్ ఉన్న భాగాన్ని మాత్రమే తొలగించి ,మిగిలిన ఆరోగ్యకరమైన కిడ్నీని కాపాడటం సాధ్యమవుతోంది . దీని వలన పూర్తి కిడ్నీ తొలగించాల్సిన అవసరం తగ్గి , క్యాన్సర్ నియంత్రణలో ఎలాంటి రాజీ లేకుండా మంచి ఫలితాలు సాధించవచ్చు . అడ్రినల్ ట్యూమర్లలో కూడా తక్కువ రక్తనష్టం,చిన్న గాయాలు,వేగవంతమైన కోలుకోవడం వంటి ప్రయోజనాలతో సురక్షితంగా శస్త్రచికిత్సలు చేయవచ్చు . కోలోరెక్టల్ క్యాన్సర్లలో ఖచ్చితత్వం క్యాన్సర్లలో ఈ టెక్నాలజీ పెద్ద మార్పు తీసుకొచ్చింది . ట్యూమర్ను ఖచ్చితంగా గుర్తించి తొలగించడం వల్ల చాలాసార్లు పెర్మనెంట్ కలస్టమీ అవసరం లేకుండా చేయగలుగుతున్నాం . స్మార్ట్ స్థప్లర్ ఫైర్ టెక్నాలజీ ద్వారా బావల్ ఇండ్స్ ను మరింత సురక్షితంగా కలపవచ్చు . లీకేజీ ప్రమాదం తగ్గి , మెరుగైన నేర్వ్ ప్రెజర్వేషన్ వలన ఉరినరీ మరియు సెక్సువల్ క్వాలిటీ అఫ్ లైఫ్ కూడా బాగుంటుంది . ఛాతి క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో కొత్త యుగం ఛాతి శస్త్రచికిత్సలలో కూడా ఇప్పుడు పెద్ద కోతలు వేసే రోజులు పోయాయి . గతంలో లాంగ్ సర్జరీస్ కోసం చెస్ట్ ఓపెన్ చేసి 7--10 రోజుల హాస్పిటల్ స్టే ఉండేది . ఇప్పుడు 8 ఎమ్ ఎమ్ చిన్న పోర్ట్స్ ద్వారానే సురక్షితంగా లాంగ్ సర్జరీస్ చేయవచ్చు.ఫ్లఘ్లయ్ టెక్నాలజీ -- క్యాన్సర్ను వెలుగులో చూపించే సాంకేతికత ఫ్లఘ్లయ్ ఫ్లూరెసెన్స్ ఇమగెంగ్ అనేది మరో అద్భుతమైన టెక్నాలజీ . ప్రత్యేక డై ఇంజెక్షన్ తర్వాత క్యాన్సర్ టిష్యూలు లేదా లింఫాటిక్ మార్గాలు గ్లో అవ్వడం ద్వారా వాటిని మరింత స్పష్టంగా గుర్తించవచ్చు . సెంటినల్ లింఫ్ నోడ్ మాపింగ్ కూడా మరింత ఖచ్చితంగా చేయగలుగుతున్నాం.రోగులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు తక్కువ నొప్పి , తక్కువ రక్తనష్టం , తక్కువ ఆసుపత్రి రోజులు త్వరగా పనికి తిరిగి వెళ్లే అవకాశం , మెరుగైన జీవన నాణ్యత , తక్కువ మచ్చలు , కుటుంబ , భావోద్వేగ మరియు ఆర్థిక ఒత్తిడి తగ్గడం . ఈ విధంగా రోబోటిక్ మరియు ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీలు క్యాన్సర్ శస్త్రచికిత్సలను కేవలం వ్యాధి నివారణకే పరిమితం చేయకుండా, రోగి జీవన నాణ్యతను కాపాడే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్ దూడ , ఖమ్మం మార్కెటింగ్ మేనేజర్ బాలరాజు పాల్గొన్నారు...

## రవీంద్రభారతిలో వైభవంగా "శివోహం అమోఘం" నృత్య రూపకం

200 మంది విద్యార్థులతో పరమశివునికి నృత్యాంజ.. ప్రేక్షకులను అలరించిన అద్భుత ప్రదర్శనలు




కుత్బుల్లాపూర్ జులై 17 (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో, స్పందన ఆర్ట్స్ సంస్థ 35వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన "శివోహం అమోఘం" నృత్య రూపకం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో అత్యంత వైభవంగా జరిగింది. పరమశివునికి అంకితంగా రూపొందించిన ఈ నృత్య ప్రదర్శనలో దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొని అద్భుతమైన అభినయం, నృత్య విన్యాసాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు.కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ యేనుగు నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను అభినందించారు. తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా సినీ నటుడు, గౌమాత సేవా ట్రస్ట్ వ్యవస్థాపకుడు వైభవ్ సూర్య విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. అతిథులుగా రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు కె.వి. రమణారావు, తెలంగాణ పోలీసు శాఖ డీఎస్పీ గిరిరాజు, లెజెండ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధ్యక్షుడు పనుగంటి వెంకటేష్, న్యాయవాది బుర్మా చక్రపాణి, భావన్స్ శ్రీ అరవిందో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాము, భారతీయ జనతా పార్టీ నగర కార్యవర్గ సభ్యుడు నర్సింగ్ రావు గౌడ్ హాజరై కళాకారులను అభినందించారు.ప్రత్యేక అతిథులుగా రచయిత, దర్శకుడు బి. కోటేష్, పురోహితుడు రాజన శ్రీనివాస శర్మ, పరిశోధకుడు పి. సత్యం పాల్గొన్నారు.స్పందన ఆర్ట్స్ వ్యవస్థాపకుడు, ప్రముఖ నృత్య దర్శకుడు డాక్టర్ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందిన ఈ నృత్య రూపకం ఆధ్యాత్మికత, భారతీయ సంస్కృతి, శైవ తత్వాన్ని ప్రతిబింబించేలా చేశారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ

డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

శాంతిభద్రతలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలుపై విస్తృత చర్చ



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై17(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ను కమిషనరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం, ప్రజలకు మెరుగైన సేవల అందుబాటు, అలాగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు సంబంధించి పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు.జిల్లాలో ప్రజలకు మరింత సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రజాప్రతినిధులు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు భరోసా కల్పించేందుకు కృషి చేయాలని అభిప్రాయపడ్డారు.

## చర్ల--దుమ్ముగూడెం రైతాంగానికి శుభవార్త.. తాలిపేరు ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల -- రైతుల్లో హర్షం

కుడి, ఎడమ కాలువ గేట్లను ఎత్తిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువ గేట్లను భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ప్రారంభించి చర్ల, దుమ్ముగూడెం మండలాల రైతులకు సాగునీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయమే ఈ ప్రాంత ప్రజల ప్రధాన జీవనాధారమని, రైతులకు సకాలంలో సాగునీరు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని తెలిపారు. తాలిపేరు ప్రాజెక్టు ద్వారా విడుదలైన నీటిని రైతులు సద్వినియోగం చేసుకుని పంటలను విజయవంతంగా సాగు చేసుకోవాలని సూచించారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో చర్ల, దుమ్ముగూడెం మండలాల పరిధిలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందనున్న నేపథ్యంలో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. పంటల సాగుకు అవసరమైన నీరు అందుబాటులోకి రావడంతో ఈ ఖరీఫ్ సీజన్లో మెరుగైన దిగుబడులు సాధిస్తామని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళి, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు, బ్రహ్మానంద రెడ్డి, లంక రాజు, ఆత్మ కమిటీ చైర్మన్ ఇందుల బుచ్చిబాబు, ఇందుల రమేష్, సీతాపతి రాజు, ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు వారు ఆరోగ్యంగా ఉండేలా వ్యక్తిగత పరిశుభ్రత పాఠశాలలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలి .

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు, వారు ఆరోగ్యంగా ఉండేలా వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా ,శాలిగౌరారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల ఆవరణలో సివిల్ పనులు జరుగుతుండగా అన్నింటి పై ఆరా తీశారు. నీటి సంపు ,సెప్టిక్ ట్యాంకు, అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు, మట్టి దిబ్బలు, చెత్త కుప్పలు, కంకర సిమెంట్,ఇసుక ,కర్రలు ఇనుప చువ్వలు ఉండడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ తక్షణమే డోజర్ ఏర్పాటు చేసి పాఠశాల ఆవరణ మొత్తం శుభ్రంగా చేయించాలని, ఎక్కడపడితే అక్కడ సిమెంటు , కర్రలు వంటివి వేయకూడదని,చెత్త చెదారం వల్ల పాములు ,తేళ్ల వంటివి పాఠశాలలో సంచరించకుండా చూడాలని, బాత్రూముల తో పాటు అన్ని శుభ్రంగా ఉంచాలని, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ప్రవల్లికను, ఎంపీడీవో రజితను, గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్యం సరిగాలేదని, ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు .తక్షణమే గ్రామంలోని అన్ని మురికి కాలువలను శుభ్రం చేయించడమే కాకుండా, కేజీబీవీ, ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేయించాలని ,పారిశుధ్య లోపం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా ప్రభుత్వం సరఫరా చేసిన పాఠశాల యూనిఫామ్ కొలతలు సరిగా లేనందువల్ల ఎక్కువ మంది విద్యార్థినిలు వాటిని ధరించడం లేదని తెలుసుకొని తక్షణమే ఏపీఎం ను అక్కడికి పిలిపించి యూనిఫాం సరఫరా చేసిన టైలర్ ను పాఠశాలలోనే రెండు, మూడు రోజులు ఉంచి విద్యార్థినిల కొలతలు తీసుకొని అక్కడికక్కడే యూనిఫామ్ కుట్టించి ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం కంప్యూటర్ ల్యాబ్ ను తనిఖీ చేసి విద్యార్థులు కంప్యూటర్లను ఉపయోగిస్తున్నది లేనిది కంప్యూటర్ల ద్వారా విద్య అందిస్తున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. టెక్స్ట్ బుక్కులు, నోటుబుక్కులు వచ్చాయా? అని విద్యార్థినిలను ప్రశ్నించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ వద్దిపాముల ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. కాగా ఇక్కడ విద్యార్థులు భోజనం చేస్తుండగా వారితో మాట్లాడుతూ యూనిఫామ్, భోజనం, నోట్ బుక్కులు, పుస్తకాలు, కిట్స్ గురించి అడిగారు. ఎలాంటి సబ్జెక్టులు నేర్చుకున్నారని? బాగా చదువుకోవాలని తెలిపారు. కాగా విద్యార్థులు అన్నం వృథా చేస్తుండగా వారికి అన్నం విలువ తెలిసే విధంగా చూడాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు.నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ సురేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపిడిఓ రజిత, తదితరులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల తొలగింపు అన్యాయం - సిఐటియు ధర్నా




అశ్వరావుపేట ఆర్సి / జులై 17 మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలలో విద్యార్థులకు అష్ట కష్టాలు పడి వంట నిర్వహించి కంటికి రెప్పలా చూసుకుంటున్నారని, అలాంటి వంట కార్మికులను అకారణంగా తొలగించటం అన్యాయమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్అన్నారు.శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించకూడదని, కొత్తవారిని నియమించకూడదని కోరుతూ ఎంఇఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ మండలంలోని నాయుడుపేట పాఠశాలలో కె. నాగమణి గత పన్నెండు సంవత్సరాల నుండి వంట నిర్వహిస్తున్నదని, నాగమణిని వంట చేయనీయకుండా కొంతమంది గ్రామస్తులు అడ్డుకొని బలవంతంగా విధుల నుండి తొలగించటం దుర్మార్గమని అన్నారు.ఈ విషయమై ఎంఇఓ జగపతికి విన్నవించుకున్నా సరిగా పట్టించుకోలేదని ఆరోపించారు. మధ్యాహ్న భోజన కార్మికురాలిని విధుల నుండి తొలగించాలంటే ఆ కార్మికురాలు వండిన వంట వికటించి విద్యార్థులకు ప్రమాదం జరిగిన సందర్భంలోనే సంబంధిత ఎంఇఓ తో కూడిన కమిటీ విచారణ జరిపి తొలగించాలి. గాని ఎవరో బెదిరిస్తే ఆ కార్మికురాలను తొలగించటం ఏ నిబంధన ప్రకారం చేశారో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు.విధుల నుండి తొలగించిన నాగమణిని వంట కార్మికురాలుగా విధుల్లోకి తీసుకోవాలని, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ, సత్యవతి, ఈశ్వరమ్మ, పార్వతి, వెంకటలక్ష్మి, భూదెమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లా డే సందర్భంగా జిల్లా జస్టిస్ ను కలిసిన దమ్మపేట బార్ అసోసియేషన్



అశ్వరావుపేట ఆర్ సి / జులై 17 :నేషనల్ లా డే సందర్భంగా దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రతినిధులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జస్టిస్ కే శ్రీనివాసరావు, జస్టిస్ కే శరత్ లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గొంది మురళీమోహన్, జనరల్ సెక్రెటరీ లక్కినేని నరేంద్రబాబు, ట్రెజరర్ తామ బాలరాజు, గేమ్స్ సెక్రటరీ తీర్నతి సంజయ్ లు దమ్మపేట కోర్టులోని సదుపాయాల గురించి, కోర్టు ఉద్యోగుల కొరత గురించి, నూతనంగా సబ్ కోర్టు అనుమతి కోసం, అలాగే న్యాయదేవత విగ్రహం ఏర్పాటు కోసం వినతి పత్రం అందజేశారు.ఈ విషయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జస్టిస్ కే శ్రీనివాసరావు సానుకూలంగా స్పందించారు.

## సీతారామ కాలువ జలాలతో ప్రతి ఎకరానికి సాగునీరు - ఎమ్మెల్యే జారె



అశ్వరావుపేట ఆర్సి / జులై 17 సీతారామ కాలువ జలాలతో ప్రతి ఎకరానికి సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకుంటామని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ స్పష్టం చేశారు.శుక్రవారం అన్నపురెడ్డిపల్లి మండలంలోని రాజపురం, గుంపెన గ్రామాలలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సీతారామ ఎత్తిపోతల పథకం కాలువ నుండి వచ్చే గోదావరి జలాలను యర్రగుంట పెద్ద చెరువుకు విడుదల చేసే కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు.కాలువల ద్వారా ఉరకలేస్తూ వస్తున్న సాగునీటి పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నీటి ప్రవాహ స్థితిని అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.అనంతరం



రాజపురం మరియు గుంపున గ్రామ పరిధిలోని రైతులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాగునీటి పంపిణీ, పంటల సాగు విధానాలపై రైతులతో చర్చించారు. చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సైంటిస్ట్ , పర్యావరణ వేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్చూక్ తో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలికొరిమి సూర్యుడు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, జూలై 17 దేశ ప్రముఖ విద్యావేత్త, ఇంజనీర్, పర్యావరణ పరిరక్షకుడు, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షకు ఎర్త్‌లింక్స్ ఎన్జీవో వ్యవస్థాపకుడు, మాజీ టివివి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కొరిమి సూర్యుడు సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.కొరిమి సూర్యుడు మాట్లాడుతూ, "సోనమ్ వాంగ్చుక్ వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాకుండా దేశ యువత భవిష్యత్తు, విద్యా వ్యవస్థలో పారదర్శకత, న్యాయం కోసం పోరాడుతున్నారు. నీట్ పేపర్ లీక్‌లు, పరీక్షల అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలి" అని అన్నారు.సోనమ్ వాంగ్చుక్ భారతదేశానికి గర్వకారణమైన శాస్త్రవేత్త, ఆలోచనాపరుడు, దేశ సంపద అని పేర్కొంటూ, లడఖ్‌లో విద్యా సంస్కరణల కోసం ఎస్ఈసిఎమ్ఓఎల్ స్థాపన, ఆచరణాత్మక విద్యా విధానాల ప్రోత్సాహం, సౌరశక్తి ఆధారిత పర్యావరణహిత క్యాంపస్ నిర్మాణం, హిమాలయ ప్రాంతాల్లో నీటి సమస్య పరిష్కారానికి ఐస్ స్తూపా సాంకేతికత అభివృద్ధి వంటి ఆయన సేవలను కొనియాడారు అలాంటి వ్యక్తి ఆరోగ్యం క్షీణిస్తున్న సందర్భంలో అన్ని రంగాల ప్రతినిధులు స్పందిస్తున్నా , కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటుందని ఆయన మండిపడ్డారు.సోనమ్ వాంగ్చుక్ చేస్తున్న 20 రోజుల శాంతియుత ర్యాలీకి విద్యార్థులు, విద్యావేత్తలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని కొరిమి సూర్యుడు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, సంబంధిత వర్గాలతో చర్చలు జరిపి విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను పునరుద్ధరించాలని కోరారు.

## వర్షాకాలంలో దోమల నివారణకు, పారిశుద్ధ్య చర్యలను మరింత ముమ్మరం చేసి ప్రజారోగ్య

### పరిరక్షణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)




వనపర్తి జిల్లా ప్రతినిధి ప్రెస్ 17 జూలై శుక్రవారం శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని కమలనగర్ 2వ వార్డును అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సందర్శించి పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. డ్రై డే కార్యక్రమం అమలు తీరును సమీక్షించి, వర్షాకాలంలో పరిశుభ్రత పాటించడం, దోమల నివారణ చర్యలను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా బ్లీచింగ్ నిర్వహణ, వీధి దీపాల పనితీరు, వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. గుర్తించిన సమస్యలను



తక్షణమే పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆ తర్వాత వనపర్తి నియోజక వర్గంలో నిగోపాల్ పేట మండలం గోపాల్‌పేట్ గ్రామ పంచాయతీని సందర్శించిన అదనపు కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. గ్రామంలో అమలవుతున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు, పారిశుద్ధ్య చర్యలు, దోమల నివారణ కార్యక్రమాలను పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీ రికార్డులను సక్రమంగా నిర్వహించడంతో పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రజల్లో అవగాహన పెంచే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎక్సైజ్ సూపరింటెండెంట్,లింగాచారి

### ప్రజా భద్రతే లక్ష్యంగా పరస్పర సహకారంతో ముందుకు సాగాలి జిల్లా ఎస్పీ

### మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం నిర్మూలనకు సమిష్టి కార్యాచరణ




వనపర్తి జిల్లా ప్రతినిధి17 జూలై శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ సునిత రెడ్డిని, ఇటీవల వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎం. లింగాచారి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఎస్పీ సునితా రెడ్డి ఆయనకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, నూతన బాధ్యతలలో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలీసు,శాఖ ఎక్సైజ్ శాఖల మధ్య సమన్వయంతో ప్రజా ప్రయోజనాల సాధనలో కీలకమని సమిష్టిగా పని చేయాలని పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం తయారీ రవాణా వంటి చట్టవిరుద్ధ, కార్యకలాపాలను అరికట్టడంలో, రెండు శాఖలు సమిష్టిగా పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు.ప్రజల ఆరోగ్యం, శాంతి భద్రతలను కాపాడటం ప్రతి ప్రభుత్వ శాఖ యొక్క ఉమ్మడి బాధ్యతని పోలీసు, ఎక్సైజ్ శాఖలు పరస్పర సహకారంతో పనిచేస్తూ అక్రమ మద్యం, మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుబడి ఉండాలని ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంపొందిస్తూ సురక్షిత సమాజ నిర్మాణానికి కలిసి కృషి చేయాలని ఎస్పీ సూచించారు.

## అంబేద్కర్ నగర్ లో ప్రత్యేక వైద్య శిబిరం



సత్తుపల్లి ఆర్సి / జులై 17 సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలో వాతావరణ మార్పుల కారణంగా సంక్రమించే వ్యాధుల దృష్ట్యా గ్రామ ఎం.ఎల్.హెచ్.పి నర్సింగ్ వైద్యురాలు ప్రసన్న ఆధ్వర్యంలో శుక్రవారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో జ్వరాలు, రక్తహీనత, షుగర్ వ్యాధులు ఉన్నవారికి రక్త పరీక్షలు నిర్వహించి తగిన మందులను అందించారు. వృద్ధులకు బిపి పరీక్షలు నిర్వహించి నెలవారి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు ప్రసన్న మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తుండడంతో గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని దోమల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని, రెండు రోజులకు మించి జ్వరం వస్తే వెంటనే వైద్యశాలను సంప్రదించి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం లు బేగం, సుమతి, ఆశా కార్యకర్తలు సుజాత, చిలకమ్మా తదితరులు పాల్గొన్నారు.

## వి. యం.బంజర్ జడ్పీహెచ్ఎస్ లో టీచింగ్ పోస్టుల భర్తీ, సిమెంట్ రోడ్డు వేయాలి - సిపిఎం డిమాండ్



సత్తుపల్లి / జులై 17 :వి. యం.బంజర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, మెయిన్ రోడ్డు నుంచి ఎస్సీ, బీసీ హాస్టల్ వరకు సిమెంట్ రోడ్డు వేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు డిమాండ్ చేశారు.పెనుబల్లి మండలంలోని జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ హైస్కూల్లో సిపిఎం పార్టీ పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గాయం తిరుపతి రావు అధ్యక్షతన



సర్వే నిర్వహించారు. సర్వేలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మాట్లాడుతూ క్రాప్, బయాలజీ, ఫిజికల్ సైన్స్ కు సంబంధించి టీచర్లు మరియు నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.పడమర వైపు ఉన్న ఐదు తరగతి గదుల భవనం శిధిలావస్థకు చేరిందని, వర్షం వస్తే గదులు నిండా నీరు చేరి నిరుపయోగంగా ఉందన్నారు. తక్షణమే ఆ భవనాన్ని తీసి ఆ స్థలంలో మరొక కొత్త భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వర్షాకాలంలో గ్రౌండ్ మొత్తం బురదమయం కావడంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే మెయిన్ రోడ్డు నుండి ఎస్సీ, బీసీ హాస్టల్ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. ప్లే గ్రౌండ్ లో మట్టితో ట్రాక్ వేయాలని, వర్షపు నీరు వస్తే వాటిని బయటకు వెళ్లే విధంగా మట్టిని పోయించాలని పేర్కొన్నారు.ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిట్టపల్లి నాగమణి, కంద సత్యం, రాజినేని మంగమ్మ, రజిని తదితరులు పాల్గొన్నారు.

## వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేయండి - వ్యవసాయ అధికారి పుల్లయ్య



సత్తుపల్లి ఆర్సి / జులై 17ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఖమ్మం పుల్లయ్య సూచించారు.సత్తుపల్లి మండలంలో ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఎల్ నినో ప్రభావం వల్ల సంభవించే వర్షాల హెచ్చుతగ్గుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారితో కలిసి పంటల పరిస్థితిని పరిశీలించిన అనంతరం కిష్టారం సొసైటీ నందు జరిగిన ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు పంట కుంటల నిర్మాణం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సూచనలు చేశారు.ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాలు ఆలస్యంగా పడటం, మధ్యలో దీర్ఘకాలిక వర్ష విరామాలు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితులు వరి, పత్తి, మొక్కజొన్న, కంది, పెసర, మినుము తదితర ఖరీఫ్ పంటల పెరుగుదలపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. వర్షాభావ పరిస్థితుల వలన వరి పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు అయిన పెసర, మినుము, జొన్న, సజ్జ, రాగులు, నువ్వులు మరియు ఉలవ పంటలు సాగు చేయాలి. అధిక నీటిని వినియోగించే పంటలను తగ్గించాలి. ముఖ్యంగా చెరువుల కింద మరియు బోరు బావుల కింద వరి పంట సాగు చేయవద్దు. దీనివలన భూగర్భజలాలు అడుగంటి తాగు నీరు కూడా అందక ఇబ్బంది పడే ప్రమాదం ఉందని తెలిపారు. వ్యవసాయ శాఖ సిఫారసు చేసిన స్వల్పకాలిక, కరవును తట్టుకునే పంట రకాలను ఎంపిక చేసుకోవాలి.- నీటి సంరక్షణ చర్యలలో భాగంగా రైతులుతమ వ్యవసాయ క్షేత్రాల యందు తప్పకుండా పంట కుంటల నిర్మాణాన్ని చేపట్టాలి.- వాతావరణ శాఖ సూచనలు మరియు వ్యవసాయ శాఖ సలహాలను ఎప్పటికప్పుడు పాటించాలి. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పంటల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే దిగుబడిలో నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వి. శ్రీనివాస రెడ్డి, మండల వ్యవసాయ అధికారి డి ఎన్ కె శ్రీనివాస రావు, ఏ ఈ ఓ డి. నరేష్, పిఎసిఎస్ చైర్మన్ సి. లక్ష్మి నారాయణ, సర్పంచ్ నరుకుళ్ల రాజేశ్వరి అప్పారావు, సొసైటీ సిఇఓ మరియు సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీ మానకొండూరు నియోజకవర్గ బాధ్యుడిగా,చెన్నమల్లచైతన్య,శాతవాహన యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు నియామకం

### ఉద్యమకారుడికి గుర్తింపునిచ్చిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

### సామాజిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతాం

### అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా సంబరాలు చేసుకున్న కార్యకర్తలు



మానకొండూర్, ఆర్టీ ఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్, ప్రతినిధి,జూలై17తెలంగాణ ఉద్యమంలో, చెన్నమల్లచైతన్య,శాతవాహన యూనివర్సిటీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, రాష్ట్ర సాధన కోసం క్రియాశీలకంగా పనిచేసి, అనేక కేసులు ఎదుర్కొన్న ఉద్యమ నాయకుడికి తెలంగాణ రక్షణ సేన పార్టీలో కీలక బాధ్యతలు దక్కాయి. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు ఆయనను మానకొండూరు నియోజకవర్గ బాధ్యుడిగా,చెన్నమల్లచైతన్యను నియమించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నూతన బాధ్యుడు మాట్లాడుతూ ప్రాణత్యాగానికైనా సిద్ధపడి పోరాడిన తనను గుర్తించి, ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించడం ఎంతో ఆనందాన్ని, గర్వాన్ని కలిగించిందని పేర్కొన్నారు. సామాజిక తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న తెలంగాణ రక్షణ సేన పార్టీ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. కవిత రూపొందించిన 'పంచజన్య సూత్రాలను' మానకొండూరు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తీసుకెళ్లేందుకు శ్రమిస్తానని ఆయన తెలిపారు. కరీంనగర్ నగరానికి అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ, గత, ప్రస్తుత ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందనివిమర్శించారు. నియోజకవర్గంలో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని, మానకొండూరు సమగ్ర అభివృద్ధే తన ప్రధాన ధ్యేయమనిచైతన్య ప్రకటించారు. కవితక్క నాయకత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని చూరగొంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.తనపై విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క గారికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తనకు మద్దతుగా నిలిచి, ప్రేమాభిమానాలతో అభినందనలు తెలిపిన మానకొండూరు నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నియామకం నేపథ్యంలో మానకొండూరు నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి. నూతన బాధ్యుడుచైతన్య ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగంపల్లి నాగరాజు, సల్మా, అతహర్, జైపాల్ రెడ్డి,బండమీది , అంజయ్య, గౌతమి, మల్లేశం, రమేష్ గౌడ్, శ్రీనివాస్, రాకేష్, నాగరాజు, రమేష్, పవన్, రామ్ చరణ్, ప్రభాస్ తదితర రాష్ట్ర, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

## ఎరువుల డీలర్లకు వ్యవసాయ శాఖ కీలక ఆదేశాలు

### ఎరువుల ధరల నియంత్రణ, పారాక్వాట్ నిషేధంపై స్పష్టమైన ఆదేశాలు



మంథని, జూలై 17 మంథని డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లతో శుక్రవారం డివిజన్ స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు బి. రామకృష్ణ (కమాన్‌పూర్), కె. శ్రీకాంత్ (రామగిరి), డాక్టర్ డి. నవ్య (మంథని)తో పాటు డివిజన్ పరిధిలోని ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏడీఏ అంజనీ మిశ్రా మాట్లాడుతూ... ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులపై అదనపు భారం పడకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఎరువులను అధిక ధరలకు విక్రయించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలకు విక్రయించిన డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వరి విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, అలాగే పెసర, కంది, మినుములు వంటి ఆరుతడి పంటల విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు ఆదేశించారు. అలాగే, పారాక్వాట్ పురుగుమందు నిషేధంలో ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ దాని విక్రయం చేపట్టరాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని వ్యవసాయ అధికారులు సూచించారు.

## మూడ్ మల్ మెగాలిథిక్ మెన్హిర్ సైట్ అభివృద్ధికి చర్యలు.

జిల్లా కలెక్టర్ తో దక్కన్ హెరి టేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ భేటీ..



నారాయణ పేట జిల్లా ప్రతినిధి, జూలై 17 నారాయణ పేట జిల్లా కృష్ణా మం డలంలోని మూడ్ మల్ బృహత్ శిలా ఫలకాల ( మెగాలిథిక్ మెన్హి ర్) ప్రదేశానికి సంబంధించినసర్వే నంబర్ల పరిధిలో ఉన్న మొత్తం ప్ర భుత్వ భూమి కి ఫెన్సింగ్ ఏర్పా టు చేయాలని జిల్లా కలెక్టర్ సీహె చ్ ప్రియాంక తహసీల్దార్‌ను ఆదే శించారు. శుక్రవారం జిల్లా కలెక్టరే ట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో దెక్క న్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మ



న్ వేద కుమార్, హెరిటేజ్ తెలం గాణ కార్యాలయ విభాగ అసిస్టెం ట్ డైరెక్టర్ నాగ లక్ష్మీ బృందం కలె క్టర్ ప్రియాంకతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమా ర్ ముడుమల్ నిలువు రాళ్ల కు యునెస్కో గుర్తింపు కోసం ప్రపం చ వారసత్వ తాత్కాలికజాబితా లో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని,యూనెస్కో శా శ్వత గుర్తింపుకోసం ప్రభుత్వంకృ షి చేస్తోందనీ, నిలువురాళ్ల ప్రాం తాన్ని కాపాడుకోవాల్సిన అవస రం ఉందని కలెక్టర్ కు వివరించా రు.ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్ట ర్లు నిలువు రాళ్ళ పరిరక్షణకోసం అవసరమైన చర్యలు చేపట్టారని తెలిపారు.నిలువు రాళ్ళ ప్రదేశం గుండా వెళ్తున్న విద్యుత్ గ్రిడ్ లైన్ ను తరలించే అంశంపై వారు కలె క్టర్ తోచర్చించారు.ఈ విషయమై సంబంధిత అధికారులతో చర్చిం చి తగిన చర్యలు చేపట్టి సమస్య ను పరిష్కరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,డిప్యూటీ కలెక్టర్ ఫణికుమా ర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ నవీన్, డీఈఓ గోవింద రాజులు,ఆర్ అం డ్ బీ ఈ ఈ వెంకట రమణ,సర్వే ల్యాండ్ ఏ డీ వేణు గోపాల్, పీ ఆ ర్ ఈ ఈ అశోక్,డీ పీ ఆర్ వోరషీ ద్, హెరిటేజ్ విభాగ ఏ ఈ నరేష్, మూడ్ మల్ సర్పంచి బాల్ రాజ్ పాల్గొన్నారు.

## జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివార ణకు సమన్వయంతో చర్యలు చే పట్టాలి.

నారాయణపేట జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక....

-ట్రాఫిక్ నిబంధనల అమలు, అ వ గాహన కార్యక్రమాల పై ప్రత్యే క దృష్టి సారించాలి.

నారాయణపేట జిల్లా ఎస్పీ డా క్టర్ వినీత్......



నారాయణ పేట జిల్లా ప్రతినిధి, జూలై 17(జిల్లాలో రోడ్డు ప్రమాదాలను త గ్గించడం, ప్రజల కు సురక్షిత ప్ర యాణం కల్పించడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక అధ్యక్షతన, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సమక్షంలో జిల్లా కలెక్టరే ట్ లో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలె క్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమా దాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని అధికారులనుఆదేశిం చారు. రహదారులపై అవసరమై న హెచ్చరిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ లిమిట్ బోర్డులు, రి ఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని సూ చించారు.పాఠశాలల పరిసరాల ను స్కూల్ సేఫ్టీ జోన్‌లుగా అభి వృద్ధి చేసి విద్యార్థుల భద్రత కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అలే విధంగా ఫుట్‌పాత్‌లపై ఆక్రమణ లను తొలగించి పాదచారుల కు సౌకర్యవంతమైన మార్గం కల్పిం చాలని, ప్రధాన రహదారుల పై పార్కింగ్ నియంత్రణ చర్యలు చే పట్టాలని సూచించారు.ప్రతిశాఖ తమ పరిధిలోని రోడ్డు భద్రతా ప నులపై నివేదికలను సకాలం లో సమర్పించాలని ఆదేశించారు.ప్రమాదాల సమయంలో అత్యవ సర వైద్య సేవలు వేగంగా అందిం చేందుకు 108 అంబులెన్స్ సేవల ను మరింత బలోపేతం చేయాల ని,జాతీయ రహదారులపై అవస రమైన చోట అదనపు అంబులె న్సులు, అత్యవసర స్పందన కేం ద్రాలు ఏర్పాటు చేసే అంశాన్ని ప రిశీలించాలని సమావేశంలో ని ర్ణయించారు.రోడ్డు ప్రమాద బాధి తులకు సహాయం చేసే గుడ్ స మారిటన్ పథకం పై విస్తృత ప్ర చారం నిర్వహించాలని, ప్రమాద బాధితులకు సహాయం చేసే వ్య క్తులను ప్రోత్సహించాలని అధికా రులకు సూచించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ...... ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఓవర్ స్పీడ్,డ్రంక్ అండ్ డ్రైవ్,హె ల్మెట్, సీట్ బెల్ట్, మైనర్లువాహనా లు నడపడం, ఫిట్‌నెస్ లేని వాహ న్ల వాహనాలపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని అధికారుల కుసూ చించారు. రోడ్డు భద్రతపై గ్రా మాలు,పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థల్లోనిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని తెలిపారు. జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణకు అ న్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజ ల్లో రోడ్డు భద్రతపై అవ గాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ సూచించారు. సమావేశం లో వివిధ శాఖల కు చెందిన అధికారులు తమ శాఖ ల పరిధిలో చేపట్టిన చర్యలను వివరించి, భవిష్యత్ కార్యాచర ణపై చర్చించారు.ఈ సమావేశం లో రవాణా శాఖ, పోలీసు శాఖ, రోడ్లు & భవనాల శాఖ, జాతీయ రహదారుల అధికారులు, ఆర్టీసీ, 108 అంబులెన్స్ సేవలు, విద్యా శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతుల కన్నీటిని నృత్యంగా మలిచిన రవీంద్ర పబ్లిక్ స్కూల్ చిన్నారులు -- వర్షాభావంలో రైతుల అవస్థలను హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరించారు."




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జూలై 17 ప్రతినిధి అశ్వాపురం : వర్షాభావంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను అశ్వాపురం రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు తమ నృత్య ప్రదర్శన ద్వారా హృదయాన్ని హత్తుకునేలా ఆవిష్కరించారు. రైతు జీవితంలోని బాధ, ఆందోళన, పంటపై ఉన్న ఆశలను చిన్నారులు భావప్రధానంగా ప్రదర్శించడంతో కార్యక్రమానికి హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకుంది.వర్షాలు లేక పొలాలు ఎండిపోవడం, నారుమళ్లకు నీరు అందక రైతులు పడుతున్న ఇబ్బందులను విద్యార్థులు నృత్య రూపంలో చక్కగా చూపించారు. రైతు కష్టానికి సమాజం గౌరవం ఇవ్వాలనే సందేశాన్ని చిన్నారులు తమ అభినయంతో స్పష్టంగా చాటారు.విద్యార్థుల ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ఘనమైన స్పందన లభించింది. చిన్నారులు రైతుల సమస్యలను అంత హృదయపూర్వకంగా ప్రదర్శించడంపై పలువురు అభినందనలు తెలిపారు. రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ఈ నృత్యం రైతుల పట్ల గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, వర్షాభావ పరిస్థితులపై ఆలోచింపజేసేలా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, సమాజానికి ఉపయోగపడే సందేశాన్ని కళారూపంలో అందించినందుకు అభినందించారు.

# అభివృద్ధి కోసం నిధులిస్తే...జీతాలకు, కరెంట్ బిల్లులకు మళ్లిస్తారా?

ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు...ప్రభుత్వ తీరు మార్చుకోవాలి

లేనిపక్షంలో కేంద్ర నిధులను నేరుగా పంచాయతీ అకౌంట్లలోనే జమ చేసే అంశాన్ని పరిశీలిస్తాం..కేంద్రానికి లేఖ రాస్తా

గడువులోగా అమ్రుత్ పనులు పూర్తి చేయకుంటే చర్యలు తప్పవు..నిధులు వెనక్కు వెళ్లే ప్రమాదం ఉంది

కేంద్ర నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతోంది..కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కామెంట్స్

సిరిసిల్లలో రూ.105 కోట్లతో కార్గిల్ చెరువు పునరుద్దరణ పనులకు కేంద్ర మంత్రి శంకుస్థాపన

జిల్లా కలెక్టర్, ఎస్పీసహా ఉన్నతాధికారుల హాజరుం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం జులై 17 ప్రతినిధి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం విడుదల చేస్తున్న 15వ ఆర్థిక సంఘం నిధులను కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతభత్యాలకు మళ్లించడం దుర్మార్గమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో సర్పంచులను బెదిరించి, ఒత్తిడి తెస్తోందన్నారు. "అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను కరెంట్ బిల్లులు, జీతాలకు ఎట్లా మళ్లిస్తారు? ఇది నిబంధనలకు విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే కేంద్రానికి లేఖ రాయాల్సి ఉంటుంది. అవసరమైతే ఆర్థిక సంఘం నిధులు నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తాం"అని చెప్పారు. గ్రామ పంచాయతీల కరెంట్ బిల్లులు, సిబ్బంది జీత భత్యాలకు కూడా నిధులివ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందా? అని మండిపడ్డారు. సిరిసిల్ల జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు సిరిసిల్ల పట్టణంలో పర్యటించారు. జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, ఎస్పీ మహేశ్ బి.గీతే, పలువురు ఉన్నతాధికారులు మంత్రికి స్వాగతం పలికారు. ఆయా అధికారులతోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపీ, స్థానిక బీజేపీ నేతలతో కలిసి అమ్రుత్ 2 స్కీం కింద రూ.105 కోట్ల నిధుల అంచనా వ్యయంతో చేపట్టిన కార్గిల్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. పక్కనే ఉన్న కార్గిల్ యుద్ధ శకటాన్ని సందర్శించారు. కార్గిల్ యుద్దంలో వీర మరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పించారు. జై జవాన్, జై కిసాన్ అంటూ నినదించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే....అమ్రుత్ 2 స్కీం కింద రూ.1.32 కోట్లతో కార్గిల్ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ పనులు చేపట్టి ఈ చెరువును సుందరంగా తీర్చిదిద్దుతాం. మురుగునీరు రాకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటాం. దీంతోపాటు సిరిసిల్ల పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన వాతావరణంలో ఈ చెరువును సందర్శించేలా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం. నిర్ణీత గడువులోగా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని కోరుతున్నాం. లేనిపక్షంలో చర్యలు తప్పవని చెప్పాం. అమ్రుత్ కింద కేంద్రం పెద్ద ఎత్తున నిధులిస్తున్నా గడువులోగా పనులు చేయడం లేదు. దీనివల్ల నిధులు వెనక్కు వెళ్లే ప్రమాదముంది. ఇదే విషయాన్ని కాంట్రాక్టర్ కు చెప్పిన. ఏదో ఒక రాజకీయ నాయకుడిని పట్టుకోవడం, రాష్ట్రమంతా కాంట్రాక్ట్ పని తీసుకోవడం, సరిగా పనులు చేయకుండా నాణ్యత లేకుండా ఇబ్బంది పెట్టడం కొంతమందికి అలవాటుగా మారింది. ఎక్కడా పూర్తి స్థాయిలో పనులు చేయడం లేదు. ఇతర కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వకుండా సిండికేట్ లా మారి ఇబ్బందులు పెడుతున్నారు. ఇకపై అట్లా జరగకుండా చూస్తున్నాం. నిజానికి అమ్రుత్ స్కీంను గొప్ప ఆశయంతో ప్రధానమంత్రి మోదీగారు ప్రవేశపెట్టారు. పట్టణాల్లో ప్రతి ఇంటికి నూటికి నూరు శాతం నల్లా కనెక్షన్ అందించడంతోపాటు మురుగునీటి(సీవరేజ్) సౌకర్యం కల్పించడం, పట్టణాలను వాటర్ సెక్యూర్ సిటీస్ గా తీర్చిదిద్దాలనే గొప్ప లక్ష్యంతో మోదీగారు 2015లో అమ్రుత్ పథకాన్ని ప్రారంభించారు. అమ్రుత్ 1 మిషన్ కింద రూ.77 వేల 640 కోట్ల వ్యయం అంచనా వేస్తే కేంద్రం 35 వేల 990 కోట్లు కేటాయించింది. 2021 నాటికి అమ్రుత్ 1 స్కీం పూర్తయ్యింది. ఆ తరువాత 2021 అక్టోబర్ లో అమ్రుత్ 2 స్కీం పేరుతో 2 లక్షల 99 వేల కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తే, అందులో కేంద్రం తన వాటాగా 76 వేల 760 కోట్లు కేటాయించింది. తెలంగాణ విషయానికొస్తే... అమ్రుత్ 1 కింద 1660 కోట్లు, అమ్రుత్ 2 కింద 3వేల 429 కోట్ల రూపాయలను కేంద్రం కేటాయించింది. కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే...కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు సిరిసిల్ల, వేములవాడ, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీలు అమ్రుత్ పథకం కింద దాదాపు 400 కోట్ల రూపాయలను కేటాయించింది. అందులో ఈ సిరిసిల్ల మున్సిపాలిటీకి 105 కోట్ల 57 లక్షల రూపాయలను ఖర్చు చేస్తున్నాం. కేంద్రం పెద్ద ఎత్తున తెలంగాణకు నిధులిస్తోంది. 12 ఏళ్లలో 13 లక్షల కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. అయినా కేంద్రం ఏమిచ్చింది? తెలంగాణకు అన్యాయం చేస్తుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు పచ్చి అబద్దాలాడుతున్నరు. అసలు తెలంగాణలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతుందంటే కేంద్రం ఇస్తున్న నిధులే కారణం. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా నయాపైసా కూడా మున్సిపాలిటీలకు, గ్రామ పంచాయతీలకు ఇవ్వడం లేదు. సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా నయాపైసా ఇయ్యలేదు. మోదీ ప్రభుత్వం వివిధ స్కీంల కింద నిధులు ఖర్చు చేస్తున్నాం. బాధాకరమైన విషయం ఏందంటే... అమ్రుత్ స్కీం కింద కేంద్రం నిధులిస్తున్నాం. ఇదే విధంగా గ్రామాల అభివృద్ధి కోసం 15వ ఆర్థిక సంఘం నిధులిస్తే...వాటిని అభివృద్ధి పనులకు కాకుండా కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతాల కోసం ఖర్చు చేస్తూ నిధులను డైవర్ట్ చేస్తున్నారు. నేను రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నా. కేంద్రం ఏ ఉద్దేశంతో నిధులిస్తుందో... ఆ లక్ష్యానికే ఉపయోగించాలి. లేనిపక్షంలో ఆ నిధులను దారి మళ్లిస్తే మాత్రం ఊరుకునేది లేదు. ప్రభుత్వం తీరు మారకుంటే కేంద్రానికి లేఖ రాస్తే నిధులు ఆగిపోయే ప్రమాదముందని హెచ్చరిస్తున్నా. అదే సమయంలో కేంద్ర నిధులను నేరుగా గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తాం. సిబ్బంది జీతభత్యాలు, కరెంట్ బిల్లులకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పైసలివ్వకపోతే ఎట్లా? కేంద్రం నిధులను దారి మళ్లించడం నిబంధనలకు పూర్తి విరుద్ధం. సర్పంచులను బెదిరించి సిబ్బంది జీతాలకు కేంద్ర నిధులను ఎట్లా ఖర్చు చేస్తారు? ఇకనైనా తీరు మార్చుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా.

## సింగర్ ఎస్. జానకితో ప్రత్యేక అనుబంధం.. మంథని మట్టితో వీడని బంధం

మాధురి ఉమాదేవి మృతిపై ప్రత్యేక కథనం



మంథని, జూలై 17 మంథనికి చెందిన మహావాది మాధురి ఉమాదేవి గుల్వోట్వార్ ఆకస్మిక మృతి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, మంథని ప్రాంత ప్రజలను తీవ్ర విషాదంలోకి నెట్టింది. వివాహానంతరం భర్త మధుకర్ గుల్వోట్వార్ ఉద్యోగరీత్యా నాగ్‌పూర్‌లో స్థిరపడిన ఆమె, ఇటీవల పూణేలో గుండెపోటుతో కన్నుమూసింది.ఎస్. జానకితో సన్నిహిత అనుబంధంసంగీతంపై మాధురి ఉమాదేవికి ఉన్న ఆసక్తి కారణంగా ప్రముఖ



గాయని ఎస్. జానకితో ఆమెకు సుదీర్ఘకాలంగా ఆప్యాయమైన పరిచయం కొనసాగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, ఇద్దరి మధ్య సన్నిహిత అనుబంధం ఉండేది.ఒకే రోజు మృతి.. యాదృచ్ఛిక ఘటనమాధురి ఉమాదేవి, ప్రముఖ గాయని ఎస్. జానకి ఒకే రోజు మృతి చెందడం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను భావోద్వేగానికి గురి చేసింది. సంగీతంతో ఏర్పడిన అనుబంధానికి ఇది ఒక విచిత్రమైన కాకతాళీయంగా వారు భావిస్తున్నారు.మంథనితో విడదీయరాని బంధంనాగ్‌పూర్‌లో నివసించినప్పటికీ మంథనితో ఆమెకు ఉన్న అనుబంధం ఎప్పుడూ కొనసాగింది. స్వగ్రామానికి తరచూ వచ్చి బంధువులతో ఆత్మీయంగా గడిపేది. సోదరులు సుధీర్, సతీష్, సోదరీమణులు రమాదేవి, వాణిశ్రీలతో ఆమెకు ప్రత్యేక అనుబంధం ఉండేది.శోకసంద్రంలో కుటుంబం విదేశాల్లో ఉన్న ఆమె పిల్లలు రజని, స్మిత, రవి తల్లి మృతి వార్త తెలుసుకుని తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సోదరులు, సోదరీమణులు అక్కను కోల్పోయిన బాధ నుంచి ఇంకా తేరుకోలేకపోతున్నారు. మాధురి ఉమాదేవి జ్ఞాపకార్థం నిర్వహించనున్న ద్వాదశ దినకర్మ కార్యక్రమానికి మంథనితో పాటు వివిధ ప్రాంతాల నుంచి బంధుమిత్రులు, ఆత్మీయులు హాజరుకానున్నారు.

## చిన్నంబావి మండలం -- పత్రికా విలేకరుల సమావేశం




చిన్నంబావి జూలై 17 :వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని పెద్ద మారు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద నిర్వహించనున్న ముఖ్యమైన పత్రికా విలేకరుల సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల మండల నాయకులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తప్పకుండా హాజరై విజయవంతం చేయవలసిందిగా మనవి.స్థలం: పెద్ద మారు లిఫ్ట్ ఇరిగేషన్, చిన్నంబావి మండలం తేదీ సమయం: 18-07-2026, 11:00 ఏ యం అందరూ సమయానికి విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.ఇట్లు,చంద్రశేఖర్ యాదవ్ అధ్యక్షులు– చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ

## సల్మాని సన్మానించిన మాజీ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ దంపతులు



ఆత్మకూరు మండల ప్రతినిధి/ జూలై 17(వనపర్తి జిల్లా ఆత్మకూర్ పురపాలక కేంద్రంలో 9వ వార్డ్ కు చెందిన ఇస్మాయిల్ అన్న రఫీక్ కూతురు సల్మా కి గ్రూప్ ప్రైమరీ ఇన్స్పెక్టర్(స్కూల్ టీచర్)గా ఎన్నికైన శుభ సందర్భంగా ఘనంగా శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండ్ల రామకృష్ణ దంపతులు. ఈ సన్మాన శు భదిన కార్యక్రమంలో భారతీయుడు(మామ), ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావం,క్రమశిక్షణ తో చద వాలి. నారాయణపేట జిల్లా కలెక్టర్ ప్రియాంక.....



నారాయణపేట జిల్లా ప్రతినిధి, జూలై 17(ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు సి ద్ధమవుతున్నప్పుడు పూర్తి అంకి త భావం, క్రమశిక్షణతో చదవాల ని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచిం చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో ని అశోక నగర్ కు వెళ్లే మార్గంలో గల లయన్స్ క్లబ్ భవనం లో ఆ క్లబ్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఉచిత కుట్ర మిషన్ శిక్షణాకేంద్రా న్ని,పాలమూరు యూనివర్శిటీ డి ప్యూటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు / లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న పోలీసు కా నిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఇస్తు న్న శిక్షణా కేంద్రాన్ని కలెక్టర్ ప్రియాంక సంద ర్శించారు.ఈ సందర్భంగాఆక్కడ శిక్షణ పొందు తున్న యువతీ యువకులనుద్దేశించి ఆమెమా ట్లాడుతూ.....సుమారు15 సంవ త్సరాలు క్రితం తాను ఇలాగే ప్రభు త్వ ఉద్యోగాలకోసంసిద్ధమయ్యా నని తెలిపారు. ఇప్పటి కీ ఎంతో మంది ఆసక్తి తో చదువుకోవడం చూస్తే చాలా సంతోషంగాఉందం టున్నారు. శిక్షణ పొందుతున్న వా రు గుర్తుంచు కోవాల్సిన ముఖ్య మైన విషయం ఏమిటంటే,రాయ బోయేది కేవలం ఒక పరీక్ష మాత్ర మే. మనం10వ తరగతి,ఇంటర్మీ డియట్, డిగ్రీ పరీక్షలు ఎలా రాశా మో, ఇదీ అలాంటి మరో పరీక్షగా నే భావించాలని చెప్పారు. అనవ సరంగా ఒత్తిడి కి గురికావద్దన్నా రు. ప్రతి ఒక్కరికి అవసరమైంది ఒక్క సీటు మాత్రమే అని "ఎన్ని పోస్టులకు నోటి ఫికేషన్ వచ్చిం ది?", " ఎంత మంది పరీక్ష రాస్తు న్నారు?", "పరీక్ష ఎలాంటా సడా ఉం టుంది","పరీక్ష జరుగుతుం"వంటి ప్ర శ్నలను అనుకుని నమ్మ రాదని తె లిపారు. ప్రభుత్వ పరీక్షలకు సిద్ధ మవుతున్నప్పుడు పూర్తి అంకిత భావంతో, క్రమశిక్షణతో చదవాల ని ఆమె పునరుద్ఘాటించారు. ఒ క్క వారం చదవకుండా వది లేస్తే, అదే సమయంలో చదవాల్సిన ప్ర శ్న పరీక్ష లో వచ్చిన మార్కులు కోల్పోయే అవకాశం ఉంటుందనే అనే భావనతో ప్రతిరోజూ చదవా లన్నారు.అంతే విధంగామార్గదర్శి మయ్యానని,అదే తనకు మంచి ఫలితాన్ని ఇచ్చిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ బట్టా ద్,అశ్వారామ్ ఎద్వేలయన్స్ క్ల బ్ నూతన అధ్యక్షుడు రవి కు మార్ గౌడ్, శ్రీనివాస్ లాహోటి, బాలాజీ, జనార్దన్, సదన్ మంగ గ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## నెల రోజుల్లో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభిస్తాం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు




శ్రీకాకుళం జిల్లా పలాస నెల రోజుల్లో భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభిస్తాం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారామరాజు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్) ప్రారంభానికి సర్వం సిద్ధమైంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు.ఈ ప్రకటనకు సంబంధించిన ముఖ్యమైన వివరాలు కింద ఇవ్వబడ్డాయి:ముఖ్యమైన విశేషాలునెల రోజుల్లో ప్రారంభం: భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణ పనులు 100% పూర్తయ్యాయని, నెల రోజుల్లోగా దీనిని అధికారికంగా ప్రారంభించి విమాన సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తామని కేంద్రమంత్రి తెలిపారు.ప్రధాని మోదీ చేతుల మీదుగా: ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభించేందుకు కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్లు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ప్రధాని కార్యాలయం నుంచి తేదీ ఖరారు కాగానే అధికారిక ప్రారంభోత్సవ ముహూర్తం ఖరారవుతుంది.అన్ని అనుమతులు పూర్తి: ఈ విమానాశ్రయానికి సంబంధించి ఇప్పటికే డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి అవసరమైన అన్ని అనుమతులు, ఏరోడ్రోమ్ లైసెన్స్ కూడా లభించాయి.ఇమిగ్రేషన్ హోదా: కేంద్ర హోంశాఖ భోగాపురం ఎయిర్‌పోర్టును అధీకృత ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్‌గా గుర్తిస్తూ గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. దీనివల్ల ఇక్కడ అంతర్జాతీయ విమాన రాకపోకలకు మార్గం సుగమమైంది.ఉత్తరాంధ్రకు గేమ్ ఛేంజర్ఎంతో (గ్రూప్ దాదాపు ₹4,500 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన ఈ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలతో కూడిన ఉత్తరాంధ్ర ప్రాంత ఆర్థికంగా మరియు పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని అంచనా వేస్తున్నారు.

## ఎల్ నినో ప్రభావంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

వర్షాభావ పరిస్థితులను బట్టి తక్కువ రోజుల్లో దిగుబడి ఇచ్చే సాగుకు ప్రాధాన్యత ఇవ్వండి

కూసుమంచి మండలం పోచారం గ్రామంలోని పోలాలలో రైతులకు ఎల్ నినో ప్రభావాన్ని వివరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం/ కూసుమంచి, జూలై- 17:లోకల్ గైడ్ :ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున రైతులు నీటి సామర్థ్యాన్ని బట్టి తక్కువ రోజుల్లో దిగుబడినిచ్చే పంటలను సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పోచారం గ్రామంలో ఎల్ నినో ప్రభావం కారణంగా జిల్లా రైతాంగంలో నెలకొన్న ఆందోళన తొలగించేందుకు జిల్లా కలెక్టర్ పొలం బాట పట్టారు. రైతులతో మాట్లాడి వర్షాభావ పరిస్థితులు కారణంగా ఎదురయ్యే ఇబ్బందులు వివరించారు. వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు పండించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రైతులు బోరు బావుల నీటి సామర్థ్యాన్ని బట్టి ప్రత్యామ్నాయ పంటలను సాగు వైపు మొగ్గు చూపాలని అన్నారు. జూన్ నెల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో తక్కువ శాతం వర్షపాతం మాత్రమే నమోదైనందున, భూగర్భ జలాలపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల రైతులు తమ బోరు బావుల్లో అందుబాటులో ఉన్న నీటి సామర్థ్యాన్ని అంచనా వేసుకుని, అధిక నీరు అవసరమయ్యే పంటల విస్తీర్ణాన్ని తగ్గించి, స్వల్పకాలిక పంటలను సాగు చేయడం ఉత్తమమని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని వరిసాగుకు బదులు ఆరుతడి పంటలు సాగు చేయాలని తెలిపారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నాయని, వరి సాగు చేసి రైతులు నష్టపోకుండా ఉండేందుకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని కావాలసిన నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలకు కావాల్సిన ఆరుతడి పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రుతుపవనాలు ఆలస్యంగా ప్రారంభమయ్యే పరిస్థితుల్లో పంటలకు అనువైన స్వల్పకాలిక, కరువును తట్టుకునే వ్యవసాయ సాగు చేయాలని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించే పంటల పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని, వాతావరణ మార్పుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ సాగు విధానాలకు బదులుగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని,నీటిని ప్రతి చుక్కను పొదుపుగా వినియోగిస్తూ తక్కువ వ్యవధిలో అధిక ఆదాయం అందించే కూరగాయలు, వివిధ రకాల సాగుపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి తహసిల్దార్ డి. సైదులు, మండల వ్యవసాయ అధికారిణి ఆర్. వాణి, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి చెందిన కొత్త రమేష్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.నల్లగొండ మండలం దండంపల్లి గ్రామానికి చెందిన కొత్త రమేష్ కు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో బాధితుడికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ,పిఏ మధుసూదన్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లెబోయిన ఆంజనేయులు, మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న యాదవ్ లు పాల్గొన్నారు

## ఘనంగా చర్ల మండల బీజేపీ అధ్యక్షుడు నూప రమేష్ జన్మదిన వేడుకలు అంగన్‌వాడీ చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ.



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండల భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్షుడు నూప రమేష్ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని రైస్‌పేట రాళ్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ అంగన్‌వాడీ కేంద్ర ఆవరణలో నూప రమేష్‌తో పాటు పార్టీ నాయకులు మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు విద్యా ప్రోత్సాహకంగా చదువుల చార్టులు, పలకలు, బలపాలు పంపిణీ చేయడంతో పాటు స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమం చిన్నారుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్న నూప రమేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి. సందీప్, కార్యదర్శి ముత్తవరపు శ్రీనివాస్ చారి, యువమోర్చా నాయకుడు పి. వినయ్, పార్టీ నాయకులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొని నూప రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను ముఖ్యంగా పోలీస్ శాఖను ఉపయోగించుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి నల్గొండ మండలం చెన్నుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ రైతుల భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొన్న విషయమై బాధిత రైతులతో కలిసి నల్లగొండ ఎస్పీ ని వారి కార్యాలయంలో కలిసి రైతులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుల అధికార దాహంతో దౌర్జన్యాలు నల్గొండ నియోజకవర్గంలో మితిమీరిపోతున్నాయని చెన్నుగూడెం తో పాటు కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు అధికారులను ముఖ్యంగా పోలీస్ శాఖను ఉపయోగించుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఇదే విషయం ఎస్పీ కి తెలియజేసి చర్యలు తీసుకోవాలని కోరమని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల దౌర్జన్యాలు ఇలాగే కొనసాగితే తాము తీవ్రంగా ప్రతిఘటించాల్సి వస్తుందని తెలియజేశారు.ఇప్పటికైనా అధికారులు తమ పద్ధతి మార్చుకొని న్యాయబద్ధంగా వ్యవహరించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లిఖార్జున రెడ్డి నగరపార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కార్పొరేటర్ మారగోని గణేష్ నల్లగొండ తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షులు దేప వెంకట్ రెడ్డి పల్లి రెడ్డి రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ గుండెబోయిన జంగయ్య, స్థానిక రైతులు మరి రాములు,మర్రి సైదులు మర్రి లింగయ్య మర్రి ఐలయ్య, మర్రి పెద్దులమ్మ మర్రి హేమలత తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ మహాసభలతో రైతాంగ ఉద్యమానికి కొత్త దిశ

### రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటాలకు కార్యాచరణ ఏఐకేఎస్ జాతీయ కార్యదర్శి విజ్జు కృష్ణన్




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని దేశవ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలకు చాటిచెప్పే లక్ష్యంతో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 36వ జాతీయ మహాసభలను నవంబర్ 18 నుంచి 21 వరకు నల్గొండలో నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ తెలిపారు. రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఐక్య ఉద్యమాలకు ఈ మహాసభలు కార్యాచరణ రూపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.నల్గొండ నగరంలోని ఏచూరి గార్డెన్స్‌లో శుక్రవారం నిర్వహించిన 36వ అఖిల భారత కిసాన్ సభ మహాసభల సన్నాహక సమావేశంలో విజ్జు కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సమావేశానికి సంఘం జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ సుదర్శన్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.విజ్జు కృష్ణ మాట్లాడుతూ, 1936 ఏప్రిల్ 11న లక్నోలో స్థాపించబడిన అఖిల భారత కిసాన్ సభ దేశంలో 90 ఏళు ్లగా రైతాంగ హక్కుల కోసం పోరాడుతోందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు పలాసా (1940), విజయవాడ (1944), ఖమ్మం, గుంటూరు (2010)లో నాలుగు జాతీయ మహాసభలు జరిగాయని, ప్రతి మహాసభ రైతాంగ ఉద్యమ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందని చెప్పారు.పలాసా, విజయవాడ మహాసభలు బ్రిటిష్ పాలన, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటాలకు దిశానిర్దేశం చేశాయని, ఖమ్మం మహాసభ ఆర్థిక సరళీకరణ విధానాల ప్రభావంపై దేశవ్యాప్తంగా చర్చకు నాంది పలికిందని వివరించారు.గుంటూరు మహాసభలో "ఆత్మహత్య కాదు... కలిసి పోరాడుదాం" అనే నినాదంతో రైతు ఆత్మహత్యలకు వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించామని గుర్తు చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి 80 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో వీర తెలంగాణ పోరాటానికి కేంద్రస్థానమైన నల్గొండలోనే ఈసారి మహాసభలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, మల్లు స్వరాజ్యం వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని దేశవ్యాప్తంగా రైతు నాయకులకు పరిచయం చేయాలన్నదే ప్రధాన ఉద్దేశమన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోదీయ ప్రభుత్వం గత 12 ఏళ్లుగా అమలు చేస్తున్న విధానాల వల్ల రైతాంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని ఆరోపించారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, మహిళా రైతులు, వలస కార్మికులు పెద్దఎత్తున ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా, యూరోపియన్ యూనియన్, న్యూజిలాండ్, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య ఒప్పందాల ద్వారా దిగుమతి సుంకాలు లేకుండా పత్తి, మొక్కజొన్న, సోయాబీన్, ధాన్యాలు, పాల ఉత్పత్తులు దేశంలోకి వస్తే భారత రైతులు తీవ్రమైన నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.2020లో కరోనా లాక్‌డౌన్ సమయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను దేశవ్యాప్తంగా సాగిన చారిత్రాత్మక రైతు ఉద్యమం వెనక్కి తీసుకునేలా చేసిందని, ఆ ఉద్యమంలో 736 మంది రైతులు ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే చట్టాలను పరోక్షంగా అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ధాన్య నిల్వ సౌకర్యాలను కొద్ది కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం ద్వారా వ్యవసాయ రంగంలో గుత్తాధిపత్యానికి అవకాశం కల్పిస్తోందని విమర్శించారు.రైతాంగం, వ్యవసాయ కార్మికులు, కార్మిక వర్గాలు కలిసి ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని విజ్జు కృష్ణ పిలుపునిచ్చారు.అమెరికాతో ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా జూలై 22న దేశవ్యాప్తంగా గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే ఆగస్టు 10న సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా "జైల్ భరో" కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దాదాపు 10 లక్షల మంది రైతులు, కార్మికులు ఈ ఉద్యమంలో పాల్గొంటారని చెప్పారు.నవంబర్‌లో నల్గొండలో జరిగే 36వ అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు రైతాంగ ఉద్యమానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని, రైతులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఈ మహాసభలను విజయవంతం చేయాలని విజ్జు కృష్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీగల సాగర్, సారంపల్లి మల్లారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, తుమ్మల వీరారెడ్డి, ఎండి జహంగీర్, కందాల ప్రమీల, మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున రెడ్డి, బొంతల చంద్రారెడ్డి, నున్న నాగేశ్వరరావు, అరిబండి ప్రసాద్, వెంకటేశ్వర్లు, నాగరాజు శోభన్, నారి ఐలయ్య, డబ్బికార్ దమల్లేశం, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, చినపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 40 ఏళ్ల నిరీక్షణకు తెర.. గుంపెనగూడెంకు నూతన విద్యుత్ వెలుగులు

ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు చొరవతో రూ.4 లక్షల వ్యయంతో విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణ



చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలంలోని గుంపెనగూడెం గ్రామ ప్రజలు నాలుగు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు ప్రత్యేక చొరవతో గ్రామంలో విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ నాయుడు ఆధ్వర్యంలో సుమారు రూ.4 లక్షల వ్యయంతో గ్రామంలోని విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు మరియు ఇతర మౌలిక సదుపాయాలను ఆధునీకరించారు. ఈ పనులతో గ్రామ ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, సుమారు 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపి గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, లంక రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

మౌలిక వసతుల మెరుగుదలకు అధికారులకు ఆదేశాలు



చర్ల : లోకల్ గైడ్ :భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు చర్ల మండల పర్యటనలో భాగంగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను సందర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళి ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, భోజనం, తాగునీరు, పారిశుద్ధ్యం, భద్రత తదితర సౌకర్యాలను ఎమ్మెల్యే పరిశీలించి సమీక్ష నిర్వహించారు. అనంతరం విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి విద్యాభ్యాసం, సమస్యలు, అవసరాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థినులు మరింత శ్రద్ధగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే పాఠశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, భోజనం మరియు అన్ని ప్రాథమిక సౌకర్యాలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ నాయుడు, సీనియర్ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, లంక రాజు, సీతాపతి రాజు, సంబంధిత అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ డివిజన్ల వారీగా అభివృద్ధి పనులపై కమిషనర్ వెంకన్న తో కలసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్ష



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై17(లోకల్ గైడ్ న్యూస్):జిడబ్ల్యూఎంసీ, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం కుడా కార్యాలయంలో బల్దియా కమిషనర్ వెంకన్న తో కలసి ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ప్రజారోగ్య, శానిటేషన్ శాఖల అధికారులతో డివిజన్ల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఎమ్మెల్యే సమీక్షించారు. పలు పథకాల కింద కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే, ఇంకా టెండర్ ప్రక్రియ పూర్తి కాని పనులను వెంటనే పూర్తి చేయాలని, టెండర్లు పూర్తయిన పనులను ఆలస్యం చేయకుండా ప్రారంభించాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన మౌలిక వసతులు అందించే విషయంలో అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రధాన ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించిన ఎమ్మెల్యే, హనుమకొండ చౌరస్తా బస్ స్టేషన్ పునరుద్ధరణ పనులకు సంబంధించిన డీపీఆర్‌ను (వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక) త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా హన్మకొండ లో మల్టీ లెవల్ పార్కింగ్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి, పనులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆర్ అండ్ బీ అతిథి గృహం సమీపంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్‌వెజ్ మార్కెట్ పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.వచ్చే నెల ఖాజీపేట దర్గా ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రతి సంవత్సరం మాదిరిగానే జీడబ్ల్యూఎంసీ ద్వారా పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో జీడబ్ల్యూఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్‌కుమార్, సీఎంహెచ్ఓ డా. రాజారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు రవికుమార్ తదితర ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుల సమస్య పరిష్కారంలో చొరవ చూపిన నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.నల్గొండ పట్టణంలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో 2011 సంవత్సరం నుంచి అద్దెకు నివాసం ఉంటున్న వెంకటరమణ అనే వ్యక్తి చాలాకాలంగా అద్దె చెల్లించకుండా భవన యాజమాన్యానికి ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో, స్వాతంత్ర సమరయోధులు తమ సమస్యను నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లారు.డీఎస్పీ ఆదేశాల మేరకు నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు వెంటనే స్పందించి, స్వయంగా సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.అనంతరం సంబంధిత వ్యక్తితో మాట్లాడి,చట్టబద్ధమైన విధానంలో భవనాన్ని ఖాళీ చేయించి స్వాతంత్ర సమరయోధుల సమస్యకు పరిష్కారం చూపారు.సకాలంలో స్పందించి తమ సమస్యను పరిష్కరించిన నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదాబాబు గారికి స్వాతంత్ర సమరయోధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ సేవాభావంతో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారులను వారు అభినందించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ చంద్రశేఖర్ , ఏఎస్ఐ ఉమారాణి ,కొప్పు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## షాదిఖానాకు కేటాయించిన స్థలాన్ని తిరిగి ఇవ్వాలని మైనార్టీల ధర్నా

హనుమకొండలోని నుమాయిస్ మసీద్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయింపు

మైనార్టీలకు కేటాయించిన స్థలం కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి తీసుకోవడంపై ఆగ్రహం




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై17(లోకల్ గైడ్ న్యూస్):పెద్ద ఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలునిరసన తెలిపిన మైనార్టీలను అరెస్ట్ చేసిన పోలీసులు, హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు తరలింపు,పోలీస్ స్టేషన్లో నిరసన తెలిపిన మైనార్టీ నాయకులు,దిగివచ్చిన ప్రభుత్వం, అనంతరం విడుదల.హక్కుగా వచ్చిన స్థలం కోసం పోరాడుతున్న మైనార్టీల అరెస్ట్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్.మైనార్టీల అరెస్ట్‌పై హనుమకొండ ఏసీపీతో ఫోన్లో మాట్లాడి, విడుదల చేయాలని డిమాండ్ , పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు... విడుదల చేసిన పోలీసులు...న్యాయంగా మైనార్టీలకు కేటాయించిన స్థలం తిరిగి కేటాయించే వరకు పోరాడుతాము అన్న మైనార్టీలు.నిరసన కార్యక్రమంలో మైనార్టీలు నాయకులు నయీమొద్దీన్, సయ్యద్ మసూద్,జుబేర్, మహమూద్, ఫెరోజ్, ఖలీల్, అబ్బు, తౌసిఫ్, మోయిన్, ఇస్మాయిల్, అష్రఫ్, సెల్ బాధ్యులు వినోద్ కుమార్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో శ్రీ రాఘవేంద్ర హోటల్‌లో ఆహార భద్రత తనిఖీలు

పరిశుభ్రత లోపాలు గుర్తింపు.. యాజమాన్యానికి ఫుడ్ సేఫ్టీ నోటీసు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్,జూలై 17:-కీసరలోని శ్రీ రాఘవేంద్ర హోటల్‌లో శుక్రవారం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో హోటల్‌లో పలు పరిశుభ్రత, ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించారు.తనిఖీల్లో హోటల్‌లో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్‌ను ప్రముఖ ప్రదేశంలో ప్రదర్శించడం, ఆహార తయారీ సిబ్బంది హెయిర్‌నెట్లు ధరించడం వంటి అంశాలు సానుకూలంగా గుర్తించారు.అయితే వంటగది నేల జారుడు స్వభావంతో అపరిశుభ్రంగా ఉండటం, ఆయిల్‌తో నిండిన ఎగ్జాస్ట్‌ల నుంచి నూనె కారడం, ఆహార పదార్థాలను మూతలు లేకుండా ఉంచడం, తెరిచి ఉన్న మురుగు కాలువలు, ఇరుకైన వంటగది, మూతలు లేని చెత్త బుట్టలు, ఆహార పదార్థాలను నేరుగా నేలపై నిల్వ చేయడం, రిఫ్రిజిరేటర్లను సక్రమంగా నిర్వహించకపోవడం, పెస్ట్ కంట్రోల్ రికార్డులు అందుబాటులో లేకపోవడం, గోడలు, పైకప్పు జిడ్డుగా ఉండటం, ఈగల సమస్య, ఆహార నిర్వాహకుల వైద్య ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు లేకపోవడం వంటి లోపాలను అధికారులు గుర్తించారు.ఈ నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం నిబంధనల ప్రకారం హోటల్ యాజమాన్యానికి ఫుడ్ సేఫ్టీ నోటీసు జారీ చేసి, నిర్దేశిత గడువులోపు అన్ని లోపాలను సరిదిద్దాలని అధికారులు ఆదేశించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\